

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

2-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 30, పేజీలు : 12 వెల : 6.50


**దేశంలో నిరుద్యోగం 7.45%కి పెరుగుదల**

**గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం, 36 మంది సజీవ దహనం**

9లో

# పెళ్లి కాదందని పొడిచి చంపాడు

## కాకినాడ యువతిపై బెంగళూరులో కత్తితో దాడి

## 16 సార్లు పొడిచిన 'సహోద్యోగి'

## ఆసుపత్రికి తరలిస్తుండగా యువతి మృతి



హత్యకు గురైన లీలా పవిత్ర (ఫైల్)

**బెంగళూరు, మార్చి 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి లీలా పవిత్ర (28) దారుణ హత్యకు గురయింది. తనను దూరం పెట్టి వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధం అయిందన్న కోపంతో ఆమె ప్రియుడు అత్యంత కిరాతకంగా ఆమెను పొడిచి చంపేశాడు. బెంగళూరు నగరంలోని జీవనబీమా నగర పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి 7.45 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లీలాపవిత్ర స్వస్థలం కాకినాడ. ఉద్యోగ నిమిత్తం బెంగళూరు వెళ్లి దొమ్లూర్‌లోని ఒక ప్రైవేటు ల్యాబ్‌లో పనిచేస్తోంది. అదే లేబ్‌లోపనిచేస్తున్న శ్రీకాకుళం జిల్లాకుచెందిన దివాకర్ అనే వ్యక్తితోఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. ఐదేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. వీరి బంధం గురించి లీలా తన ఇంట్లో వారికి చెపితే పెళ్లికి అంగీకరించలేదు. ≫2



దివాకర్ (ఫైల్)

# జిల్లా కేంద్రాల్లో హెల్త్ హాబ్‌లు

## ● ఆస్పత్రులు ఏర్పాటుచేస్తే ఐదెకరాల స్థలం ● ప్రత్యేక వైద్యులకు స్థిర నివాసం

## ● ఆస్పత్రుల నిర్వహణకు ప్రత్యేకాధికారులు ● అందరికి అందుబాటులో వైద్యం: సిఎం జగన్



**విజయవాడ, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అత్యాధునిక వైద్య, ఆరోగ్యసేవలు అందుబాటులోకి తీసుకుని రావడానికి ప్రతి జిల్లా కేంద్రంలోను, నగరాల్లో కచ్చితంగా ఒక హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. హబ్‌ల పరిధిలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించడానికి ముందుకువచ్చే వారికి ప్రభుత్వం అయిదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తుంది. సామాన్యులు, మధ్యతర గతి వర్గాలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది.

పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ఆధ్యానిక ఆస్పత్రులన్నింటిని స్థానికంగా అందుబాటులోకి తీసుకుని వస్తామని సీఎం జగన్ స్పష్టం చేసారు. సూపర్ స్పెషాలిటీలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. గ్రామ వార్డుల నుంచి నగరాల వరకు ప్రతి కుటుంబానికి అత్యంత సమీపంలోవైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు చెపట్టారు. రాష్ట్రంలో హెల్త్ హబ్స్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. హెల్త్ హబ్‌లో ఆధునీక వైద్యశాలలు ఏర్పాటు చేసేవారికి స్థల వసతి కల్పించే విషయంలోను ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వైద్యసేవలను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి బోధనాస్పత్రి వరకు అనేక ఆధునీకసేవలను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆస్పత్రుల్లోలేని ఆధునిక వైద్య సదుపాయాలు, సాంకేతికంశాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఆస్పత్రుల నిర్వాహణ కోసం ప్రత్యేక అధికారులను నియమించామన్నారు, ఆస్పత్రుల కార్యనిర్వాహణ విషయంలో లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నందు వలన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఏ విషయంలోను అవినీతి, అవకతవకలకు తావులేకుండా ప్రయోజనకరమైన రీతిలో రోగులకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రత్యేక అధికారులు బిల్డింగ్ సర్వీసులు, ఫెసిలిటి మేనేజ్‌మెంటు సర్వీసులు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సేవలను నిర్వహించాల్సి వుంటుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నుంచి బోధనాస్పత్రుల వరకు ఆస్పత్రుల నిర్వాహణ కోసం అధికారులను నియమించేందుకు అనుమతినిచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఉత్తమ నిర్వాహణ పద్ధతులకు అనుగుణంగా కొత్తగా నిర్మిస్తోన్న ఆస్పత్రులు, బోధనాస్పత్రుల నిర్మాణాలు ఉండాలని అధికారులను ఆదేశించారు, ఆస్పత్రుల్లో బెడ్ల నిర్వహణ, బాత్రూమ్‌ల నిర్వహణ, పరిశుభ్రత విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రోగులకు అందించే ఆహరంలో నాణ్యతతో పాటుగా, పోషక విలువలుండాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం పారదర్శకత లోపించినా బాధ్యులపై కఠిన చర్యలుంటాయని తెలిపారు. అలాగే రోగుల విషయంలోగాని, ఇతరుల విషయంలోగాని ఆస్పత్రుల్లో రిసెప్షన్ విధానం ఉండాలన్నారు. అత్యుత్తమ నిర్వాహణ పద్ధతులను ప్రభుత్వాస్పత్రుల్లో పెట్టాలన్నారు. హెల్త్ కార్డుల్లో సంబంధిత వ్యక్తి ఆరోగ్య వివరాలన్ని కుడా క్యూఆర్‌కోడ్ చేయాలని సూచించారు. పరీక్షలు, వాటి ఫలితాలు చేయించుకుంటున్న చికిత్సలు వినియోగిస్తున్న మందులు, ఇలా ప్రతి వివరాలను ఆ వ్యక్తి డేటాలో భద్రపర్చాలన్నారు, రాష్ట్రంలో కరోనా థర్డ్‌వేవ్ వచ్చినా తట్టుకునే దిశలో అన్ని చర్యలను చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం ≫2

# మళ్లీ భగ్గుమన్న గ్యాస్

## ఇళ్లకు రూ. 50, వాణిజ్యావసరాలకు రూ. 350.50 పెంపు



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలోని చమురు కంపెనీలు సామాన్యుల నెత్తిన గ్యాస్ భారాన్ని మరోసారి పెంచాయి. మార్చి నెల మొదటి తారీఖున చమురు కంపెనీలు గృహ వినియోగదారులు వాడే ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.50ని పెంచాయి. దీనికి తోడు వ్యాపారులు వినియోగించే కమర్షియల్ సిలిండర్ ధరలను కూడా రూ.350.50ను పెంచుతున్నట్లు చమురు కంపెనీలు ప్రకటించాయి. 2023 ప్రారంభంలో జనవరి నెలలో కమర్షియల్ సిలిండర్ల ధరను రూ.25 పెంచిన విషయం విదితమే. తాజా పెంపు తర్వాత గృహ వినియోగదారులు ఉపయో గించే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ల ధరలు ఢిల్లీలో రూ.1,103, ముంబైలో రూ.1,102.5, కోల్‌కతాలో రూ.1,129, చెన్నైలో రూ.1,118.5, హైదరాబాద్‌లో రూ.1,105కి చేరుకు న్నాయి. ఇక వాణిజ్య సిలిండర్ల ధరలు పెరిగిన తర్వాత ఢిల్లీలో ≫2

# ఈ సమ్మర్ మరింత వేడి!

## రాష్ట్రాలను అలర్ట్ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, మార్చి 1:** ఫిబ్రవరిలోనే దేశంలోని కొన్ని ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవిచాలా హాట్‌గా ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. గతవారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 11 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదయ్యాయి. దేశంలో 1877 తర్వాత ఈ ఫిబ్రవరిలోనే గరిష్ఠ సగటు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండి వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ యేడాది సగటు ఉష్ణోగ్రత 29.54 డిగ్రీలుగా నమోదయిందని గ్లోబల్ వార్మింగ్ కారణంగానే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. వడగాల్పుల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలపై మార్చి 1 నుంచి రోజువారిగా నిఘా ఉంచాలని ఆదే ≫2

# రూ.2,2929 కోట్ల రుణానికి కేంద్రం అనుమతి

**విజయవాడ, మార్చి1, పభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్కరణల అమలుకు అనుగుణంగా రాష్ట్రానికి కేంద్రం కొత్తగా రుణం తీసుకునేందుకు అనుమతి నిచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వం వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును ఉచితంగానే అందిస్తుంది. విద్యుత్తు వినియోగానికి సంబంధించి రైతుల వ్యవసాయ భూములకు మోటార్లు బిగిస్తుంది. తదనుగుణంగా బిల్లు వచ్చినా ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ మొత్తాలను రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ విధానాన్ని మొదట పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసింది. రైతుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా రా ష్ట్రమంతటా అమలు చేయాలని నిర్ణయించింది. ఇలా విద్యుత్తు సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలు తమ జీఎస్‌డీపీలో 0.5శాతం మేర అదనపు రుణం తీసుకునేందుకు కేంద్రం అనుమతినిచ్చింది. విద్యుత్తు సంస్కరణలు అమలుచేస్తున్న క్రమంలో వ్యవసాయ మోటార్లుకు ప్రభుత్వం మీటర్లు పెడుతుంది. ఇందుకు అవసరమైన డబ్బును రుణంగా పొందెందుకు కేంద్రం రాష్ట్రానికి రుణం తీసుకునే అవకాశం కల్పించింది. గత నెల్లో రెండవ విడుత 2,929 కోట్లును రుణంగా తీసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మొత్తంతో కలిపితే నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో రూ.55,718 కోట్లు బహిరంగ మార్కెట్ ద్వారా రుణాలు పొందేందుకు రాష్ట్రానికి కేంద్రం అనుమతిని ఇచ్చింది. ఇందులో ఫిబ్రవరిలోనే రూ.5,858 కోట్ల మేర రుణం తీసుకునేందుకు వీలు కల్పించింది. విద్యుత్తు సంస్కరణల అమలు నేపథ్యంలోనే కొత్త రుణంతీసుకునేందుకు కేంద్రం అనుమతించింది. ఇంధనశాఖ సిఫార్సు మేరకే రుణంతీసుకునేందుకు వీలు కల్పించింది. విద్యుత్తు మోటార్లకు మీటర్లును అమలు చేసే కార్యక్రమాన్ని క్రమంగా అమలు చేసింది.

**జిఎస్టీ ఫిబ్రవరి రాబడులు 1.49 లక్షల కోట్లు**

9లో

# గంజాయి కేపిటల్‌గా మారిన ఎపి

## వెళ్లిపోతున్న కంపెనీలను వెనక్కి తెస్తాం

## చితూరు కేంద్రంగా క్రీడల వర్సిటి: విద్యార్థులతో నారాలోకేష్



**పాకాల/చంద్రగిరి, మార్చి 1 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా నాడు నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా వుండేదనీ, నేడు గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా, పాకాల మండలం, గాదంకి టోల్‌ప్లాజా నుండి బుధవారం 31వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించారు. పాకాల మండలం, ఇర్రంగారి పల్లిలో విద్యార్థులు, యువతతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారం చేపట్టాక ఏటా జాబ్ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు వంద రోజుల్లో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకువస్తామన్నారు.

ప్రతి నియోజకవర్గంలో బిసి, ఎస్సీ, ఎస్టీ యువతకు ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెళ్ళడించారు. విద్యార్థులకు కేజి నుండి పిజి వరకు పాఠ్యాంశాల ప్రక్షాళన గావించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు మహిళల కష్టాలను వివరించి, వారిని గౌరవించే విధానం అలవరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో అనీషా బి.టెక్ విద్యార్థిని రాష్ట్రం నుండి కంపెనీలు వెళ్ళిపోతున్నాయనీ, ఎటువంటి చర్యలతో తిరిగి కంపెనీలను తీసుకువస్తారని ప్రశ్నించింది. దీనిపై ఆయన స్పందిస్తూ చంద్రబాబు అంటేనే ఒక బ్రాండ్, ఆయనకు ఒక ప్రత్యేకమైన ట్రాక్ వుందన్నారు. లక్ష కోట్లు ప్రజాధనం దోచుకుని జైలుకు వెళ్లిన జగన్ పాలనలో పెట్టుబడులు ఎవరు పెట్టగలరని ఎద్దేవా చేశారు. విద్యార్థుల కష్టాలను తీర్చేందుకై ఆర్టీసి బస్సు చార్జీలు తగ్గించడంతో ఉన్నత విద్య చదివే వారికి ఉచితంగా బస్‌పాస్‌లు ఇస్తామన్నారు. అదేవిధంగా పాత ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం తీసుకువస్తామన్నారు. విదేశీ విద్య పథకం అమలు చేస్తామన్నారు.

"శ్రీధర్" ప్రశ్నకు సమాధానమిస్తూ అమరరాజా తెలంగాణకు తరలిపోవడంతో దాదాపు 20 వేల మంది యువత ఉపాధి కోల్పోయినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సౌకర్యాలపై 'పవిత్ర' ప్రశ్నించడంతో ప్రస్తుతం మంగళగిరిలో ఎన్టీఆర్ సంజీవని అమలు చేస్తున్నామనీ, ఇందులో ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిపై (హెల్త్ ప్రొఫైల్ స్టెడీ) అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయ ≫2

# వివేకా హత్యకేసు


## వైఎస్ భాస్కర్ రెడ్డికి మళ్లీ

# సిబిఐ నోటీసులు

**కడప క్రైం, మార్చి 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు శరవేగంగా సాగుతోంది. ఈ కేసులో సిబిఐ అన్ని కోణాల్లో విచారణ ముమ్మరం చేసింది. తాజాగా వివేకా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్.భాస్కర్‌రెడ్డికి సైతం సిబిఐ మరో మారు నోటీసులు ఇచ్చింది. ఈ నెల 12న కడపలో విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. పులివెందులలోని ఆయన ఇంటికి వెళ్లిన సిబిఐ అధికారులు భాస్కర్‌రెడ్డికి నోటీసులు అందజేశారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు కేంద్ర కారాగార అతిథి గృహానికి విచారణకు రావాలని పేర్కొన్నారు. ఇప్పటికే వివేకా హత్య కేసులో భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డిలను హైదరాబాదులోని సిబిఐ కార్యాలయంలో 2 సార్లు ప్రశ్నించారు. తాజాగా వైఎస్‌భాస్కర్‌రెడ్డిని ప్రశ్నించడానికి నోటీసులు అందజేశారు. వివేకా హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలో సాక్ష్యాధారాలు చెరిపివేయడంతో పాటు కేసులో బాంరీ కుట్ర కోణం దాగి ఉన్న అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి భాస్కర్‌రెడ్డిని సిబిఐ విచారణకు పిలిచినట్లు సమాచారం. వివేకా హత్య జరగడానికి కొన్ని గంటల ముందు నిందితుడు సునీల్‌యాదవ్ భాస్కర్‌రెడ్డి ఇంట్లో ఉన్నట్లు సీబీఐ అధికారులు గూగుల్ టేక్ ఔట్ ద్వారా నిర్ధారణ చేసుకున్నారు. ఈ మేరకు భాస్కర్‌రెడ్డిని ప్రశ్నించడానికి ఈనెల 12న హాజరు కావాలన్నారు. గత నెల ఫిబ్రవరి 23న నోటీసులు జారీ చేయగా అప్పట్లో భాస్కర్‌రెడ్డి రాలేనని సమాధానం ఇచ్చారు. అయితే 2వ సారి విచారణకు రావాలనడం ఈ కేసులో ప్రాధాన్యత సంతరించుకుంది.

# హైదరాబాద్‌లో రాలిన మరో విద్యార్థి

## క్లాస్ రూమ్‌లోనే ఉరివేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



## నార్సింగి శ్రీచైతన్య కాలేజీలో ఘటన


## న్యాయం చేయాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ఆందోళన

"అమ్మా నాన్న అన్న నేను ఈపనిచేస్తున్నందుకు నన్ను క్షమించండి. మిమ్మల్ని బాధపెట్టాలనే ఉద్దేశ్యం నాకు లేదు. మీరు బాధపడితే నా ఆత్మ శాంతించదు..అన్నా అమ్మానాన్నలను నువ్వే బాగా చూసుకోవాలి. అన్నా నేనులేని లోటు అమ్మానాన్నలకు రానీయకు. ప్రిన్సిపల్ ఇంచార్జ్, లెక్చరర్ల వల్లే చనిపోతున్నా .కృష్ణారెడ్డి, ఆచార్య శోభన్, నరేష్ వేధింపులలు తట్టుకోలేక పోతున్నా ...ఈముగ్గురూ హాస్టల్‌లో విద్యార్థులకు నరకం చూపిస్తున్నారు. నన్ను వేధించిన ఈముగ్గురిపై చర్యలు తీసుకోండి .అమ్మా నాన్న లవ్ యూ, మిస్ యూ ఫ్రెండ్స్ "అంటూ ఇంటర్ విద్యార్థి సాత్విక్ రాసినసూసైడ్ నోట్.

**హైదరాబాద్ (నార్సింగి) మార్చి 1 ప్రభాతవార్త :** కార్పోరేట్ కళాశాల యాజమాన్యం ఒత్తిడికి ఎంతో భవిష్యత్తు ఉన్న మరో విద్యా కుసుమం రాలిపోయింది. తను నిత్యం చదువుకుంటున్న తరగతి గదిలోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి తనువు చాలించాడు. తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా నిర్లక్ష్యం చేయడంతో నిండుప్రాణం గాలిలో కలిసిపోయింది. స్నేహితులంతా కలిసి తలుపులు బద్దలు కొట్టి ఉరేసుకున్న విద్యార్థిని బయటకు తీసుకువచ్చినా యాజమాన్యం మానవత్వం చూపలేదు. ఆసుపత్రికి వెళ్లేందుకు వాహనాన్ని సమకూర్చలేదు. చేతులపై ≫2

# రాష్ట్రంలో పాలన ఉందా?

## కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి



**విజయవాడ, మార్చి 1, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పరిపాలన అనేది ఎక్కడ ఉందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి ఆరోపించారు. అమరావతి రైతులు ఎంతో క్రమశిక్షణగా ఎన్నో రోజుల నుంచి నిరసన తెలుపుతున్నప్పటికి, కనికరించలేని కఠిన మనస్సు సిఎం జగన్‌కు ఉందన్నారు. విజయవాడలో ఆమె కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో బుదవారం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రగతి అనేదే కనిపించని పరిస్థితి ఇవాళ ప్రజలను వేధిస్తూ, పేదలను వెక్కిరించేలా రోజుకో పథకం అంటున్నారు తప్ప, అభివృద్ధి మాత్రం ఒక్కటి లేదన్నారు. బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్ మోహన్‌రెడ్డి దివాళా తీసే పరిస్థితికి తీసుకుని వచ్చారన్నారు. అమరావతినే రాజధానిగా కొనసాగించాలని మహిళలు, రైతులు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిరసన తెలియజేసినా వారికి న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని దుయ్యబట్టారు. ఏమైనా అంటే కులాలను అడ్డం పెట్టుకుని మాట్లాడుతున్నారన్నారు. సీఎం జగన్ పాలన చూసి ప్రజలు అసహ్యించుకుంటు న్నారన్నారు. ఎపిలో శాంతి భద్రతల పరిస్థితులు దారుణంగా వున్నాయన్నారు. స్త్రీల, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంతటి దుర్మార్గపు పాలనను ఊహించలేదన్నారు. కాంగ్రెస్ ఎపిలో బలీయంగా ఉందన్నారు. కచ్చితంగా వచ్చే శాసన సభ ఎన్నికల్లో ఓటర్లుపై గట్టి ప్రభావం చూపుతుందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో కాంగ్రెస్ క్యాడరులోనే కాక ప్రజల్లో మనకు ఒక భరోసా ఉందనే నమ్మకాన్ని కలిగించిందన్నారు. తెలంగాణలోను తమ పార్టీ ఈ పర్యాయం అధికారంలోకి వస్తుందన్నారు. నాయకులంతా సంఘటితంగానే పనిచేస్తామన్నారు.



బుధవారం బెంగళూరులోని దొడ్డగణపతి ఆలయంలో
ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# గిరిజనుల రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కేంద్ర కుట్ర

## కార్పోరేట్ల చేతుల్లోనే దేశ సంపద: ఎంపి బృందాకరత్

**మిర్యాలగూడ క్రైం,మార్చి 1 ప్రభాతవార్త:** కార్మికులు, కర్షకులు శ్రమించిన వచ్చిన అదాయంతో అదాని, మోడీ ధ్వయం దేశ సంపదను కొల్లగొట్టి కార్పోరేట్లకు దారాదత్తం చేస్తుందని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమరంగానికి గాలికి వదిలేసిందని మాజీ ఎంపి, అదివాసి అధికార్ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమె మాట్లాడుతూ మోడి బుల్డోజర్ రాజకీయాన్ని అడ్డుకుంటామని, మోడి పతనం మిర్యాలగూడ సభ నుండి ప్రారంభమైందన్నారు. గిరిజన సంక్షేమంలో కోత విధించి గిరిజనుల సంక్షేమం కొరకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుందన్నారు. దేశ జనాభాలో 8.6 శాతం ఉన్న గిరిజనులకు కేవలం 2.7శాతం నిధులు మాత్రమే బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం, గిరిజన ఉపప్రణాళికను తొలగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పేదలకు పనులు కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర కుట్ర చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఎత్తివేసేందుకు కుట్రచేస్తుందని, అందులో భాగంగానే ఇన్సూరెన్స్ కంపెనీల్లో అదాని కంపెనీల షేర్లతో అర్థిక వ్యవస్థ నీరుగారి పోయిందన్నారు. దేశంలో ధరలు అకాశాన్నంటాయని, వాటిని తగ్గించకపోవడంతో కనీసం నిత్యావసర సరుకులు, గ్యాస్‌ను కూడా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. మహాసభల అహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు రాయితీపై అహార పదార్థాలు అందించే రేషన్‌షాపులను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో విఫలయ్యారని, అటవీ హక్కుల్లో భాగంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూమిని అర్హులైన రైతులకు అందిసాత్మన్న ప్రకటన వాస్తవవిరుద్దంగా ఉందని, అందుకు అసెంబ్లీ సాక్షిగా 11.5లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇస్తామనడం శోచనీయమన్నారు. గిరిజన యూనివర్సిటీని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గిరిజనుల రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలోనిది కానప్పటికీ వారిని మభ్యపెట్టేందుకు జిఓల నాటకం అడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు పార్టీకి అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై పార్టీ చేపడుతున్న సమరశీల ఉద్యమాలకు బాటసగా నిలువాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ గిరిజనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్‌కుగా చూస్తున్నాయని, గిరిజనుల అభ్యున్నతికి అయా ప్రభుత్వాలు ఎలాంటిచర్యలు తీసుకో వడం లేదన్నారు.

# జిల్లా కేంద్రాల్లో హెల్త్ హబ్‌లు

≫చేసారు. ఇందుకు అవసరమైన పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగం సంసిద్ధమై ఉండాలన్నారు. ఈ వేవ్‌లో కరోనా పిల్లలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశాలున్నట్లుగా వైద్యాధికారులు, శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో ఆ దిశలో అన్ని సహాయక చర్యలు చేపట్టాలన్నారు. పిల్లలకు కోవిడ్ వైద్య చికిత్స కోసం మూడు కోవిడ్ కేర్ సెంటర్లును ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ అత్యుత్తమ సేవలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రాంతంలో ఒకటి, తిరుపతిలో ఒకటి, విశాఖలో ఒకటి ఉండే విధంగా పీడియాట్రిక్(పిల్లల)కోవిడ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో సెంటరుకు రూ.180కోట్లు వ్యయంతో నిర్మాణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఇవి అన్ని సమయాల్లోను ఇతర పిల్లల వైద్య సేవలు అందించే దిశలో చర్యలుండాలన్నారు. బోధనాస్పత్రుల్లోను నాడు, నేడు పనులు మరింత వేగవంతంగా నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. మహిళలు, బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. బాలికల ఆరోగ్య సంరక్షణకు నెలకు ఒక్కసారి కార్యక్రమం పెడుతున్నామన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల నియామకాల్లో మహిళడాక్టర్ ప్రాధాన్యతనివ్వా గ్రామీణ స్థాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసదుపాయాలను ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని ఎపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. వైద్యం కోసం నగరాలకు వెళ్లే పరిస్థితులు లేకుండా ప్రతి గ్రామంలో విలేజీ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇవి రిఫరల్ కేంద్రాలుగాను ఉంటాయన్నారు. ఆరోగ్యశ్రీపై గ్రామ, వార్డు సచివాలయాల్లో హోర్డింగ్‌లు పెట్టాలన్నారు. ఇందులో ఎమ్‌ప్యానెల్ ఆస్పత్రులు, ఆరోగ్యమిత్రల ఫోన్‌నెంటర్లు ఉండాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుచేస్తున్న 16వైద్యకళాశాల నిర్మాణంలో కొన్నింటి పురోగతి, స్థలాల సేకరణ, ఇతర సాంకేతికంశాలపై ఆయన అధికారులనుంచి తాజా సమాచార నివేదికలు తీసుకున్నారు, కొత్త మెడికల్ కాలేజీల విషయంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ చేసారు. రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన వ్యవస్థను ఏర్పాటుచేసే దిశలో వైద్యరంగంలో ఖర్చులకు వెనుకంజవేయకుండా పలు కీలక మార్పులను తీసుకుని వస్తోన్నట్లు స్పష్టం చేసారు. వైద్యం అందక ఇబ్బంది పడ్డామనే పేదవారు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకు అనుగుణంగా వైద్య, ఆరోగ్యరంగంలో అనేక సంస్కరణలను చేపట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో మౌలిక వైద్య సదుపాయాలను కల్పించడంతో పాటుగా ప్రతి జిల్లా కేంద్రంలో హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటుగా రాష్ట్రంలోని నగరపాలక సంస్థల పరిధిలో హెల్త్‌హబ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. 258 మండలాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు. క్రమంగా రాష్ట్రమంతా పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో కనీసం నెలకు రెండు సార్లు 104 ద్వారా సంచార వైద్యసేవలు ఉండే విధంగా విధి విధానాలు రూపొందించుకోవాల న్నారు. వీటిలో నిర్దేశిత వైద్య సిబ్బందితో పాటుగా రోగుల అవసరతలకు అనుగుణంగా అన్ని మందులు అందుబాటులో ఉండాలన్నారు. జనభాను దృష్టిలో ఉంచుకుని, తదనుగుణంగా 104 వైద్య సర్వీసుల వినియోగం జరగాలన్నారు. నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నిర్మాణాలు కుడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. విలేజీ క్లినిక్కుల విధి విధానాలను ఖరారు చేస్తూ ఎస్‌వోపీలు సిద్ధం చేయాలన్నారు. ఆరోగ్య బీమా కంపెనీలు చెల్లిస్తున్న చార్జీలతో పోలిస్తే ఆరోగ్యశ్రీ కింద చెల్లిస్తున్న చార్జీలు చాలా మెరుగ్గానే ఉన్నారు. ఎవరు ఎక్కువ బెడ్లను ఆరోగ్యశ్రీకి కేటాయిస్తే వారికి హెల్త్ హబ్‌లో ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలన్నారు. ప్రత్యేక నిపుణతలు గల మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే స్థిరపడి మంచి వైద్యసేవలను అందించే అవకాశం హెల్త్ హబ్స్ ద్వారా నేరవేరుతుందన్నారు. అవయవ మార్పిడి చికిత్సలు చేసే ఆస్పత్రుల ఏర్పాటుపై హెల్త్ హబ్స్‌లో ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటయ్యే ఆస్పత్రుల్లో కనీసం యాభైశాతం బెడ్లను ఆరోగ్యశ్రీ రోగులకు కేటాయించాలన్నారు. వైద్యం కోసం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా హబ్స్‌లో ఆస్పత్రులు ఉండాలన్నారు.

## పొడిచి చంపాడు

≫ దీనితో గడచిన రెండునెలలనుంచి లీలా దివాకర్‌ను దూరంపెడుతూ వస్తోంది. ఇటీవలే ఆమెకు మరో వ్యక్తితో వివాహం నిశ్చమైందని తెలుసుకున్న ప్రియుడు ఆమెపై పగపెంచుకున్నాడు. రాత్రి విధులు ముగించుకుని బయటకు వచ్చిన లీలాపై ఆఫీసు బయటే కత్తితో దాడి చేసాడు. సహోద్యోగులు చూస్తుండగానే పలుమార్లు విచక్షణారహితంగా పొడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దివాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన లీలాను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె ఒంటిపై 16 చోట్ల కత్తితో పొడిచిన గాయాలున్నట్లు తెలిపారు. ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు.



బుధవారం న్యూఢిల్లీలో 'జన్‌ఔషధి రథ్'ను జెండా ఊపి ప్రారంభిస్తున్న
కుటుంబ సంక్షేమ మంత్రి మన్సుఖ్ మాండవీయ

# జి20కూటమిలో తొలిసారిగా విదేశాంగమంత్రుల సదస్సు

**న్యూఢిల్లీ,మార్చి 1:** జి20 దేశాల కూటమి చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా భారీ ఎత్తున విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహిస్తోంది. జి20 కూటమికి అధ్యక్ష స్థానంలో ఉన్న భారత్ గురువారం ఈసమావేశాన్ని రాష్ట్రపతిభవన్ సాసంస్కృతిక కేంద్రంలోనిర్వహిస్తోంది. సుమారు 40 ప్రతినిధిబృందాలు ఈ సమావేశంలో పాల్గొంటున్నాయి. అలాగే 30కిపైగా అంతర్జాతీయ సంస్థలు కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు విదేశాంగశాఖ కార్యదర్శి వినయ్‌క్వాత్రా తెలిపారు. జపాన్ విదేశాంగమంత్రి మోషిమాసా హయాషి కూడా ఈసమావేశానికిరావడంలేదన్నారు. భారత్ జపాన్ రెండుదేశాలమధ్య దౌత్యబంధాలు, ద్వైపాక్షిక వాణిజ్య బంధాలు పటిష్టంగా ఉన్నాయన్నారు. అలాగే భారత విదేశాంగమంత్రి డా.జైశంకర్ తన చైనా విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్‌తో భేటీ అవుతారు. ఇప్పటికే విదేశాంగమంత్రి వివిధ దేశాల తన శాఖల మంత్రులతో సంప్రదింపులు చర్చలుప్రారంభించారు. రెండోరోజుకూడా జైశంకర్ మరికొందరు మంత్రులను కలుసుకుంటారు. ఉక్రెయిన్‌రష్యా మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఖచ్చితంగా జి20 విదేశాంగమంత్రుల సమావేశంలో ఇదొక అంశంగా చర్చకు వస్తుందన్నారు. అలాగే యుద్ధం వల్ల ఆర్థిక ప్రభావం, అభివృద్ధిపై ప్రభావం వంటి వాటిపైనా చర్చలుజరుపుతారు. ఈ చర్చల్లో బ్రెజిల్;తుర్కియే, ఆస్ట్రేలియా, నైజీరియా, మెక్సికో వంటి దేశాలకు చెందిన మంత్రులు ఇప్పటికే హాజరయ్యారు. ఇక విదేశాంగ మంత్రుల సమావేశంపరంగా భారత మంత్రి రెండు సెషన్లకు అధ్యక్షత వహిస్తారు. మొదటి సెషన్‌లో ఆహారభద్రత, ఇంధన సంరక్షణ, భద్రత అంశాలుంటాయి.

# గంజాయి కేపిటల్‌గా మారిన ఎపి

≫నున్నట్లు తెలిపారు. 'గోపి' ప్రశ్నకు చిత్తూరు కేంద్రంగా స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన ఆయన యువత జీవితాలు బాగుపడాలంటే బాబు సిఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అనిత, మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి, యువజన నాయకుడు పులివర్తి వినీల్, టిడిపి నాగరాజు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఫల్గుణ, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సావిత్రమ్మ, మాజీ జడ్పీటిసిలు సురేష్ చౌదరి, విజయలక్ష్మి, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు డేవిడ్ సురేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ భగ్గుమన్న గ్యాస్

≫రూ.2,119.5, కోల్‌కతాలో రూ.2,221.5, ముంబైలో రూ.2,071.5, చెన్నైలో రూ.2,268, హైదరాబాద్‌లో రూ.2,234గా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం ఉన్న ధరలో దాదాపు సగం ధరకే లభించేది. ప్రస్తుతం రెండు సిలిండర్ల ధరకు ఒక సిలిండర్ లభించటే స్థాయికి ధరలు పెరగడంపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో వస్తువులు, ఉత్పత్తుల ధరలు పెరిగనంత వేగంగా తమ ఆదాయాలు పెరగడం లేదని వారు వాపోతున్నారు. ఆదాయం పెరగకున్నా ఇంటి ఖర్చులు పెరిగిపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:01/03/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 972418
2nd Prize Rs.7000/- 32599
3rd Prize Rs.3500/-
13906 20162 34172 49546 50863
61901 64136 68549 86076 95757
4th Prize Rs.200/-
0675 1028 1101 1361 1908 2648 3200
6197 7160 7898
5th Prize Rs.100/-
0011 1204 2222 3841 4776 5929 6777
7520 7942 8598
6th Prize Rs.50/-
0202 1756 3307 4612 6194 7382 9131
0360 1841 3349 4657 6268 7423 9147
0399 1888 3510 4887 6294 7464 9268
0408 2094 3550 4915 6355 7812 9304
0612 2328 3941 4957 6377 7833 9342
0660 2430 3972 5054 6383 7903 9354
0668 2604 3988 5211 6409 8070 9361
0802 2661 3994 5232 6521 8176 9592
1068 2672 4263 5243 6542 8229 9627
1077 2691 4285 5541 6556 8434 9889
1431 2810 4344 5808 6645 8481
1550 2850 4430 5845 6720 8726
1645 2883 4442 6088 7073 8789
1671 3098 4448 6098 7131 8991
1755 3250 4583 6119 7326 9105

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 386257
2nd Prize Rs.7000/- 72473
3rd Prize Rs.3500/-
15847 18460 23503 46262 59336
67625 72147 72346 83727 85918
4th Prize Rs.200/-
0646 1307 2453 3363 3499 3737 4957
5042 5895 8727
5th Prize Rs.100/-
0224 3631 3819 4483 4853 5306 6857
6913 8240 9568
6th Prize Rs.50/-
0247 2516 3404 4818 5971 7863 8942
0432 2557 3411 4879 6254 7917 8973
0450 2604 3465 4961 6264 7939 8988
0726 2653 3483 5030 6377 8086 9207
0758 2686 3638 5043 6522 8266 9316
0909 2713 3644 5199 6603 8292 9338
0971 2994 3693 5573 6799 8330 9452
1369 3028 3778 5585 7015 8343 9686
1523 3062 3876 5586 7024 8430 9722
1778 3182 3997 5624 7114 8482 9853
1887 3253 4265 5665 7232 8556
2041 3254 4463 5796 7289 8619
2390 3255 4468 5802 7532 8636
2421 3317 4607 5815 7781 8693
2475 3323 4816 5880 7822 8885

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:01/03/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 457539
2nd Prize Rs.7000/- 93850
3rd Prize Rs.3500/-
00167 16934 26939 29073 29986
37317 43162 51071 70581 71546
4th Prize Rs.200/-
3647 5569 5760 6497 6722 7098 8696
8812 8850 9383
5th Prize Rs.100/-
0496 0905 3349 4104 4180 5734 5841
6260 6324 7937
6th Prize Rs.50/-
0103 1751 3504 5385 6854 7781 8785
0166 1953 3699 5480 6861 7787 8790
0336 2245 3771 5536 6864 7828 8997
0393 2328 3796 5591 6913 7957 9101
0414 2405 3864 5715 6957 8083 9171
0718 2440 3892 5801 7017 8245 9398
0765 2455 3927 5837 7120 8262 9406
0859 2531 4084 5922 7168 8289 9622
1146 2549 4528 5928 7233 8527 9698
1345 2955 4869 5939 7359 8600 9964
1385 2997 4874 5941 7400 8602
1551 3169 4907 6006 7685 8662
1616 3212 5080 6205 7713 8663
1618 3220 5227 6568 7751 8697
1647 3261 5240 6622 7776 8752

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 236186
2nd Prize Rs.7000/- 97232
3rd Prize Rs.3500/-
27001 27078 42108 42681 53245
62792 76200 79171 81016 97346
4th Prize Rs.200/-
0332 1117 1706 2713 4468 5540 5745
6621 8897 9119
5th Prize Rs.100/-
1240 2399 2591 3115 3432 4770 5226
6320 9199 9758
6th Prize Rs.50/-
0137 1472 2857 4192 6303 7359 9087
0165 1510 3032 4363 6523 7467 9254
0270 1635 3043 4423 6538 7470 9314
0521 1729 3063 4494 6670 7526 9497
0558 1861 3084 4512 6723 7720 9646
0605 1870 3098 4522 6877 7843 9651
0621 1902 3116 4769 6999 7978 9819
0632 2341 3174 4906 7058 8021 9931
0732 2412 3184 5043 7061 8234 9932
0902 2424 3235 5594 7146 8256 9936
0973 2507 3321 5721 7163 8409
1040 2538 3648 5850 7183 8539
1167 2583 3683 5876 7197 8821
1192 2620 3708 5877 7219 8915
1469 2780 3776 5959 7288 8981

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:01/03/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 718162
2nd Prize Rs.7000/- 30253
3rd Prize Rs.3500/-
12032 12316 22216 31213 40624
62202 79183 80879 90362 99190
4th Prize Rs.200/-
0977 1102 1135 3761 4089 5869 6374
8288 9070 9205
5th Prize Rs.100/-
0273 0642 2172 2758 3045 3141 6197
7779 7946 9482
6th Prize Rs.50/-
0139 1656 3030 5101 6916 7753 9021
0255 1686 3142 5417 7017 7799 9089
0338 1697 3168 5502 7052 7978 9303
0347 1745 3408 5533 7085 8092 9398
0369 2001 3523 5587 7168 8199 9435
0508 2105 3589 5753 7209 8422 9451
0583 2144 3647 5762 7237 8530 9611
0680 2322 3724 5969 7241 8642 9877
0712 2343 3756 6218 7325 8645 9912
0753 2411 3840 6308 7424 8652 9955
1105 2455 3846 6359 7482 8677
1207 2571 3921 6383 7490 8688
1395 2750 4026 6461 7506 8707
1458 2763 4113 6776 7644 8933
1471 3000 4543 6865 7716 8939

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 612345
2nd Prize Rs.7000/- 61106
3rd Prize Rs.3500/-
01244 28862 33606 41529 41775
43110 50755 52401 68405 75602
4th Prize Rs.200/-
0993 2222 3232 3247 4729 4972 6841
7359 7776 8886
5th Prize Rs.100/-
0133 0918 1327 1461 2655 2813 2896
8131 8168 9747
6th Prize Rs.50/-
0114 1069 2502 4155 5736 7362 8699
0147 1070 2641 4350 6013 7435 8742
0153 1151 2642 4405 6047 7446 9058
0156 1199 2699 4494 6403 7472 9168
0423 1249 2772 4602 6793 7516 9170
0498 1296 2778 4738 6844 7549 9235
0528 1422 2789 4921 6863 7787 9340
0560 1571 2925 5015 6904 7793 9529
0619 1614 3087 5117 6989 7878 9584
0811 1789 3163 5222 7000 7896 9727
0829 1843 3219 5278 7083 7965
0844 1858 3299 5312 7097 8309
0864 2200 3367 5324 7124 8358
0898 2332 3564 5429 7147 8498
1057 2438 3904 5513 7336 8538

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:01/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 398426
2nd Prize Rs.7000/- 95687
3rd Prize Rs.3500/-
11198 15372 19266 35875 37245
53489 64635 84249 95354 99284
4th Prize Rs.200/-
0853 2889 3490 3992 4589 4813 6222
7116 7178 8548
5th Prize Rs.100/-
1297 3383 3737 3764 3835 3838 6546
6737 6766 7367
6th Prize Rs.50/-
0009 2312 3354 4232 5651 6867 8787
0041 2324 3421 4321 5654 7273 8828
0100 2437 3423 4354 5656 7376 8898
0291 2526 3432 4534 5657 7388 8925
0351 2792 3537 4654 5769 7585 8951
0381 2827 3546 4659 5799 7828 8976
0531 2829 3547 4825 5846 7980 8978
0927 3028 3735 5107 5912 7989 9202
1322 3106 3738 5341 5989 8079 9625
1434 3213 3792 5432 6345 8182 9798
1759 3230 3831 5434 6547 8202
1817 3231 3836 5464 6576 8292
1963 3232 3837 5465 6747 8363
1982 3238 3938 5467 6756 8388
2190 3242 3939 5634 6778 8721

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 439633
2nd Prize Rs.7000/- 94611
3rd Prize Rs.3500/-
01633 04906 11413 16401 16771
35883 62406 77054 88559 91000
4th Prize Rs.200/-
0473 1508 2567 4108 4421 5821 6331
6575 7557 8238
5th Prize Rs.100/-
1717 2352 2615 3847 5572 8158 8848
9275 9383 9952
6th Prize Rs.50/-
0068 1431 3296 4776 6088 7809 9212
0076 1604 3370 4833 6135 7937 9257
0166 1780 3424 4841 6397 8212 9413
0587 1905 3429 4890 6403 8246 9438
0630 2111 3704 4896 6455 8271 9485
0669 2126 3759 4929 6471 8332 9570
0724 2341 3884 4933 6678 8394 9640
0728 2392 3996 5071 6683 8534 9751
0737 2500 4055 5288 6916 8603 9855
0865 2549 4211 5570 6958 8774 9858
0895 2593 4336 5586 6959 8946
1034 2721 4357 5631 7230 8984
1119 2865 4368 5647 7338 9053
1135 3261 4495 5804 7395 9127
1331 3262 4712 5941 7522 9164

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:01/03/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 126314
2nd Prize Rs.7000/- 45445
3rd Prize Rs.3500/-
00046 19424 37071 40118 41057
46761 59824 89170 90724 92557
4th Prize Rs.200/-
3139 4464 5176 5938 6382 7080 7854
8369 9026 9886
5th Prize Rs.100/-
0064 1879 3666 4542 5032 5283 7232
7399 7714 8632
6th Prize Rs.50/-
0070 1130 2907 4214 5883 7122 8669
0111 1206 2928 4307 5967 7407 8722
0182 1262 2941 4440 5971 7428 9082
0208 1445 2944 4565 6010 7479 9275
0225 1583 2945 4621 6043 7589 9304
0296 1652 2955 5051 6082 7628 9648
0401 1866 2985 5073 6088 7633 9685
0426 1992 2990 5085 6240 7674 9754
0450 2168 2991 5086 6482 7703 9806
0610 2424 3012 5169 6540 7811 9847
0623 2466 3114 5401 6764 7998
0692 2611 3159 5553 6792 8144
0737 2682 3164 5602 6805 8220
0796 2773 3551 5650 6851 8278
0933 2836 4119 5658 7095 8382

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 838413
2nd Prize Rs.7000/- 62529
3rd Prize Rs.3500/-
02359 06013 14997 18178 39819
64475 68824 73598 89211 92862
4th Prize Rs.200/-
0339 0572 1392 2790 6235 7164 7447
7622 8682 9305
5th Prize Rs.100/-
1279 1760 2670 3548 4382 4477 5673
6066 6448 9134
6th Prize Rs.50/-
0041 1519 3168 4177 5579 7403 9230
0087 1566 3432 4266 5677 7497 9262
0291 1681 3443 4317 5759 7952 9346
0386 1708 3500 4376 5897 8044 9517
0513 1803 3519 4588 6003 8125 9647
0599 1939 3558 4636 6182 8381 9706
0636 2028 3559 4732 6323 8498 9724
0772 2160 3656 4797 6432 8528 9727
0829 2396 3738 4839 6638 8569 9816
1017 2526 3761 4888 6808 8894 9881
1069 2587 3850 4941 6862 8902
1082 2843 3963 4949 7005 8961
1134 2973 3975 5093 7114 8988
1297 2993 4029 5150 7197 9180
1473 3159 4053 5168 7287 9184

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:01/03/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 546842
2nd Prize Rs.7000/- 79800
3rd Prize Rs.3500/-
13809 24702 35716 46508 57281
57723 68335 79210 81967 92531
4th Prize Rs.200/-
0576 1953 2205 2375 2581 5624 7767
8447 8779 9694
5th Prize Rs.100/-
0086 1038 1186 2078 4284 5691 5868
7586 8003 9982
6th Prize Rs.50/-
0003 1962 3413 4694 6197 7720 8533
0089 2070 3431 5056 6239 7841 8555
0226 2114 3503 5192 6299 7874 9081
0695 2309 3525 5342 6354 7890 9175
0815 2320 3600 5439 6504 7969 9273
0824 2405 3607 5523 6566 8023 9534
0885 2454 3921 5590 6668 8060 9666
0956 2731 4059 5696 6871 8073 9671
1024 2788 4089 5784 6881 8098 9796
1082 2812 4185 5898 7184 8114 9898
1113 2907 4218 5999 7212 8247
1230 3183 4275 6009 7298 8267
1277 3347 4369 6045 7315 8336
1619 3375 4522 6052 7478 8445
1841 3408 4672 6102 7704 8459

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 612103
2nd Prize Rs.7000/- 45784
3rd Prize Rs.3500/-
12576 23667 34604 45210 56703
67537 78183 78521 89442 91522
4th Prize Rs.200/-
0364 0808 1357 2551 4610 4734 6223
9307 9445 9548
5th Prize Rs.100/-
0327 0545 0772 1519 2160 2648 3793
7504 7818 8243
6th Prize Rs.50/-
0106 1727 2994 4359 6000 7527 8442
0220 1728 3200 4369 6019 7747 8499
0330 1812 3257 4582 6031 7790 8573
0500 1987 3550 4608 6209 7801 8669
0507 2134 3575 4609 6346 7809 8795
0867 2302 3675 4643 6447 7887 8951
0991 2407 3839 4804 6551 7899 9263
1095 2417 3855 4878 6559 7914 9313
1226 2418 3860 5002 6589 8026 9574
1294 2619 3947 5126 6768 8063 9588
1409 2688 4013 5214 7000 8079
1424 2727 4143 5269 7037 8122
1612 2819 4181 5375 7128 8155
1614 2827 4294 5462 7225 8266
1644 2964 4322 5733 7245 8272

# ఈ సమ్మర్ మరింత వేడి!

≫ శించింది. ఈ మేరకు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. నేషనల్ ప్రోగ్రాం ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్‌నత కింద అన్ని జిల్లాల్లోనూ సమీకృత ఆరోగ్య సమాచార వేదిక ఏర్పాటు చేయాలి. వడగాల్పులకు గురైన వారి వివరాలు, మరణాలకు నిబంధనల ప్రకారం రూపొందించాలి. నేషనల్ ప్రోగ్రాం ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ జారీ చేసే వడగాల్పుల తీవ్ర వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి ఆసుపత్రులకు అందజేయాలి. అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు రాష్ట్ర, జిల్లా, నగరస్థాయి వైద్య ఆరోగ్య విభాగాలు ప్రణాళికలు రూపొందించాలి. వైద్యాధికారులు, వైద్యసిబ్బంది, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి వడగాల్పుల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల తీవ్రత గురించి అవగాహన కల్పించాలి.

# రాలిన మరో విద్యార్థి

≫ రోడ్డుపైకి తీసుకువచ్చి 'లిఫ్ట్' అడిగి ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారు. దీంతో విద్యార్థులంతా నిర్ఘాంతపోయారు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, పోలీసులు తెలపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన సాత్విక్(16) ఈ విద్యా సంవత్సరమే నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరాడు. రెండు నెలల క్రితం కూడా తనను ప్రిన్సిపాల్, అడ్మిన్, వార్డెన్, క్లాస్ టీచర్ తీవ్రంగా అవమానిస్తున్నారని, కడుపులో తన్నారని, ఇష్టం వచ్చినట్లు కొట్టారని సాత్విక్ తల్లిదండ్రులకు తన బాధను వెళ్లబుచ్చుకున్నాడు. దీంతో నీ భవిష్యత్తు కోసమే, నీవు చదువాలని ఉపాధ్యాయులు కొట్టి ఉంటారని తమ బిడ్డకు సర్ది చెప్పుకొని తిరిగి కళాశాలలో చేర్పిచామని తల్లిదండ్రులు తెలిపారు. మంగళవారం రాత్రి పదిగంటల ప్రాంతంలో సాత్విక్ సూసైడ్ నోట్ రాసిపెట్టి తోటి స్నేహితులతో చెప్పకుండా ముభావంగా తరగతి గది వైపుకు వెళ్లాడు. అతడిని గమనిస్తుండాలని తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా ఆయన పట్టించుకోలేదు. పది నిమిషాలైనా సాత్విక్ తిరిగి రాకపోవడంతో తోటి విద్యార్థులంతా తరగతికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. తలుపులు బద్దలు కొట్టుకొని వెళ్లి కిందకు దించారు. విషయాన్ని అక్కడున్న వాచ్‌మెన్, వార్డెన్‌లకు తెలిపారు. వాహనాన్ని రప్పించాలని ఆసుపత్రికి తీసుకెళ్తామని ఎంత అడిగినా స్పందించలేదని, తామే చేతులపై బయటకు తీసుకువచ్చి ఇతరుల వాహనాన్ని "లిఫ్ట్" అడిగి అసుపత్రికి తీసుకెళ్లామని, అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు స్పష్టం చేశారని వివరించారు. ఇంత జరిగినా ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లకుండా కళాశాలకు సెలువులు ఇచ్చామని, అందరూ ఉదయం లేవగానే మీ ఊర్లకు వెళ్లాలని ఆదేశించారని విద్యార్థులు తెలిపారు. తామే సాత్విక్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని విద్యార్థులు తెలిపారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని, విద్యార్థి మృతదేహంను ఉస్మానియా మార్చురీకి తరలించారు.

బుధవారం ఉదయం కళాశాలకు వచ్చిన తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థులు అందరూ కలిసి న్యాయం చేయాలని, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలిన డిమాండ్ చేస్తూ నార్సింగిలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి అతి కష్టంగా ధర్నాను విరమింపచేశారు. నా బిడ్డను నాకు ఇవ్వాలని, సదువుల కోసం పంపిస్తే... సంపేస్తారా... అంటూ సాత్విక్ తల్లి గుండెలవిసేలా రోధించిన తీరు అక్కడి వారందరిని కంట తడి పెట్టించింది. మేమిచ్చే పైసలపై ఉన్న ప్రేమ, మా బిడ్డల ప్రాణాలపై ఉండదా? అంటూ ప్రశ్నించారు. మార్కులు తగ్గితే కులం పేరుతో దూషించడం, వాచ్‌మెన్లకు కూడా పనికి రారని, ఇష్టం వచ్చినట్లు తన్నడం, గుద్దడం దారుణమని, అల్లారు ముద్దుగా పెంచుకున్న మా బిడ్డలను పశువుల కన్నా హీనంగా కొట్టడం జరిగిందన్నారు. సార్లు కొడుతున్నారని కళాశాలకు వెళ్లనని మా బిడ్డ చెప్పినా నీ భవిష్యత్తు కోసమేనని, వచ్చే సంవత్సరం కళాశాల మారుస్తామని సర్ది చేప్పి పంపామని, ఇప్పుడు నా బిడ్డ ప్రాణాలే తీసుకున్నారని ఆ తల్లిదండ్రులు చేసిన ఆర్తనాదాలు అరణ్య రోదనలయ్యాయి.

**రూ.50.లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి :**

మృతుడి కుటుంబానికి కళాశాల యాజమాన్యం రూ.50.లక్షల నష్టపరిమారం ఇవ్వాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఎన్ని డబ్బులిచ్చినా ఆ తల్లిదండ్రులకు సాత్విక్‌ను తిరిగి తెచ్చి ఇవ్వలేమని పేర్కొన్నారు. కార్పోరేట్ కళాశాలలకు కేవలం ర్యాంకులు, మార్కులే కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని విద్యా సంఘాల ప్రతినిధులు సాత్విక్ దుర్మరణంపై కళాశాల యాజమాన్యం తీరుపై మండి పడుతున్నాయి. ఉజ్వలమైన భవిషత్తు ఉన్న విద్యార్థులు మధ్యలోనే ఉసురు తీసుకోవడానికి కార్పోరేట్ కళాశాలల ర్యాంకులు, మార్కుల దాహమే కారణమని మండి పడ్డారు. కళాశాల యాజమాన్యం ఇప్పటి వరకు సాత్విక్ మృతిపై స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

**ఐపిసి 305 సెక్షన్ కింద కేసు నమోదు చేశాము : ఎసిపి**

నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి సాత్విక్ మృతికి ఒత్తిడే కారణమని తెలుస్తుందని ఎసిపి రమణాగౌడ్ తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కళాశాల యాజమాన్యంతో పాటు మరో ముగ్గురు ఉద్యోగులపై 305.సెక్షన్ కింద కేసులు నమోదు చేశామని వివరించారు. మంగళవారం రాత్రి మాకు ఈ సమాచారం అందగానే ఇక్కడికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూశామన్నారు. ఈ కళాశాలకు చెందిన ముగ్గురు ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నామని ఎసిపి రమణాగౌడ్ స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

**2-3-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
దశమి ఉ.07-50; ఆరుద్ర మ.01-53
వర్జ్యం 03-05 ల 04-50
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. కుటుంబంలో సమస్యలు.

**వృషభం:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలుంటాయి.

**మిథునం:** వృధా ఖర్చులుంటాయి. ప్రారంభించిన పనుల్లో విజయం.

**కర్కాటకం:** బంధువుల రాక సంతోషం కలిగిస్తుంది. సంతానాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** విలువైన వస్తువులు కొనుగోలు. విదేశీ ప్రయాణ సూచన.

**కన్య:** రుణాలు తీరుస్తారు. వస్తువుల కొనుగోలు-అమ్మకాలు సామాన్యం.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు సామాన్యం. పనుల్లో ఆటంకాలు.

**మకరం:** ముఖ్యమైన పనుల్లో విజయం. స్వల్ప ధన లాభసూచనలున్నాయి.

**కుంభం:** మానసిక చింతనకు లోనవుతారు. కుటుంబంలో కలతలు.

**మీనం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అంచనాకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం!

## ఫిబ్రవరి నెల కానుకలు రూ.114.19కోట్లు



**ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:** నూతన ఆంగ్ల సంవత్సరం(2023) ఆరంభంలోనూ కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి హుండీ కానుకల రాబడి వందకోట్లరూపాయలకు తగ్గలేదు. 2023 జనవరినెలకు సంబంధించి 20.78లక్షల మంది భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకోగా, మొక్కుల ద్వారా కానుకల రూపంలో హుండీకి 123.07కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. తాజాగా ఫిబ్రవరినెలలో 28రోజులే అయినప్పటికీ వెంకన్నకు కానుకల రూపంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం ఏమాత్రం తగ్గలేదు. టిటిడి రికార్డుల అంచనాకు తగ్గకుండా ఫిబ్రవరినెలకు 114.19కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

నెలరోజులు 17,50,467 మంది భక్తులు తిరుమలేశుని దర్శనం చేసుకున్నారు. 2023 నూతన ఆంగ్ల సంవత్సరంలోనూ టిటిడి ఆదాయం భారీగానే రావచ్చని అంచనా వేస్తున్నారు. ఆపదమొక్కుల వాడు, అనాథరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని కోట్లాదిమంది హిందు భక్తులు దేశ విదేశాల్లో స్థిరపడి వున్నవాళ్లంతా తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకోవడానికి ఉవ్విళ్లూరుతుంటారు. ఇక గత ఏడాది మార్చిలో వెంకన్న హుండీకి 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌లో 127.50కోట్లు, మేనెలలో 130.5కోట్లు, జూన్‌నెలలో 123.76కోట్లు రూపాయలు, జులైనెలలో 139.45కోట్లు రూపాయలు,గత ఆగస్టునెలలోనూ హుండీకి 140.14కోట్లు ఆదాయం లభించింది.ప్రస్తుతం ఫిబ్రవరి నెల 28రోజుల హుండీ ఆదాయమే 114.19కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డుగా టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే ఫిబ్రవరి 27వతేదీ హుండీ ఆదాయం 5.71కోట్లు రూపాయలు, ఫిబ్రవరి 6వతేదీ హుండీ ద్వారా 5.33కోట్లు రూపాయలు, 8వతేదీ 5.07కోట్లు రూపాయలు, 4న 4.74కోట్లు, 19న 4.44కోట్లు వరకు ఆదాయం లభించింది.ఇక మిగిలిన రోజుల్లో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయల నుంచి 4.20కోట్ల రూపాయలపైగానే ఆదాయం చేకూరింది.

ఫిబ్రవరినెలలో తిరుమలకు చేరుకున్న భక్తుల సంఖ్య సరాసరి 17.50లక్షలమంది వరకు ఉన్నారు. ఫిబ్రవరి 26వతేదీ ఆదివారం 81,170మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. 25న 76,736మందిభక్తులు, 19న 79,555మంది భక్తులు, 12వతేదీ 80,969మంది భక్తులకు, 13న,18న రెండు రోజులు 71వేల మందిపైగా భక్తులు, ఫిబ్రవరి 5వతేదీ 78,340 మంది భక్తులకు దర్శనం కల్పించారు. పెరిగిన భక్తులతో బాటు శ్రీవారికి సమర్పించుకున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది.

# రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల, మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు 3వతేదీ(రేపు) శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# సద్దుమణిగిన జిఒ 22ఎ

## పరిష్కారదిశగా ప్రభుత్వం చొరవ

**తిరుపతి,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని కొన్ని ప్రాంతాల్లో భూముల రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా విడుదలపై ఎట్టకేలకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవ తీసుకుని వివాదాన్ని పరిష్కరించారు. దీంతో తిరుపతి నగరంలోని తాళ్ళపాక అన్నమాచార్యుల వారి, టిటిడికి సంబంధించిన 75ఎకరాల భూముల రిజిస్ట్రేషన్‌లు యథావిధిగా చేసుకునేలా ఐజి రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్‌కు లేఖరాశారు. అంతేగాక టిటిడి ఇచ్చిన నిషేధిత జాబితాను నిలుపుదలచేయాలని లేఖలో పేర్కొన్నారు. ఏళ్లతరబడి తిరుపతిలో పలు ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు జిఒ 22ఎ ఉపసంహారణతో ఊరటలభించింది.



# రేపటి నుంచి తిరుమల దేవుని తెప్పోత్సవాలు

## పలు ఆర్జితసేవలు రద్దు

**తిరుమల, మార్చి 1ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3వతేదీ నుండి 7వతేదీ వరకు ఐదురోజుల పాటు వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకోసం వెంకన్న ఆలయానికి పక్కనే ఉన్న పవిత్ర స్వామి వారి పుష్కరిణిలో ఏర్పాట్లుచేశారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఈ తెప్పోత్సవాలు జరుగుతాయి.ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3వతేదీ సాయంత్రం శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై మూడుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 4వతేదీ రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అవతారంలో మూడుచుట్లు, మూడవ రోజు 5వతేదీ శ్రీదేవి భూదేవిసమేతంగా మలయప్ప స్వామి మూడుచుట్లు పుష్కరిణిలోచుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. నాల్గవ రోజు ఉభయ దేవేరులతో కలసి ఐదుచుట్లు, ఐదవరోజు ఏడుచుట్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా ఐదురోజులు ఆలయంలో జరిగే ఆర్జితసేవల్లో 3,4 తేదీల్లో తోమాలసేవ, అర్చన, సహస్రదీపాలంకారసేవ, 5,6తేదీల్లో తోమాలసేవ, అర్చన,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవ, 7వతేదీ ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకారసేవలు రద్దుచేసింది.

# యుద్ధప్రాతిపదికన అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌పనులు

## రూ.15కోట్లతో మొదటిదశ ప్రారంభం



**శ్రీకాళహస్తి,మార్చి1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం అభివృద్ధే అజెండా పరిపాలన అందిస్తున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఒప్పించి పథకాలకు నిధులు సాధిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్నో సంవత్సరాలుగా శ్రీకాళహస్తిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో ఇక్కడ భూగర్భ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేయాలని 2 సంవత్సరాల క్రితం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలసందర్భంగా జరిగిన సమావేశంలో విద్యుత్ అధికారులతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చర్చించారు. అప్పటిలో మొదట రూ.4కోట్లతో తరువాత సంవత్సరం రూ.7కోట్లతో అంటూ అంచనాలు వేసుకున్నారు. అయితే ప్రస్తుతం రూ.15కోట్లతో పనులు చేపట్టారు. ముఖ్యంగా మొదటిదశలో నాలుగుమాడవీధుల్లో పనులు ప్రయోగాత్మకంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు గతానుభవం ఉన్న కంపెనీకి టెండర్ ఇచ్చారు.

**యుద్ధ ప్రాతిపదికపై పనులు:**

మహాశివరాత్రికి 50రోజుల ముందు పనులు చేపట్టారు. మహాశివరాత్రికి పనులు పూర్తి చేయాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి పనులు చేపట్టిన కంపెనీని కోరారు. ఈ మేరకు వారు పనులుచేపట్టారు. అయితే నాలుగు మాడవీధుల్లో ఒక్క నగరి వీధిలో మాత్రం రెండువైపులా పనులు పూర్తి చేయగల్గినారు. నెహ్రూవీధిలో ఒక వైపు తేరువీధిలో ఒక వైపు మాత్రం పూర్తి చేయగల్గినారు. అయితే పనుల నిర్వహణలో ప్రత్యేకంగా పర్యవేక్షణకు నియమించిన ఎఇఇ పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలన్నా అభ్యంతరాలు ఎదురయ్యాయి. ఇక శాఖా పరంగా కూడా వివిధ శాఖల సహకారం లభించలేదు. మున్సిపల్, పోలీసులు సహకరించటం లేదు. పోలీసులు పగలు పనులు చేయటానికి వీలులేదని పేచీపెట్టారు. ప్రస్తుతం తేరు వీధిలో పనులు వేగంగా చేపట్టారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షలో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విద్యుత్ అధికారులకు ఉత్సవాలు పూర్తి అయిన వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కోరారు.ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే ఇక నాలుగుమాడావీధుల్లో బయటకు విద్యుత్ లైన్లే కనబడవు.

**ఓం నమఃశివాయ: విద్యుత్‌లైట్లు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఓంకార నాదం వినిపించటమే కాకుండా రాత్ర వేళల్లో విద్యుత్ దీపాలు కూడా పంచాక్షరిని తలపించే విధంగా ఉండాలని ఎంఎల్ఏ సూచించారు.ఈ మేరకు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చర్యలు తీసుకుంటున్నారు.నాలుగుమాడవీధుల్లో మొదటి దశలో కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేయాలని పరిశీలిస్తున్నారు.

# తొలిరోజే దాదాపు 92శాతం మందికి పెన్షన్ కానుక పంపిణీ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం వేకువ జామునకే ప్రారంభించారు.సాయంత్రానికి సుమారు 92శాతం మంది లబ్దిదారులకు పెన్షన్ అందిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం జనవరి నుంచి వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఇతరులకు రూ.2500 పెన్షన్ మొత్తాన్ని 2750కి పెంచి అందిస్తున్నది.బుధవారం ఈ ఏడాది ఆరంభం నుంచి పెన్షన్లు పంపిణీకి సంబంధించి ఆరంభించిన ఆనవాయితీ ప్రకారం రోజు ప్రారంభం తొలిగంటల్లోనే పెన్షన్లు పంపిణీని ఆరంభించారు.

ఇలా చేయడం వలన అందుబాటులో వున్న పెన్షన్‌దారులకు తెల్లవారే సరికే పెన్షన్ కానుక చేతిలో ఉంటుంది.. రాష్ట్ర వ్యాప్తంగా 63,87,275(వీరిలో రెండు లక్షలకుపైగా కొత్తవారు) మంది లబ్దిదారులకు వీరిలో దివ్యాంగులు,దీర్ఘ కాలిక, వ్యాధిగ్రస్తులు,వివిధ రకాల వృత్తిదారులు ఉన్నారు. మొత్తం లబ్దిదారులకు రూ.1,759,99 కోట్లు పంపిణీ చేయతలపెట్టారు.వివిధ రకాల లబ్దిదారులకు పెన్షన్ అందించారు.

అవ్వతాతలు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత,కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఇళ్ళలో సంతోషం వెల్లివిరిసింది.లబించిన సమాచారాన్ని అనుసరించి బుధవారం ఉదయం ఆరుగంటల సమయానికి 50శాతం మందికిపైగా లబ్దిదారులకు పెన్షన్ అందింది. సాయంత్రానికి 90శాతం మంది పెన్షన్ అందజేసారు.వివిధ కారాణాల వలన అందుబాటులో లేని లబ్దిదారులకు వరుస అయిదు రోజుల్లో పెన్షన్ అందిస్తారు.తగిన కారణాలుంటే ఆ తరువాత ఒకటి,రెండు దినాల్లోను పెన్షన్‌ను అందజేస్తారు.

# మురుగునీటి శద్ధి, వినియోగంలో ఏపి ముందంజ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** మురుగునీటి శుద్ధి, వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలిచింది. నేషనల్ హైడ్రాలాజీ ప్రాజెక్టు వెలువరించిన తాజా నివేదికలో వివరించిందిమురుగునీటిని వృదా చేయకుండా శుద్ధి చేసి,పరిశ్రమల వినియోగానికి ఇతరత్రా వినియోగించే దిశలో ఎపి ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది.14 పట్టణాలు,కొన్ని నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించడాన్ని ఏపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.ఇలా శుద్ధి చేసిన నీటిని ఆక్వాకల్చర్‌కు అంటే చేపలు. రొయ్యల చెరువుల, పశుగ్రాసంసాగుకు. భూగర్భజలాల రీచార్చికి వినియోగిస్తున్నట్లు హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో 15శాతం మేర మురుగు నీటి శుద్ధి చేస్తున్నారు. అందులో 22శాతాన్ని తిరిగి ఉపయోగిస్తున్నారని హైడ్రాలాజీ ప్రాజెక్టు వెల్లడించింది.దేశవ్యాప్తంగా మురుగునీటి శుద్ధి 21శాతంగా ఉంది,అందులో 9శాతం మాత్రమే తిరిగి వినియోగిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో శుద్ధిచేసిన మురుగునీటిలో 22శాతం వినియోగిస్తున్నారు.15పట్టణాలు,నగరాల్లో రోజుకు 535.45 మిలియన్ లీటర్లు శుద్ధి సామర్థ్యం ఉంది.ఇందులో రోజుకు 119.96 మిలియన్ లీటర్లుగా ఉందని హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో మురుగునీటి సమస్యను పరిష్కరించే దిశలో మురుగునీటి శుద్ధి కేంద్రాలను విరివిగా వినియోగించాలని సిఎం జగన్ ఆదేశించారు. విజయవాడతో పలు నగరాల్లో పంటకాల్వపై నిర్దేశిత ప్రదేశాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.భవిష్యత్తు అవసరాల్లో శుద్ధిచేసిన మురుగునీటి పరిశ్రమల్లోను వినియోగించాలని ఆదేశించారు.ఈ నీటిని స్టీల్‌ప్లాంట్‌తో సహా పలు భారీ పరిశ్రమలకు నీటి అవసరాలకు వినియోగించే అవకాశం ఉంది.

# వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

## పర్యవేక్షించిన చైర్మన్



ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో వెలసిన గరుత్మంతుని విగ్రహాన్ని తొలగిస్తున్న పరిశీలిస్తున్న ఆలయ చైర్మన్, అధికారులు

**శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పురాతన మైన ఆలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం జీర్ణోద్ధారణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఇక్కడి ఆలయ జీర్ణోద్ధారణకు సంబందించి సుమారు పది నెలల క్రితం టెండర్లు పిలిచారు.కానీ పనులు ప్రారంభించ లేదు. దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను నిలదీసారు. అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం వల్ల పాలకులు మాట పడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.సుమారు రూ.4 కోట్లతో ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని కొత్తది నిర్మించుటకు నిర్ణయిం చారు. వేల సంవత్సరాల క్రితం నిర్మించిన రాతి కట్టడ ఆలయం రోజు రోజుకు శిధిలావస్థకు చేరుకుంది. ఈ ఆలయాన్ని గుర్తించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి వెంటనే పునర్నిర్మాణానికి ఆదేశించారు. ఈనేపథ్యంలో ధర్మ కర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవాదాయశాఖ ఉన్నతాధి కారులకు చర్చించిన మీదట దేవాదాయశాఖ స్థపతి ఇక్కడ ఆలయ స్థితి గతులను పరిశీలించి ఆలయాన్ని పూర్తిగా పడగొట్టి కొత్త ఆలయాన్ని నిర్మించా లని సూచించారు.ఈ మేరకు సుమారు ఏడాది క్రితం ఆలయాన్ని పడగొట్టడానికి సుముహూర్తంగా నిర్ణయించారు. రూ.4కోట్లతో కొత్త ఆలయ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. అయితే ఏ కారణాల చేతనో పనులు ముందుకు సాగలేదు.

**ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ పనుల్లో జాప్యం జరుగుతుంది. శివరాత్రి బ్రహ్మోత్సవాల పనుల్లో రెండు నెలల పాటు బిజీగా ఉన్న పాలకమండలి నాయకులు బుధవారం ఇంజనీరింగ్ అదికారులతో వరదరాజస్వామి ఆలయాన్ని పరిశీలించారు. వెంటనే ఆలయాన్ని పడగొట్టే పనులను చేపట్టారు. మొదట ధ్వజస్థంభం వద్ద తొలగింపునకు శ్రీకారంచుట్టారు. నవంబర్‌లో జరిగేబ్రహ్మోత్సవాలను కొత్త ఆలయంలో నిర్వహించేలా పనులు జరగాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. నిధులుండి కూడా ఇలా జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. అధి కారుల ఉదాసీనతా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. పనులు వెంటనే చేపట్టి యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని దిశ దేశ నిర్దేశం చేసారు. బుధవారం ఆలయంలోని మూలవిరాట్టు మినహాయించి జయ విజయులు, గరుత్మంతుడు, హనుమంతు విగ్రహాలతోపాటు ధ్వజస్థంభం తొలగింపుకు పంచనామా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రెవెన్యూ,పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఆలయాధికారులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంతో విగ్రహాల తొలగింపు ప్రారంభించారు. కాగా అంతర్గత పనులు పూర్తి అయిన తరువాత మూలవిరాట్టు పనులు చేసేలా చైర్మెన్ సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ఎఇఒలు సతీస్‌మాలిక్, ప్రసాద్, లోకేష్‌రెడ్డి ఆలయ ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇఒ కిషోర్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, ప్రసాద్, స్థపతి కుమార్, ఆలయాధికారఉులు హరి అర్చకులు శ్రీనివాస శర్మ, కాంట్రాక్టర్ ఇంజనీరింగ్ సిబ్బంది హాజరయ్యారు.



శ్రీసిటీలో శ్రీలంక అధికారులతో రవీంద్ర సన్నారెడ్డి

# శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయండి

## ఆహ్వానించిన శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్

**తడ, మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయాలని అక్కడి ఉన్నతాధికారులు బుధవారం కోరారు. తడకు సమీపంలోని శ్రీసిటీ సెజ్‌ను శ్రీలంక డిప్యూటి హైకమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో ఆయన ముఖాముఖి చర్చలు జరిపారు. చెన్నైలోని శ్రీలంక డిప్యూటి హైకమిషనర్‌తో పాటు వచ్చిన బృందం శ్రీసిటీ మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణాన్ని నేరుగా పరిశీలించి ప్రశంసించారు. శ్రీలంకకు చెందిన ఎవర్టెన్ టి పరిశ్రమను సందర్శించారు. అక్కడి టీ ఉత్పత్తులు కార్మికుల పని తీరును స్వయంగా తెలుసుకున్నారు. మేకిన్ ఇండియా తరహాలో మేకిన్ శ్రీలంక అభివృద్ధికి తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా చెప్పారు. శ్రీలంకలో పెట్టుబడి అవకాశాలు, ఇతర ప్రయోజనాల గురించి వివరించారు. ఏళ్ల తరబడి భారత్‌తో తమకున్న బలమైన అనుబంధాన్ని ప్రస్తావిస్తూ ఇరు దేశాల వ్యాపార బంధం మరింత పటిష్టం చేసుకోవడానికి పరస్పర సహకారం ఎంతైనా అవసరమన్నారు. శ్రీలంకలో శ్రీసిటీ మోడల్ ఇండస్ట్రియల్ సిటీని ఏర్పాటు చేయాలంటూ శ్రీసిటీ ఎండీకి ఆయన ఆహ్వానం పలికారు. శ్రీసిటీ సందర్శనకు వచ్చినందుకు శ్రీలంక అధికారులకు రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపి దీనిని తామెంతో గౌరవప్రదంగా భావిస్తున్నామన్నారు. ఈ పర్యటన ఫలితంగా ఇరు దేశాల వ్యాపార సంబంధాలు మరింత పటిష్టమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటి హైకమిషనర్‌కు శ్రీసిటీ తరపున జ్ఞాపికను అందజేశారు.

# గణనాధుని దర్శించిన ట్రావెన్‌కోర్ రాజమాత



రాజమాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బాబు,చైర్మన్, ఇఒలు. చిత్రంలో గజల్ శ్రీనివాస్


**కాణిపాకం, మార్చి 1 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రం తిరువనంతపురం ట్రావెన్‌కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీబాయి బుధవారం రాత్రి సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవర సిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయాల జీర్ణోద్ధరణ, సనాతన ధర్మం విషయంపై విశేష కృషి చేసిన ట్రావెన్‌కోర్ రాజమాతను గురువారం తిరుపతిలో సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ ఆధ్వర్యంలో సనాతన ధర్మ భారతి పురస్కారంతో సత్కరించనున్నారు. ఈసందర్భంగా తిరుపతి విచ్చేసిన రాజమాత బుధవారం రాత్రి కాణిపాకం చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రాజమాతకు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబు ఆధ్వర్యంలో ఆలయ పాలకమండలి చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శనఏర్పాట్లుచేశారు. అనంతరం రాజమాత ఆలయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా రాజమాత గౌరీ లక్ష్మీబాయి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు వేద మండపంలో వేదాశీర్వచనం చేయగా ఎమ్మెల్యే బాబు, ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, సేవ్ టెంపుల్ సభ్యులు, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్, ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీనివాస్, కోదండపాణి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ఆలయానికి గజరాజుని అందించేందుకు కృషిచేస్తా: రాజమాత**

కాణిపాకం దేవస్థానంకు గజరాజుని అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తిరువనంతపురం ట్రావెన్ కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీబాయి హామీఇచ్చారు. ఆలయానికి గజరాజును అందించాలని ఆలయ దర్శనార్థం విచ్చేసిన రాజమాతకు ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఇఒ వెంకటేశులు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్‌బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరువనంతపురం పద్మనాభ స్వామి ఆలయానికి కూడా అస్సాం రాష్ట్రం నుండి గజరాజును తెప్పించినట్లు తెలిపారు. అలాగే కాణిపాకం ఆలయానికి కూడా గజరాజును అందించేందుకు అస్సాం ప్రభుత్వంకు లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాణిపాకం ఆలయాన్ని దర్శించుకుకోవడం తనకు ఎంతో సంతోషంగా, కరుణాత్మకంగా వుందన్నారు. ఈపురాతన ఆలయం ఎంతో శక్తిమంతంగా వుందన్నారు. తిరువనంతపురం పద్మనాభస్వామి ఆలయంలో వున్న భక్తి భావం ఇక్కడ కలుగుతోందన్నారు. ఆలయంలో చతుర్వేద పారాయణం నిర్వహిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీ హాస్టల్ ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారం

## మంత్రి మేరుగు నాగార్జున



**సచివాలయం, మార్చి1, ప్రభాతవార్త:** పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టళ్లలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న వేతన సమస్యను పరిష్కరించినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఇకపై వారి వేతనాలు సకాలంలో అందు కొనేలా ఔట్ సోర్సింగ్ కార్పోరేషన్(ఆప్కాస్)కు వారి సేవలను అనుసంధానం చేశామన్నారు. గతంలో ప్రైవేటు సంస్థల ద్వారా చెల్లించడం వల్ల ఆలస్య మైందన్నారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి ఆమోద ముద్ర వేశారన్నారు.

ప్రస్తుతం ఆప్కాస్‌కు అనుసంధానం చేసిన 411 మంది పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టల్ ఉద్యోగులలో 37 మంది శ్రీకాకుళం, 52 మంది విజయనగరం, 17 మంది విశాఖపట్నం, 120 మంది తూర్పు గోదావరి, 82 మంది కృష్ణా, 62 మందిని ప్రకాశం, 41 మందిని అనంతపురం జిల్లాకు చెందిన హాస్టళ్లలకు కేటాయిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్
5-10-193, 2వ అంతస్తు, "HACA భవన్", పబ్లిక్ గార్డెన్స్ ఎదుట, హైదరాబాద్- 500 004.
CIN:UO1407TG2015SGC097542
నెం.SSDC/QC05/ టిసోఅల్ ఆఫ్ నాన్-సీడ్/2022-23 సంక్షిప్త టెండరు ప్రకటన తేది:01.03.2023
TSSDCL, హైదరాబాద్ వారు బెంగాల్‌గ్రామ్ నాన్-సీడ్ స్టాకుల విక్రయానికి ఇ-టెండర్లు ఆహ్వానించుచున్నారు. సవివరమైన నియమ నిబంధనలతో కూడిన షెడ్యూల్ వెబ్‌సైటు https://tender.telangana.gov.in పై లభ్యంగా గలదు. ఇ-పోర్టల్ యొక్క సాంకేతిక హెల్ప్‌డెస్క్: 7337445545/6309339690, 7337445546/ 9912756216, సపోర్ట్ ఇ-మెయిల్ ఐడి: tseprocsupport@ vupadhi.com. విచారణ కోసం సంప్రదించండి TSSDCL:040-23236088/tssdcqualitycontrol@gmail.com.
DIPR.No.12933-PP/CL/Advt/1/2022-23 తేది: 01.03.2023 సం/-మేనేజింగ్ డైరెక్టర్, (డా.కే.కేశవులు)


వార్త

అర్హత లేనివారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# కల్తీకి 'కాపలా'దారులెవరు?

ధర్మాధర్మాలు తెలియవని కాదు, మొదటిది ఒంటబట్టడం లేదు, రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలకపెద్దలు అనుసరిస్తున్న తీరు. ప్రజా సంక్షేమమని పదేపదే చెప్పుకునే పెద్దలకు కల్తీవల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాలు, నష్టాలు గూర్చి తెలియంది కాదు. దేశవ్యాప్తంగా కల్తీ కారణంగానే కోట్లాది మంది రోగపీడితులవుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. మరికొందరు యేళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు వీడుస్తున్నారు. ఈ కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయ స్థితినుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అంతే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీ అదీ అనకుండా అంతా కల్తీమయంగా మారిపోతున్నది. రానురాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగర శివారులో పిల్లలు తినేచాక్లెట్లు, బిస్కెట్లేకాక కాలం చెల్లిన మందులు, సబ్బులు, షాంపోలు వంటివాటిని రీప్యాకింగ్ చేసి ఎక్స్‌పయిరీ డేట్‌లు మార్చి అమ్ముకుంటున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సాధారణంగా ఎక్స్‌పైరీ అయిన వస్తువులను ధ్వంసంచేయడానికి కంపెనీలకు ఒక ప్రక్రియ ఉంటుంది. కొన్ని సంస్థలు వాటిని చెత్తగా మార్చివేయడమో లేక దగ్ధం చేయడమో చేస్తాయి. ఇంకొన్ని పేరుమోసిన కంపెనీలు కాలంచెల్లిన వస్తువులను ధ్వంసం చేయడానికి ప్రత్యేకంగా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుంటాయి. ఇలా కాలంచెల్లిన వస్తువులను కొందరు దళారులు ధ్వంసం చేయకుండా దారిమళ్లించి ఈ నకిలీ వ్యాపారు లకు ఒక వ్యూహం ప్రకారం అందచేస్తున్నారు. నగర శివారులోని బోడుప్పల్‌లో ఒక భవనాన్ని అద్దెకు తీసుకొని రహస్యంగా ఈ నకిలీదందా గత రెండేళ్లుగా సాగిస్తున్నట్లు తెలిసింది. ఎక్స్‌పయిరీ అయిన వస్తువులను అవి ఏ దశలో ఉన్నా కొత్తగా రీప్యాకింగ్ చేసి తాజాగా ఎక్స్‌పయిరీ తేదీలతో లేబుల్స్ అంటించి మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. ఇలావీరు దాదాపు రెండువందలకు పైగా వస్తువులను ఈ నకిలీ వ్యాపారం ద్వారా మార్కెట్లో కి పంపినట్లు ప్రాథమిక దర్యాప్తును బట్టి తెలుస్తున్నది. ఈ కల్తీ,కాలం చెల్లిన తినుబండారాలు, మందుల ద్వారా ఎన్ని లక్షల మంది వ్యాధులబారిన పడ్డారో చెప్పలేం. పోలీసులకు సమాచారం అందడంతో మంగళవారం ఆకస్మికంగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే ఈ కల్తీని అరికట్టేందుకు నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపేణా ప్రజాధనాన్ని తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారో అర్థంకాదు. కల్తీ,నాసిరకం వస్తువులు ఇంత ప్రమాదకరంగా మారుతున్నా అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోయారేమోననిపిస్తున్నది. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. మరొకపక్క దీన్ని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. కల్తీ, నాసిరకాన్ని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, ఆ అధికారులు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీళ్లు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారేతప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మక, పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదేమీ లేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి, పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ తయారీ రహస్యమేమోకానీ అమ్మకాలు మాత్రం బహిరంగంగానే జరుగుతున్నాయి. ఇదెక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లో చివరకు కేంద్ర మంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం ఈ కల్తీ వ్యాపారం నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ప్రస్తుతం దొరికిన ముఠా కూడా హైదరాబాద్ నగర శివారులో బోడుప్పల్‌లో పట్టుబడడం గమనార్హం. ఇక నూనెల్లో జరుగుతున్న కల్తీ కోట్లాది మంది ఆరోగ్యాన్ని కాటువేస్తున్నది. పాలల్లో కల్తీ మానవ జీవనాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నది. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి పాలను తయారు చేసి అమ్ముతున్నారంటే పరిస్థితి ఏస్థాయి వరకు వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. చివరకు ప్రాణభిక్షపెట్టే మందులు అటూ ఇటూ అయినా ప్రాణాలను కబళిస్తాయని తెలిసి కూడా కాలం చెల్లిన వాటిని మార్కెట్లోకి పంపుతున్నారంటే ఏమనుకోవాలి? ఇవన్నీ పాలకులకు తెలియందికావు. కొందరు అవినీతి అధికారులే ఈకల్తీ సామ్రాజ్యానికి కాపలాదారులుగా వ్యవహరించడం దురదృష్టకరం.ఇప్పటికైనా పాలకులు కల్తీవిషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మనిషి మనుగడకే ప్రమాదకరంగా మారే అవకాశాలున్నాయి.



పేరుపోతే తిరిగి సంపాదించడం కష్టం జీవితానికి అత్యంత విలువైన ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే.

జె.హావెస్



మనకు నచ్చినవాళ్లు అన్నిట్లో మంచివాళ్లు అని, నచ్చనివాళ్లు దేనిలోనూ మంచివారు కాదని అనుకోవడమే సాధారణంగా అందరం చేసే పొరపాటు.

హాలిఫాక్స్

## ప్రజావాక్కు



### రైతులు సంతోషంగా లేరు!

రాష్ట్రంలోగతనాలుగేళ్లుగా కరవుమాట లేదంటూ ముఖ్యమంత్రి అదేదో తన గొప్పతనంగా చెప్పుకోవడం సిగ్గుచేటు. విస్తారంగా వర్షాలు కురిసినమాట యదార్థం.ఒక్క మనరాష్ట్రంలోనే కాదు, వర్షాలు దేశమంతా సమృద్ధిగా కురిశాయి. అయినా రాష్ట్రంలో రైతుల రుణభారం పెరిగింది. రైతుల ఆత్మహత్యలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గిట్టుబాటు ధరలు లేక రైతులు భూములు బీడు పెడుతున్నారు. పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే ఉండిపోయింది. ఉల్లి రైతులకు కన్నీరు మిగిలింది. పత్తి, మిర్చి వంటి పంటలు అధిక వర్షాలకు పూర్తిగాదెబ్బతిని దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. సాగునీటి వనరులు సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి.రాయలసీమ రైతులపరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వ్యవసాయ పంప్‌సెట్లకు విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలు ఎండిపోతున్న వార్తలు వస్తున్నాయి. అయినా ముఖ్యమంత్రి బడాయి కబుర్లు చెప్పడం సిగ్గుచేటు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నిర్లక్ష్య ధోరణి

మెడికో విద్యార్థి మరణం లక్షలాది గిరిజన కుటుంబాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉంది. మా పట్ల ఇంత వివక్ష ఎందుకు అని అశేష గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఆవేదన చెందుతున్న దురదృష్టకర పరిణామాలు ఇప్పుడు మనదేశంలో తలెత్తడం బాధాకరం. మన 21వ శతాబ్దంలో పయనిస్తూ అశేష శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నా, దళితులు, మైనార్టీలు, గిరిజనుల పట్ల వివక్షతా భావం నుండి బయటపడలేకపోవడం నిజంగా సిగ్గుచేటు. సీనియర్ వైద్య విద్యార్థి వేధింపులుభరించలేక మెడికోవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డ పరిస్థితులు, కన్నవారి మానసిక వేదన గురించి తెలుసుకొంటే హృదయం ద్రవిస్తోంది. తమబిడ్డను వేధిస్తున్నారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన వెంటనే కాలేజీ యాజమాన్యం సరైనరీతిలో స్పందించి ఉంటే ఇటువంటి దురదృష్టకర పరిస్థితి వచ్చేది కాదన్నది విస్పష్టం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగుల కాలనీలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు గృహ వసతి కోసం ప్రభుత్వ స్థలాలలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వికలాంగుల కోసం కాలనీలు ఏర్పాటు చేయాలి. వారికి ఆ కాలనీలలో తగిన వసతిసౌకర్యాలుకల్పించాలి. వికలాంగుల గృహవసతి కోసం తెలంగాణ ప్రభుత్వంకృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఆరిపోతున్న విద్యా దీపాలు

ఉజ్వల భవితకు బాటలు వేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాల్సిన విద్యాదీపాలు అర్థాంతరంగా ఆరిపోతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాల్సిన భావిపౌరుల బలవన్మరణాలకు పాల్పడుతూ కన్నవారి కలలను చిదిమేస్తుండడం ఆందోళన కలిగిస్తుంది.మానసికఒత్తిళ్లు,అభద్రతాభావం ఆత్మనూన్యత, వ్యసనాలు, తోటివిద్యార్థుల హేళనలతో కుంగిపోతూ క్షణికావేశానికి గురై విలువైన జీవితాలను తృణప్రాయంగా పోగొట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే ఒత్తిడిని తట్టుకునేలా తమ పిల్లలను తీర్చిదిద్దాలి. మార్కులు, ర్యాంకుల లక్ష్యాలను నిర్దేశించకూడదు. పాఠ్యప్రణాళికలో క్రీడలు, యోగ, సాంస్కృతిక కార్యక్రమాలు తప్పనిసరి చేయాలి. వీటి ద్వారా విద్యార్థులకు చదువులఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. విద్యాలయాలలో కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటుతో బలవన్మరణాలు నివారించవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విషసంస్కృతి

మానవ సమాజంలో అతిజుగుప్సాకరమైన,హేయమైన తెగులు ఒకటి ప్రవేశించింది. అది విషపూరితమైన కలుపు మొక్కలా మొలకెత్తింది.దానినుండి ఉత్పత్తి అయ్యే విషవాయువులు గగనతలం నుండి భూమిపైకి దూసుకురావడం దిగ్భ్రాంతికి కలుగచేస్తుంది. సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తోంది. తోటి స్త్రీ ప్రయాణికురాలిపై మదమెక్కినమగజాతికి చెందిన దుష్టులు, దుర్మార్గులు నీచాతినీచంగా మూత్రవిసర్జన చేయడం నైతికంగా సమాజం ఎంత భ్రష్టుపట్టిపోయిందో సూచించింది. ఆ నీచున్ని నేరగాళ్లను తక్షణం కఠినంగా శిక్షించకుడా ప్రభుత్వాలు తమ అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ అలసత్వాన్ని ప్రదర్శిస్తూ ఆ నేరాలు మద్యం మత్తులో జరిగినవేనంటూ చెప్పడం అత్యంత దురదృష్టకరం. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేకుంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లే అవుతుంది.

-బి.ఎన్. సత్యనారాయణ, హైదరాబాద్

### మనోహర్ వ్యాఖ్యలు సరికాదు!

ముఖ్యమంత్రి తాడేపల్లి నుంచి తెనాలికి హెలికాప్టర్‌లో ప్రయాణించడాన్ని జనసేననేత నాదెండ్ల మనోహర్ తప్పు పట్టడం సరికాదు. ఎందుకంటే రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. ముఖ్యమంత్రికి నడుం నొప్పివంటి ఆరోగ్య సమస్యలుఉండి ఉండవచ్చు.ఆపైన కాన్వాయికి కిరాయి వాహనాల సమస్య కూడా ఉంది. భద్రతా కారణాలు మరో సమస్య. దారి పొడవునా చెట్లన్నీ నరకాలన్నా పెద్దపని. ఈ కారణాలతో వారు హెలికాప్టర్‌లో ప్రయాణం చేయడమే ఉత్తమం.

-జి.ఆర్. కృష్ణ, ఏలూరు

# గ్రామీణ నిరుద్యోగాన్ని నివారించలేరా?

**గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరి గిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదా యక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధా నంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధ మైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.**

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి

భారతదేశంలో గ్రామీణ జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలు ఆచారా వ్యవహారాలు పూర్వకాలం నుండి ఆనవాయితీగా వస్తున్న విధానమే! భారతీయ గ్రామీణ జీవన విధానం స్వయం పోషక ఆర్థిక వ్యవస్థతో కూడుకున్న జీవన విధానంగా పేర్కొనబడిన విషయాన్ని ఒకసారి చరిత్ర పుటలు తిరిగేస్తే బట్టబయలు అవుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాలకు యేడాదికి వంద రోజుల పని కల్పించడం ద్వారా సామాజిక ఆహార భద్రతను పెంపొందించడం వంటి సమున్నత లక్ష్యాలతో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది. దీన్ని క్రమంగా నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఉపాధి హామీ పథకం కింద దేశంలో గత ఆరేళ్లుగా కూలీలకు యేటా సగటున 50 రోజుల కంటే తక్కువగా పని దక్కుతుంది. ఈ సమాచారాన్ని ఇటీవల పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వమే వెల్లడించింది. దీన్ని బట్టి దేశంలో ఈపథకం అమలు ఎలాఉందో అర్థం అవుతుంది.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అత్యంత ప్రభావిత పథకాల్లో ఒకటిగా ఉపాధి హామీకి లభించింది. క్రితం అమల్లోకి వచ్చిన ఈ పథకం ద్వారా యేటా దాదాపు 16 కోట్ల మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. పథకం పరిధి, విస్తరించడం వల్ల బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్లు ప్రతి సంవత్సరం వినిపిస్తున్నాయి. ఈ పథకం అమలు తర్వాత గ్రామీణ భారతంలో గణనీయమైన మార్పువచ్చింది. లబ్ధిదారుల్లో 90 శాతానికిపైగా షెడ్యూలు కులాలు,షెడ్యూల్ తెగలు, వెనుకబడిన వర్గాల వారున్నారు. అయితే గ్రామీణ పేదలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్రామీణ ప్రాంత వాసులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం 2022-23 వార్షిక బడ్జెట్లో పథకానికి రూ.73వేల కోట్లను కేటాయించింది. సవరించిన అంచనాల్లో అది 89 కోట్లకు దాటింది. అంతకుముందు బడ్జెట్లో రూ.73వేల కోట్లు ప్రకటించారు. ఈ సంవత్సరం వార్షిక బడ్జెట్లో నెరటితో పోలిస్తే నిధులను బారుగా తగ్గించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల సౌలభ్యం కోసం రూ.151 కోట్లతో ధాన్యం ఆరబోతకు కల్లాలను నిర్మించింది. దానికి కేంద్రం అనుమతించలేదు. ఈ నిధులను తెలంగాణ నుంచి రికవరీ చేయాలని నోటీసులు కూడా ఇచ్చింది. దానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. వాస్తవానికి ఉపాధి హామీ పథకం కింద తీర ప్రాంతాల్లో చేపలను ఆరబెట్టేందుకు కల్లాలు నిర్మాణాలు జరుగుతాయి. కేంద్రం వాటిని వ్యతిరేకించడం విమర్శలకు దారితీసింది. ఎన్డీయే ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత యూపిఏ సర్కారు అమలు పరిచిన పథకాల ప్రాధాన్యతను తగ్గిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో తనదైన ముద్రను చాటేందుకు మార్పులు, చేర్పులు చేపట్టే కొత్త కొత్త నిబంధనలు తెస్తున్నట్లు నిపుణులు విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ పథకం 100 రోజుల పనులను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ 2021-22లో సగటున 50 రోజులు, 2021లో 52 రోజులు మాత్రమే పని దక్కింది. దీన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. గ్రామీణ నిరుద్యోగం రేటు 9.6 శాతం కాగా పట్టణ ప్రాంత నిరుద్యోగం రేటు 7.7 శాతం, భారతదేశంలో నిరుద్యోగం రేటు ఎనిమిది శాతానికి చేరుకుంది. యేడేళ్ల కాలంలో యువత సగటు నిరుద్యోగం 42.6 శాతం. ప్రస్తుతం యువతలో నిరుద్యోగం రేటు 34 శాతం ఉన్నట్లు



సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ధృవీకరించింది. తను కూర్చున్న చోటనే తిండి దొరకాలని ఆలోచనతో ఆధునిక సమాజం ఉంది.అయితే కూర్చుని తింటే కొండలైనా కరిగిపోతాయి అన్నది సామెత కాదు అక్షరాల నిజం. ఎందుకంటే ఒకసారి భారతీయ జీవన విధానాన్ని ముఖ్యంగా గ్రామీణ ఆర్థికవ్యవస్థ కుప్పకూ పోవడానికి కారణం వెతుక్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సాంప్రదాయక జీవన వ్యవస్థ, స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుండి పారిశ్రామిక, ఆధునిక పనిముట్లు గ్రామీణ ప్రాంతాలకు చేరడం గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా నమ్ముకొని జీవనం సాగిస్తున్న కులవృత్తులు కనుమరుగైపోతున్నాయి. కాబట్టి గ్రామీణ యువత సాంప్రదాయక విధానాలను వీడి ఆధునిక జీవన విధానానికి అలవాటుపడడంతో ఉద్యోగఅవకాశాల కోసం వెతుకులాట మొదలయింది. భారతీయ జనభా 135 కోట్లకు చేరిందని ప్రభుత్వ లెక్కలు ధ్రువీకరిస్తున్నాయి. ఇందుకు అనుగుణంగా ప్రతి సంవత్సరం సాంప్రదాయక, సాంకేతిక, వైద్యవిద్యను అభ్యసించి డిగ్రీలు చేత్తో పట్టుకొని బయటకి వస్తున్న లక్షలాది నిరుద్యోగ యువతను ఉద్యోగాలవైపు మళ్లించడానికి ప్రభుత్వం వద్ద మంత్రదండం లేదని చెప్తుంది. నిరుద్యోగులకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వరంగ సంస్థలు,ప్రైవేట్‌రంగ సంస్థలు, కార్పొరేట్ సెక్టార్లో ఉద్యోగ అవకాశాల కోసం నిరుద్యోగ యువత ఎగబాకడం గమనించదగ్గ విషయం. చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా అడుగులు వేయకపోవడం గ్రామీణ నిరుద్యోగం, ఆర్థిక కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థనువిచ్ఛిన్నం చేసే విధంగా పెట్టుబడిదారీ పారిశ్రామిక విధానం ముందుకు వచ్చిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందనే చెప్పాలి.ఒక్కమాటల్లో చెప్పాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వ్యవసాయం రంగంతో ముడిపడి ఉంటుంది. వ్యవసాయంతో కుటీర పరిశ్రమలు, కులవృత్తులు, వారి జీవనాధారం ముడిపడి ఉంటుంది. అయితే గ్రామాలలో వ్యవసాయరంగం పూర్తిగా విచ్ఛిన్న మైపోయిందని చెప్పాలి. ఇందుకు ప్రధానమైన కారణం ఏమిటంటే పట్టణాలకు ఇరువైపుల ఉన్న భూములలో స్థిరాస్థి పెట్టుబడిదారులు వ్యవసాయ భూములను స్థిరాస్తి భూములుగా మార్చడం వల్ల లక్షలాది గ్రామీణ యువత ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్లాడుతున్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుద్యోగ యువతకు ఉపాధికల్పించే విధంగా తగుచర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా తగు ప్రణాళికలు రూపొందించడం లేదు.పెరుగుతున్న నిరుద్యోగం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా ఆలోచించకపోవడం దురదృష్టకరం.ఇప్పటికే చాలామంది యువకులు పట్టణాలలో రోజూ కూలికోసం అడ్డాల మీదకిపోయి పనికోసం ఎదురుచూస్తున్న విషయాన్ని ఒకసారి గమనించాలి. వీరందరూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన నిరుద్యోగులని స్పష్టమవుతుంది. 2019లో సంభవించిన కోవిడ్‌కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైంది.పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక్కసారిగా తమ పరిశ్రమలను, వాణిజ్య కార్యక్రమాలను మూసివేయడంతో కోట్లాది జనం నిరుద్యోగంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ఆదుకున్నరంగం ఏదైనా ఉన్నదంటే అది ఒక వ్యవసాయ రంగం మాత్రమేనని చెప్పడానికి అవకాశం ఉంది. కానీ వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేసే దిశగా ప్రభుత్వాలు ల్యాండ్ పూలింగ్ పేరిట వేలాదిఎకరాలను స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) భూములుగా మార్చడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుంది. అసలే దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం కుంటుపడుతుంది. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదు. గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరిగిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదాయక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధానంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధమైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ●

# విద్యుత్ కోతలతో రైతులకు కష్టాలు!

ఆళవందార్ వేణు మాధవ్

రానున్న నెలల్లో యూనిట్‌కు 50 రూపాయలకు విద్యుత్ అమ్ముకునే స్వతంత్రం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఇచ్చింది. దిగుమతి చేసుకున్న బొగ్గు, సహజవాయువు లేదా నాఫ్తా ఉపయోగించి విద్యుత్‌ఉత్పత్తి చేసే కంపెనీలు యూనిట్‌కు 50 రూపాయల వరకు విద్యుత్‌ను విక్రయించడానికి అనుమతించబడ్డాయి. గతేడాది మాదిరిగానే ఈ యేడాది కూడా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కరెంటు కష్టాలు తప్పడం లేదు. పంజాబ్‌లోని రైతులు తమ పొలాలకు నీరందచడానికి తమకు కావలసిన కరెంటు రావడం లేదని ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు.ఏప్రిల్ 2023 నాటికి విద్యుత్ అవసరాలు దాదాపు 200,000 మెగావాట్ల నుండి 230000 మెగావాట్లకు 15పెరుగుతాయని ప్రభుత్వ సొంత అంచనాలుచూపిస్తున్నాయి. వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోటు లేకుండా చూసేందుకు మార్చి 16 నుంచి జూన్ 15వరకు పూర్తి సామర్థ్యంతో నడపాలని విద్యుత్ మంత్రిత్వశాఖ ఇప్పటికే 15దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్లను కోరింది. ఈ ప్లాంట్లు చాలా తక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దిగుమతి చేసుకున్న బొగ్గు అధిక ధరకారణంగా ఉత్పత్తికి అధిక వ్యయం కారణమవుతుంది. ప్రభుత్వ యాజమాన్యంలోని పంపిణీ సంస్థలతో దీర్ఘకాలిక స్థిరధరల సరఫరా ఒప్పందాలను కుదుర్చుకున్నందున వారు పూర్తిసామర్థ్యంతో అమలు చేయడానికి నిరాకరించారు. గత యేడాది కరెంటు కొరత ఏర్పడినప్పుడు విద్యుత్‌ను ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్‌లో యూనిట్‌కు రూ.20 కొనుగోలు చేశారు.ఐఇఎక్స్ అనేది ప్రతిరోజూ శక్తిని విక్రయించే, కొనుగోలు చేసే వేదిక. సరఫరా, డిమాండ్ ఆధారంగా ధరలు నిర్ణయించబడతాయి. విద్యుత్ సంస్థల లాభదాయకతకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఇఐఎక్స్‌లో విక్రయించే గరిష్టధర విద్యుత్‌ను రూ.12గా నిర్ణయించవలసి వచ్చింది. ఇప్పుడు ధరల పరిమితిని రూ.50కి పెంచడం ద్వారా విద్యుత్ కొరతను పూర్తిగా ఉపయోగించుకోవడానికి, వినియోగదారునికి లాభదాయకుడిని దోపిడీ చేయడానికి ఈ విద్యుత్ కంపెనీలకు ప్రభుత్వం స్వేచ్ఛనిచ్చినట్లయింది. అలాగే విద్యుత్ మంత్రిత్వశాఖ కూడా ప్రభుత్వ యాజమాన్యంలోని అలాగే ప్రైవేట్ థర్మల్‌పవర్ ప్లాంట్‌లకు బొగ్గు కొరతను తీర్చడానికి దేశీయ బొగ్గుతో ఆరుశాతం చొప్పున కలపడానికి బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఆదేశించింది.ఇది ఇతర దేశాల్లో బొగ్గు గనులను కలిగి ఉన్న కార్పొరేట్ గ్రూపులకు మళ్లీ ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద బొగ్గు నిల్వలు భారత్‌లో ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తికి యేటా బొగ్గు కొరత ఎందుకు ఏర్పడాలి? దేశంలో అత్యధికంగా బొగ్గును రెండు ప్రభుత్వరంగ సంస్థలు కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ ఉత్పత్తి చేస్తున్నాయి. కొత్త బొగ్గు గనులను ఉత్పత్తి చేయడం, బొగ్గు ఉత్పత్తి చేయడంలో ఈ రెండు కంపెనీలకు గొప్ప అనుభవం ఉంది. వారిని ప్రోత్సహించి, వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి వనరులను అందించడానికి బదులుగా ప్రభుత్వాలు ప్రైవేట్ బొగ్గు గనుల అభివృద్ధి, ఉత్పత్తిపై దృష్టి సారించాయి. కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ రెండూ తమ బొగ్గు బ్లాకులను ప్రైవేట్ మైనింగ్ కోసం అప్పగించాలని, కొత్త బొగ్గు గనులను అభివృద్ధి చేయడం, దాని బొగ్గు ఉత్పత్తిని వేగంగా పెంపొందించడంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా ఎరువుల ఉత్పత్తి, పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో పెట్టుబడి పెట్టాలని కోల్ ఇండియాను కోరింది. గనుల నుంచి విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు రవాణా చేసే సామర్థ్యాన్ని కూడా రైల్వేలు పెంచుకోవాలి. రైల్వేల విషయంలో కూడా సరుకు రవాణాతోసహా వివిధ కార్యకలాపాలను ప్రైవేటీకరించే మార్గాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోంది. పెరిగిన విద్యుత్ రేట్ల ద్వారా ప్రైవేటీకరణ విధానం వల్ల దేశ ప్రజలు ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటున్నారు. ప్రైవేటీకరణ విధానాన్ని ప్రజలు వ్యతిరేకించకపోతే రాబోయే సంవత్సరాల్లో ఈ భారం మరింత పెరుగుతుంది. ●

# ఆంధ్రకు పెట్టుబడుల 'మార్గాలు' పుష్కలం

కైలసాని శివప్రసాద్

ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో మార్చి నెలలో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తూ ఉండడం గొప్ప పరిణామం. పర్యాటక రంగం, విద్య, వైద్య, పారిశ్రామిక, పెట్రోలియం, వ్యవసాయ, ఆహార తయారీ పునరుత్పాదక శక్తి, రక్షణ, అంతరిక్ష, లాజిస్టిక్, ఆటోమొబైల్ లాంటి పదమూడు రంగాలలో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా కోల్‌కత్తా, అహ్మదాబాద్, ముంబాయి, బెంగళూరు, త్రివేంద్రం, చెన్నై, హైదరాబాద్ నగరాలలో స్థానిక పెట్టుబడిదారులతో సదస్సులు నిర్వహించి రాష్ట్రంలో ఉన్న వనరులు, పెట్టుబడులు పెట్టిన వారికి కలిగే ప్రయోజనాలు వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం ఉండడం ఆంధ్రప్రదేశ్ పాలిట కల్పతరువుగా భావింపవచ్చు. దేశంలో ఉన్న మొత్తం తీర ప్రాంతంలో 12 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. పర్యాటక, పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తీరప్రాంతం అక్షయపాత్రగా పేర్కొనవచ్చు. విశాఖపట్నం లాంటి ప్రధాన ఓడరేవుతోపాటు రాష్ట్రంలో 10 ఓడరేవులు ఉండడం ఆంధ్రప్రదేశ్‌కు అదనపు బలం. అందులో అయిదు ఓడరేవులలో కార్యకలాపాలు జరుగుతుండగా అయిదు ఓడరేవులు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మాణ ప్రక్రియ కొనసాగుతుండడం గమనార్హం. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాలు ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయాలుగా గుర్తింపు పొందాయి. చెన్నై, హైదరాబాద్ విమానాశ్రయాలకు దీటుగా వీటిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం విశేషం. 26 జిల్లాలోని ప్రతి జిల్లా కేంద్రంలో విమానాశ్రయం నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించారు. పలు జిల్లాల్లో ఇప్పటికే విమానాశ్రయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి ప్రకటన ప్రకారం ఇతర జిల్లాల్లో కూడా విమానాశ్రయాలు నిర్మించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రంలో 650 రైల్వేస్టేషన్లు ఉన్నాయి. దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణించే వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అయిదవ స్థానంలో ఉంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను కలుపుతూ రాష్ట్రంలో సుమారు 6600 కిలోమీటర్లతో 38 జాతీయ రహదారులు నిర్మించి ఉండడం గొప్ప పరిణామం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన బెరైటీస్, ఆజబెస్టాస్, గ్రానైట్ లాంటి అనేక రకాల భూగర్భ ఖనిజ నిక్షేపాలకు,అనేక రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రసిద్ధి చెందింది. ఇవన్నీ అనేక దశాబ్దాలుగా దేశీయంగా,అంతర్జాతీయంగా ఎగుమతి



చేయబడుతున్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మిక, పర్యాటక రంగాలకు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి అనేక సానుకూల అంశాలతోపాటు సమర్థవంతమైన, యువ ముఖ్యమంత్రి స్నేహపూర్వక నాయకత్వం కూడా పెట్టుబడిదారులకు అందివచ్చే అవకాశంగా పేర్కొనవచ్చు. ఈ విషయాన్ని అసోసియేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సుమంత్ సిన్హా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిడిపి 50 బిలియన్ డాలర్లకుపైగా దేశంలో 8వ స్థానంలోఉంది. గత మూడుసంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం మొదటిస్థానం ఆక్రమించడం విశేషం. లైఫ్‌సైన్స్, ఎన్సోబుల్ ఎనర్జీ రంగాలలో కూడా రాష్ట్రం ముందంజలో ఉంది. కరోనా కల్లోలపు కష్టాలను అధిగమించి రాష్ట్రం పారిశ్రామిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు సంబంధిత అధికారుల గణాంకాలు సుస్పష్టం చేస్తున్నాయి. సంబంధిత అధికారుల గణాంకాల ప్రకారం కేవలం ఈ తొమ్మిది నెలల కాలంలోనే 47,491 కోట్ల రూపాయలతో 96 మెగా పరిశ్రమలు, 29వేల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించగా వాటి ద్వారా రెండు లక్షల యాభైవేల మంది ఉపాధి పొందారు. అదేవిధంగా లక్షాడెబ్బై ఒక్కవేల కోట్ల పెట్టుబడులతో 61 మెగా పరిశ్రమలు నిర్మాణదశలో ఉన్నాయి. అవి పూర్తి అయితే సుమారు లక్షా అరవై వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. 1300 కోట్ల రూపాయల పెట్టుబడులతో అయిదు పరిశ్రమలు నిర్మాణాలు పూర్తి అయి ఉత్పత్తి దశలో ఉన్నాయి. దేశంలో ఉక్కు పరిశ్రమలలో ఖ్యాతి గడించిన జిందాల్ గ్రూపు 8800 కోట్ల రూపాయల పెట్టుబడితో రెండు విడతలలో నిర్మించనున్న ఉక్కుపరిశ్రమతో 25వేల మందికిపైగా ఉపాధి లభించే అవకాశంఉంది. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అనేకఅంశాలు రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు విశాఖపట్నం నుంచి చెన్నై వరకు సుమారు 800 కిలోమీటర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని విభజనచట్టంలోని సెక్షన్ 93ప్రకారం 13వ షెడ్యూల్‌లో సుస్పష్టంగా పొందుపరిచారు. అందులోనే స్టీల్ ఆథారిటీ ఇండియా లిమిటెడ్ ద్వారా కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొనబడింది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరాన్ని తామే నిర్మిస్తామని, ప్రత్యేక హోదా స్థానంలో ప్యాకేజీ ఇవ్వండని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇదే ఆంధ్రప్రదేశ్ పాలిట శాపమై కూర్చొంది. చంద్రబాబు నాయుడు ఇచ్చిన చనువుతో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన అంశాలను కేంద్రప్రభుత్వం అటకెక్కించడం దురదృష్టకరం. పాలకులు తీసుకునే తప్పుడు, స్వార్థపూరిత నిర్ణయాలకు ప్రజలను బలిపశువులను చేయడం కేంద్రప్రభుత్వానికి భావ్యంకాదు. కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుప తలపెట్టిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు 2023 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన సంపూర్ణ సహకారం అందించి విభజన చట్టం ప్రకారం రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై అధికంగా ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నాడు పడిగాపులు.. నేడు ఇంటి వద్దకే

## తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్

**తుళ్లూరు, మార్చి1, ప్రభాతవార్త:**
గత టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ల కోసం కార్యాలయాల వద్ద లబ్ధిదారులు పడిగాపులు కాసేవారని, ప్రస్తుతం జగనన్న ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వలంటీర్ వ్యవస్థ ద్వారా గుమ్మం వద్దకే పింఛన్లు అందిస్తూ అవ్వతాతాలకు అండగా నిలుస్తున్నారని తాడికొండ నియోజకవర్గ



వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. బుధవారం తుళ్లూరు మండల పరిధిలోని బోరుపాలెం గ్రామంలో ఉదయాన్నే పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి కత్తెర సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి కత్తెర సురేష్ కుమార్ పింఛన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాల వైపు యావత్ భారతదేశం చూస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ అందించాలంటే జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వచ్చేదని, అది కూడా ఆ పార్టీ మద్దతుదారులకే అందేదన్నారు. నేడు అర్హులందరికీ పింఛన్లు మంజూరుకావడంతో పాటు ఒకటో తేదీ తెల్లవారుజామునే వలంటీర్లు తలుపుతట్టి అందిస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీకి ధైర్యం ఉంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రద్దు చేస్తానని ప్రకటించి ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ప్రజలందరూ సీఎం జగన్ అందిస్తున్న పథకాలతో సంతృప్తితో ఉన్నారని.. విద్య, వైద్యం, వ్యవసాయం, అన్ని రకాల వర్గాల వారు వైఎస్సార్ సీపీ మరో సారి అధికారంలోకి రావాలని కోరుకుంటూన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలోకం సురేష్, బెజ్జం రాంబాబు, కొప్పుల శేషగిరిరావు, తురకా శ్రీను, కొమ్మినేని దత్తు, తోకల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా ఉన్న రహదారికి మరమ్మత్తులు

**తుళ్లూరు, మార్చి1, ప్రభాతవార్త:**
తుళ్లూరు మండల పరిధిలోని పెదపరిమి-నీరుకొండ రహదారి అధ్వాన్నంగా ఉండడంతో స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకొచ్చి సదరు రహదారిని మరమ్మత్తులు చేస్తుంది. గత ఐదు రోజులుగా నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్శిటీ వద్ద నుంచి పెదపరిమి వరకు సుమారు 7 కి.మీ మేర మర్మమ్మత్తులు చేస్తున్నట్టు మద్దుకూరి ఫౌండేషన్ ఛైర్మన్ మద్దుకూరి అశోక్ తెలిపారు. రహదారి ప్రమాదకరంగా ఉండడంతో విద్యార్థులు, రైతులు, స్థానికులు పలు ప్రమాదాలకు గురైన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. అయితే ప్రభుత్వానికి రహదారులను నిర్మించాలనే ఉద్దేశం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు సహకరించే పరిస్థితులు లేకపోవడంతో మద్దుకూరి ఫౌండేషన్ ఎస్ఆర్ఎం యూనివర్శిటీ సహకారంతో ముందుకు వచ్చిందన్నారు. రహదారిని మరమ్మత్తులు చేయడంతో పాటు రహదారికి ఇరువైపులా ఉన్న కంప మొక్కలు తొలగిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ఉండడానికి ముళ్లకంపలను తొలగించి.. రహదారులపై ఉన్న గుంతలను పూడ్చివేసి, రహదారులను బాగు చేసుకున్నట్టు తెలిపారు.

# మనీష్ సిసోడియా అరెస్టు...కక్ష సాధింపు చర్యే

**గుంటూరు కల్చరల్, మార్చి 1,ప్రభాతవార్త :**
ప్రతిపక్ష పార్టీలను ప్రత్యర్థులుగా,శత్రువులుగానే చూసే సంస్కృతి గతంలో ఉన్నా..అది ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ హయాంలో పరాకాష్టకు చేరిందని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.అవినీతి వ్యతిరేక పోరాటంలో అన్నా హజారే,కేజ్రీవాల్ తో పాటు సిసోడియా ప్రముఖ పాత్ర వహించారని నిజాయితీ పరుడని పేరుపొందిన సిసోడియాను మద్యం కుంభకోణం పేరుతో అరెస్టు చేయడం కక్షసాధింపు చర్యేనని అవగాహన సంస్థ ఖండిస్తుంది.సిసోడియా విద్యాశాఖమంత్రిగా మంచి పాలనాదక్షుడిగా పేరు తెచ్చుకున్నారని,జర్నలిస్టుగా పనిచేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన సిసోడియా ఆమ్ ఆద్మీ పార్టీని అప్రతిష్టపాలు చేయడానికే సిసోడియాను అరెస్టు చేశారని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.ఈ ఐదేళ్ళలో 121మంది ప్రముఖ రాజకీయ నేతలపై ఈడి దర్యాప్తు చేస్తే వారిలో 115మంది ప్రతిపక్షాల వారేనని ఇలాంటి చర్యలతో సిబిఐ, ఈడి లాంటి రాజ్యాంగవ్యవస్థలు తమ స్వాతంత్ర్యాన్ని కోల్పోయాలమని సామాన్య ప్రజలకు కూడా అర్థమవుతుందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.

# అంగరంగ వైభవంగా 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**గుంటూరు కల్చరల్, మార్చి 1,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని గుంటూరు తిరుపతిగా పేరుగాంచిన కంచి కామకోటి పీఠ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుభకృత్ నామసంవత్సరం 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పాలకమండలి అధ్యక్షు చిట్టిపోతు మస్తానయ్య ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన గోపుర దివ్య కలశ ప్రతిష్టామహోత్సవం,ద్వారపాలక,గరుడాళ్వార్,అంజనేయ శిలా విగ్రహ ప్రతిష్ట జరుగుతాయని తెలిపారు.బ్రహ్మోత్సవ ఉపన్యాస కార్యక్రమాల్లో అనేకమంది పీఠాధిపతులు ,పండితులు,వ్యాపారవేత్తలు,అధికారులు,రాజకీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు.ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం శేషవాహనసేవ,శనివారం హనుమత్ వాహనసేవ,ఆదివారం గజవాహనసేవ ఊరేగింపులు విశేషంగా జరుగుతాయన్నారు.కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం పద్మావతి కళావేదికపై పారాయణం,తాళం భజనలుచ,భారతీ ధార్మిక విజ్ఞానపరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతుల నిర్వహణలో సోమవారం సువాసిని పూజ,చండీహోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పూజా కార్యక్రమాలను అగ్నిహోత్రం శోభనాచల లక్ష్మీనరసింహాచార్యులు వారి ప్రధాన అర్చకత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విశేష అన్నసమారాధనలో సుమారు 15000మంది పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు.సమావేశంలో ఆలయ పాలకవర్గం ఉపాధ్యక్షులు లంకా విజయబాబు,సంయుక్త కార్యదర్శులు ఊటుకూరి నాగేశ్వరరావు,పుట్టగుంట ప్రభాకరరావు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటర్లో బాలామృతం కార్యక్రమం

**పెదనందిపాడు, మార్చి 1,ప్రభాతవార్త :**
పోషణ వేడుకల్లో బాగంగా పెదనందిపాడు గ్రామంలో బుధవారం బిసి-3 సెంటర్‌నందు ఏడునెలల వచ్చిన బాలికలకు అన్న ప్రసన్న కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ



సూపర్‌వైజర్ భారతీదేవి.పిల్లలకు 6 నెలలు నిండిన దగ్గరనుండి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం తినిపించే విధానం గురించి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు,మహిళా పోలీస్ బిందుమాధవి,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ ఎక్స్‌పో


**గుంటూరు, మార్చి 1,ప్రభాతవార్త :** మెడ్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బి2బి మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ అయిన మెడికాల్ మార్చి 17నుంచి 19వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరుగుతుందని సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి తెలిపారు.ఈ మెడికల్ 32వ ఎడిషన్ సర్జికల్ కాటన్ నుండి అధునాతన ఇమేజింగ్ పరికరాలు,శస్త్రచికిత్స ఉపకరణాల వరకు ఆస్పత్రిలో అన్ని అవసరాలపై దృష్టి పెడుతుంది.మెడికాల్ వారు పోస్టాపర్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయిన్ స్మార్ట్ కూడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.మెడీకాల్ అన్ని పరికరాల తయారీదారులను ఒకే చోటుకి చేరుస్తుందని మెడీకాల్ వ్యవస్థాపకులు,సీఈఓ ఎస్ మణివణ్ణన్ అన్నారు.

# గుంటూరు వార్త

# హత్యకేసులో మైనర్లే నిందితులు

## --సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో కేసు ఛేదింపు

**గుంటూరు,ప్రభాతవార్త ప్రతినిధి:**
గుంటూరు నగరంలోని అరండల్‌పేట 10వ లైన్ రెండో అడ్డరోడ్డు,అమరావతి రోడ్డులోని ద్విచక్రవాహన షోరూమ్ బయట జరిగిన జంట హత్యలు నగరవాసులను భయభ్రాంతులకు గురిచేసిన విషయం విధితమే..సంఘటన జరిగిన 12గంటల వ్యవధిలోని పోలీసు యంత్రాంగం హత్యలకు పాల్పడిన ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకుంది.ఈ సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ విలేకరుల సమావేశంలో ఆయా వివరాలను వెల్లడించారు.సంచలనం సృష్టించిన సెక్యూరిటీ సిబ్బంది జంట హత్యల కేసుని పోలీసులు గంటల వ్యవధిలోనే చేధించారు.హత్యలతోపాటు పలు దుకాణాలను ధ్వంసం చేసి పోలీసులకు సవాల్ విసరడంతో ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ కేసుల్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రత్యేక బలగాలను రంగంలోనికి దింపారు.ఈ క్రమంలోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని



ఉపయోగించి నిందితులను గుర్తించారు.హత్య,దోపిడీ కేసుల్లో పాల్గొంది ఇద్దరు మైనర్లేనని,వారిపై గతంలో షట్టర్లు పగలకొట్టిన కేసులున్నట్లు తెలిపారు.ఈ క్రమంలోనే వారు దొంగతనాలకు వెళ్ళి సెక్యూరిటీ సిబ్బందిని చంపేసినట్లు చెప్పారు.నిందితులను అదుపులోనికి తీసుకొని హత్యకు ఉపయోగించిన గడ్డపలుగుతో పాటు హెల్మెట్,చోరీ చేసిన సెల్‌ఫోన్లు,ల్యాప్‌టాప్ లను స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ తెలిపారు.కేవలం దొంగతనాలకు అలవాటు పడి దొంగతనం చేసి డబ్బులు దోచుకోవాలనే ఆలోచనతో తప్ప హత్యలు చేయాలనే ఉద్దేశ్యంతో పనిచేయలేదని గతంలో వీరు చిన్న చిన్న బడ్డీషాపులు మెడికల్ షాపులు దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.పోలీస్ శాఖలోని అన్ని విభాగాలను సమన్వయపరచుకొని సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి



సంఘటన జరిగిన 12గంటల్లోనే ముద్దాయిని అరెస్టు చేయడం సంచలనాత్మక సంఘటనగా ఎస్పీ తెలిపారు.ఈ సంఘటనలో నిందితులు ఉపయోగించిన ఇనుపరాడ్డు,లాప్‌టాప్,ఆక్టివా హోండా బైక్,నగదు,నిందితుని దుస్తులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు.అతి తక్కువ సమయంలోనే కేసు చేధించిన పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సంఘటన దృష్ట్యా గుంటూరు నగరంలో రాత్రి వేళల్లో గస్తీ పకడ్బందీగా ఏర్పాటుచేస్తామని ఎస్పీ పేర్కొన్నారు.ప్రజల్లో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు సమాజంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.

# కుల నిర్మూలనకు బుద్దిజం నాంది

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 1,ప్రభాతవార్త :**
దేశంలో కుల నిర్మూలనకు బుద్ధిజం నాంది పలికిందని ద్రవిడియన్ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య కె.ఎస్.చలం అన్నారు.బుద్ధ అండ్ యాంటీ క్యాస్ట్ భక్తి సెయింట్స్ అనే అంశంపై విశ్వవిద్యాలయంలోని బుద్ధిజం విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది.ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 60కోట్లమంది బుద్ధుడిని అనుసరిచే వారున్నారని పేర్కొన్నారు.క్రీస్తు కంటే ముందే బుద్ధుడు గొప్పవ్యక్తి అయినప్పటికీ అతని పేరు మీద శకం లేకపోవడం ఆశ్చర్యం వ్యక్తంచేశారు.మనదేశంలో బుద్ధిజం మనుగడలో లేకపోవడం సమంజసం కాదని తెలిపారు.బుద్ధిజం నుండి అనేక సూత్రాలను అనుసరించి కుల నిర్మూలన కార్యక్రమాలు జరిగాయని గొప్ప బుద్ధుని అనుచరులు నడచిన,ఆనవాళ్ళు కలిగిన నేల గుంటూరు జిల్లా అని కొనియాడారు ద్రవిధ సంస్కృతి భారతదేశంలోనే కాకుండా బయట కూడా ఉందని తెలియజేశారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ బుద్ధుని బోధనలు ఆచరణీయమని సమాజంలో కుల వివక్షతను నిర్మూలించే క్రమంలో చక్కని ప్రయోజనకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సదస్సు డైరెక్టర్ ఆచార్య సీహెచ్ స్వరూపారాణి సదస్సుకు అధ్యక్షత వహించారు.ప్రస్తుత సమాజంలో జరుగుతున్న కుల భావనప్రాతిపదికను తెలియజేసి సదస్సు ఉద్దేశాలను వివరించారు.సదస్సులో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గంగాధరరావు,పీజీ పరీక్షల కో-ఆర్డినేటర్ ఉదయ్‌కుమార్,దూరవిద్య కేంద్రం పూర్వ డైరెక్టర్ ఆచార్య రామ్‌కుమార్ రత్నం,విభాగ అధ్యాపకులు,పరిశోధకులు పాల్గొన్నారు.

# నేటినుండి 46వ హోసన్నా మినిస్ట్రీస్ గుడారాల పండుగలు

**గుంటూరు విద్య, మార్చి 1,ప్రభాతవార్త :** బ్రదర్ ఏసన్న స్థాపించిన హోసన్నా మినిస్ట్రీస్ 46వ గుడారాల పండుగలు 2వ తేదినుండి మార్చి 5వ తేది వరకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహకులు బ్రదర్ అనిల్‌కుమార్ తెలిపారు.ఈ గుడారాల పండుగల్లో దైవ సేవకులు పాస్టర్ అబ్రహం,పాస్టర్ జాన్ వెస్లీ,కొంతమంది దైవసేవకులు దైవ వర్తమానాన్ని అందిస్తారని 46వ గుడారాల పండుగ సందర్భంగా హోసన్నా మినిస్ట్రీస్ ఏర్పాటుచేసిన ప్రత్యేక పాటల సిడిని కూడా ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ గుడారాల పండుగలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి అదేవిధంగా విదేశాల నుండి కూడా సుమారు 10లక్షల మంది భక్తులు హాజరవుతారని తెలిపారు.గుడారాల పండుగలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు.ముఖ్యంగా ఉచిత భోజన వసతి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.రాత్రి విశాల ప్రాంగణంలో పగలు జరిగే ప్రత్యేక ప్రార్థనల కోసం భక్తులకు ఎండా వేడి తగలకుండా చలువ పందిళ్ళు ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు.ఈ గుడారాల ప్రార్థనలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసి,పోలీస్,రైల్వే మెడికల్ తదితర ప్రభుత్వశాఖ అధికారులు సమన్వయంతో తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం జరిగే ప్రత్యేక ప్రార్థనలతో 46వ గుడారాల పండుగల ముగింపు జరుగుతుందని తెలిపారు.

# శోభాయమానంగా ధాన్యలక్ష్మీ నారాయణుల కళ్యాణం

**గుంటూరు కల్చరల్, మార్చి 1,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి గురువారం వరకు నిర్వహిస్తున్న క్రమంలో మంగళవారం ఉదయం ఆలయ ప్రధానాచార్యులు మర్రిపాటి ప్రసాద్ బృందం ఆధ్వర్యంలో శ్రీచక్రాభిషేకాలు,నిత్యపూజలు అనంతరం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ ధాన్యలక్ష్మీ నారాయణుల కళ్యాణం జరిగింది.కల్యాణంలో తొలుత గణపతి పూజ,పుణ్యాహవాచనం, కలశస్థపన,రక్షాధారణ,నవగ్రహారాధన,ప్రవర,సుముహూర్తం,మాంగల్య పూజ వంటి అనేక కార్యక్రమాల్లో



పాల్గొన్న దంపతులచే ఆచార్యులు మంత్రార్థాలను వివరిస్తూ కనుల పండువగా కళ్యాణాన్ని నిర్వహించారు. మహాహారతి,మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు,పేదలకు అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా మర్రిపాటి మాట్లాడుతూ ప్రతిరోజు కళ్యాణ అమ్మవార్లకు కుంకుమపూజ సువాసినులచే నిర్వహిస్తున్నామన్నారు.అమ్మవార్ల కళ్యాణంలో భాగంగా గురువారం ఉదయం ధైర్యలక్ష్మీ నారాయణుల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతిరోజు రాత్రి 8గంటలకు ప్రత్యేకంగా విశేష నక్షత్ర హారతి ఉంటుందని,భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి,స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామనా న్నరు.

# నేడు జిల్లా అథ్లెటిక్ పోటీలు

**గుంటూరు స్పోర్ట్స్, మార్చి 1,ప్రభాతవార్త :** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో మార్చి 2న బి.ఆర్.స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు అండర్-12,14,16,18,20మరియు మెన్ అండ్ ఉమెన్స్ కేటగిరిల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తిగల క్రీడాకారులు మార్చి 2వ తేది ఉదయం 9గంటల్లోపు బి.ఆర్.స్టేడియంలో రిపోర్టు చేయాలని ఆయన కోరారు.ఈ పోటీలు 100మీటర్లు,లాంగ్‌జంప్,షాట్‌పుట్,400,800మీటర్ల పరుగులో పోటీలు జరుగుతాయని తెలిపారు.

# 9 నుంచి ఎఫ్ఏ 4పరీక్షలు

**గుంటూరు విద్య, మార్చి 1,ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఉత్వర్వుల ప్రకారం ఈనెల 9నుండి ఎఫ్ఏ 4 పరీక్షను జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ తెలిపారు.ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థులకు ఈనెల 9,10,11తేదీల్లో ప్రతిరోజు రెండు విడతలగా ఉదయం మరియు మధ్యాహ్నం పరీక్షలు నిర్వహించాలని, 6నుంచి 9వరకు తరగతులకు గాను ఈనెల 9వ తేది నుండి 15వ తేది వరకు ఎఫ్ఏ4 పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలు వివిధ సబ్జెక్టుల వారీగా 9వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించనున్నట్లు గుంటూరు జిల్లా డీఈవో తెలియజేశారు.ఈ పరీక్షలను జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో తప్పక నిర్వహించాలని తెలియజేశారు.

## గుంటూరులో బరితెగించిన దోపిడీ దొంగలు

# ఇద్దరు వాచ్‌మెన్ల దారుణహత్య

**గుంటూరు విద్య, మార్చి 1,ప్రభాతవార్త :**
గుంటూరు నగరంలో దోపడి దొంగలు భీభత్సం సృష్టించారు.ఇద్దరు వాచ్‌మెన్లను హతమార్చిన దుండగులు పలు దుకాణాల్లో చోరికీ పాల్పడ్డారు.వేర్వేరుచోట్ల జరిగిన ఈ ఘటనలు నగరవాసులను ఉలిక్కిపడేలా చేశాయి.నిత్యం రద్దీగా ఉండే అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో వెంకటేశ్వర్లు అనే వాచ్‌మెన్ హత్యకు గురయ్యాడు.మరోవైపు అమరావతిరోడ్డులోని ఓ ద్విచక్రవాహన షోరూమ్ వద్ద కృపానిధి అనే వాచ్‌మెన్ సైతం ఇదే విధంగా హత్యకు గురయ్యాడు.రెండు హత్యలకు సారూప్యత కనిపిస్తుంది.పొట్టకూటికోసం విధులు





నిర్వహించే వాచ్‌మెన్లపై దుండగులు దాడి చేయడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.అరండల్‌పేట ప్రాంతంతోపాటు పాతగుంటూరులోని కొన్ని దుకాణాల్లో ఇదే ముఠా చోరీకి పాల్పడింది.గుంటూరు రేంజ్ డిఐజి త్రివిక్రమ్ వర్మ,ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు.హత్యలు,దోపిడి ఘటనలు నగరంలోని పాతనేరస్తుల పనేనని పోలీసులు అనుమానిస్తున్నారు.మద్యం మత్తులో పాతనేరస్థులు దారుణాలకు తెగబడినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చిన పోలీసులు కొందరు అనుమానితులను అదుపులోనికి తీసుకున్నట్లు తెలుస్తుంది.మరో వైపు దోపిడీ దొంగలు బరితెగించి హత్యలకు తెగబడటంతో నగర వాసులు ఆందోళనకు గురవుతున్నారు.ఉన్నతాధికారులు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు.డాగ్ స్క్వాడ్,క్లూస్‌టీమ్ సాయంతో ఆధారాలను సేకరించారు.అర్థరాత్రి 2.30నుండి 3గంటల మధ్య సమయంలో హత్యలు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# పైడి రాజ్‌కుమార్‌కు అంబేడ్కర్ ఛైర్‌లో డాక్టరేట్ ప్రధానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 1,ప్రభాతవార్త :** వర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్‌లో పైడి రాజ్‌కుమార్‌కు పిహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి తెలిపారు.ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేశారు.రాజ్‌కుమార్ "గుంటూరు జిల్లాలో షెడ్యూల్ తెగల ఆరోగ్యస్థితిపై అధ్యాయనం" అనే అంశంపై పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారు.అంబేడ్కర్ చైర్‌లో గైడ్‌గా ఉన్న ప్రొఫెసర్ వి.వేంకటేశ్వర్లు పరిశోధన పర్యవేక్షణలో ఈ అధ్యాయనం చేశారు.ఈ సందర్భంగా డాక్టరేట్ డిగ్రీని యూనివర్సిటీ ప్రధానం చేసినట్లు కిరణ్మయి తెలిపారు.రాజ్‌కుమార్‌కు అంబేడ్కర్ చైర్ విభాగాధిపతి ప్రొఫెసర్ అశోక్‌కుమార్,ఇతర అధ్యాపకులు,పరిశోధకులు



# యువతకు మరింత సాధికారిత

**గుంటూరు విద్య, మార్చి 1,ప్రభాతవార్త :**
అత్యంత అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణను సూచిస్తుందని ఈ సందర్భంగా రియల్‌మీ ఇండియా వీపి,ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్,సీఈవో మాధవ్ షేత్ మాట్లాడుతూ లీప్-ఫార్వర్డ్ టెక్నాలజీ డిజైన్ ద్వారా యువతకు సాధికారత కల్పించాలనే ఉద్దేశ్యంతో రియల్‌మీ స్థాపించబడిందన్నారు.ఈ డేర్ టు లీప్ స్పిరిట్‌తో రియల్‌మీ పరిశ్రమలో ఐదో సంవత్సరం లోకి అడుగుపెట్టిందన్నారు.కొత్త పరిశ్రమ ప్రమాణాల ను సెట్ చేయాలనే లక్ష్యంతో ఉందన్నారు.దాని శక్తివంతమైన ఫీచర్లు అధ్భుతమైన డిజైన్‌తో, రియల్‌మీ జీటి3 పరిశ్రమ లో కొత్త బెంచ్ మార్కును సెట్ చేస్తుం దన్నారు.యువత కోసం అత్యాధునిక సాంకేతికతలు,పురోగతి ఆవిష్కరణల ద్వారా మా మార్కెట్ స్థానాన్ని మెరుగుపరచుకోవడంలో రియల్‌మీ అంకితభావాన్ని ఇది చూపిస్తుందని తెలిపారు.


**శ్రీ భావనారాయణ స్వామి వారి దేవస్థానం, పొన్నూరు,గుంటూరు జిల్లా -522124.**

ఆర్.సి.నెం.03/2023 సీల్డు టెండరు ప్రకటన తేది :01.03.2023

పై దేవాలయమునకు అవసరమైన సరుకులను, 1 సంవత్సర కాలమునకు అనగా ది. 01-04-2023నుండి ది.31-03-2024 వరకు సప్లయి చేయుటకు గాను ప్రభుత్వ రంగ సంస్థలు, హెూల్‌సేల్ వర్తకులు, సూపర్ బజార్‌ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సీల్డు టెండర్లు దాఖలు చేయువారు దేవాలయ కార్యాలయం వద్ద ది.14-03-2023 సాయంత్రం గం.4.00లలోపు రూ.1000/-లు చెల్లించి, టెండరు షెడ్యూలు కొనుగోలు చేసి రూ.30,000/-లు దరావత్తు డిడిని జతచేసి ది.15.03.2023 ఉదయం గం.11.00లలోపు టెండరు బాక్సు యందు దాఖలు చేయవలెను. అదే రోజు మధ్యాహ్నం గం.12-00లకు టెండర్లు తెరవబడును. ఇతర షరతులు మరియు వివరములకు దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.

సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి, సెల్: 9491000730

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER NOTICE**

E-Tender are invited for "PIECE RATE WORKS OF DIFFERENT OPERATION OF PROCESSING AND PACKING OF SEEDS AT AREA OFFICES UNDER REGIONAL OFFICE, SECUNDERABAD" The Bid may be Seen & downloaded from NSC portal / website https://indiaseeds.enivida.com and www.indiaseeds.com The last date for submission of Bids is 23.03.2023 at 02.00 P.M. and will be opened on same day at 02.30 P.M. The detailed terms and conditions can be seen from tender schedule / website. Any changes will be placed only on NSC web-site.

F. No. Eng 11(01)/Rate Contract
NSC-HYD/2023-24
DATED: 01.03.2023

(A BRITTO)
REGIONAL MANAGER

## కొల్లిపరలో కన్నుల పండువగా స్వామి వారి రధోత్సవం

**కొల్లిపర, మార్చి 1 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా బుధవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు. ఉదయం 7 గంటలకు స్వామి వార్లకు నిత్యహోమము, బలిహరణ వంటి కార్యక్రమాలు



కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని హనుమంత వాహనంపై ఎక్కించి గ్రామోత్సవం ఘనంగా జరిగింది. రాత్రి 7 గంటలకు కోలోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు ఈ కార్యక్రమాలు చూసేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పురవీధులలో స్వామివారిని ఊరేగిస్తుంటే మహిళలు హారతులు పట్టారు. పసుపు, కుంకుమ, గాజులను అమ్మవారికి సమర్పించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిగింది. తరువాత భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేయటం జరిగింది. భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు. ఆలయం విద్యుత్‌ధీపాలతో దగదగ మెరిసింది. ఆయా కార్యక్రమాలకు ఎర్రం సుబ్బారెడ్డి-సృజన, తీయగూర గోపీనాధ్‌రెడ్డి-నాగలోహిత, భీమవరపు హర్షవర్ధన్‌రెడ్డి-బాలభారతి, శ్రీగణేష్ ఫ్యూయల్ సర్వీస్ వారు కైంకర్యపరులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పరాశరం సీతారామాచార్యులు, కొల్లిపర కుటుంబరావు శర్మ, పోగుల రామలింగేశ్వరశర్మ, కల్వకొల్లు వీరభద్రేశ్వరశర్మ, చిలుకూరి వెంకటేశ్వశర్మ, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలబాలికలకు నిర్ధారణ పరీక్షలు వారి అవసరాల ప్రాధాన్యతకే

**తెనాలి, మార్చి 1, ప్రభాత వార్త :** ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారి అవసరాలు తీర్చేందుకే సమగ్ర శిక్ష సంస్థ ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ జి.విజయలక్ష్మి అన్నారు. బుధవారం స్ధానిక కొత్తపేటలోని తాలుకా హైస్కూల్ నందు సమగ్ర శిక్షా జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రాజెక్టు కో ఆర్డినేటర్ జి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత పరీక్షలకు 102మంది విద్యార్ధినీ, విద్యార్ధులు హాజరయ్యారు. వీరిలో అర్హత గల వారిని గుర్తించి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపకరణాలు అందజేయనున్నట్లు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ విజయలక్ష్మి తెలిపారు. శారీక వైకల్యం ఉన్న బాలికలకు వీల్‌చైర్స్, ట్రై సైకిళ్ళు, రోలేటర్స్, బుద్ధిమాద్యం ఉన్న వారికి ఎంఆర్



కిట్స్, కంటి చూపు దెబ్బతిన్న వారికి బ్రెయిలీ కిట్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా అందిస్తున్నట్లు విజయలక్ష్మి తెలిపారు. సమగ్ర శిక్ష గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో భవిత కేంద్రాల్లో ఫిజియోథెరపీ సేవలు, స్పీచ్ ధెరఫీ సేవలు అందిస్తున్నామన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రవాణా అలవెన్స్, ఎస్కార్టు అలవెన్స్, హెచ్‌బిఎ అలవెన్స్, రీడర్ అలవెన్స్, వీటితో పాటు గరల్స్ స్టైఫండ్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. డివిజన్‌లో జరిగిన పరీక్షల్లో సహిత విభాగానికి చెందిన వారు పాల్గొనడం జరిగిందన్నారు. మండల విద్యాశాఖాధికారి మేకల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం స్ధానిక స్వచ్ఛంద సంస్ధల సహకారంతో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సంబంధించిన భవిత కేంద్రాన్ని లక్షల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ కర్త ఎన్.శ్రీనివాసరావు, వైద్యులు సైకాలజిస్టు, ఆప్తమాలజిస్టు, చెవి, ముక్కు, గొంతు, కంటి డాక్టర్లు, ఫిజియోథెరఫిస్టు స్పీచ్ ఆడియాలజిస్టులు పాల్గొని నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు నిర్వహించిన వారిలో అర్హత గల వారికి ఉపకరణాలు అందజేయబడతాయని అధికారులు తెలిపారు.

## వైభవంగా సీతారామాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**తెనాలి, మార్చి 1, ప్రభాత వార్త :** మండలంలోని పెదరావూరు గ్రామం రెడ్డిపాలెంలో బుధవారం సీతారామాంజనేయస్వామివారి నూతనాలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో స్ధానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఆత్మీయ అతిధిగా పాల్గొని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ నిర్మాణ కమిటీ ముఖ్యులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులనుద్దేశించి మాట్లాడుతూ భక్తుల మనోభావాలకు అనుగుణంగా వారి ఆకాంక్షలు నెరవేరే విధంగా సీతారామాంజనేయస్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు.

## ఆరోగ్యకరమైన పోటీతత్వంతో విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి

**తెనాలి, మార్చి 1, ప్రభాత వార్త :** ఉన్నతమైన ఆశయాలతో ఆరోగ్యకరమైన పోటీతత్వంతో విద్యార్ధినీ, విద్యార్ధులు తామెంచుకున్న కోర్సుల్లో ఉన్నతంగా రాణించాలని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. స్ధానిక స్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కాలేజీ ఫేర్‌వల్ పంక్షన్ బుధవారం స్ధానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్ విద్యార్ధులనుద్దేశించి




మాట్లాడుతూ ఎంచుకున్న ఆశయాన్ని విజయ వంతంగా సాధించే విషయంలో విద్యార్ధినీ, విద్యార్ధులు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని కొనసాగిస్తే ఉన్నతంగా రాణించాలన్నారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా, తమకు ఆసక్తి ఉన్న అదనపు సాంస్కృతిక కోర్సులను కూడా అలవర్చుకోవడం ద్వారా ఒత్తిడి లేని విద్యను అభ్యశించేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని, ఫేర్‌వల్ పంక్షన్‌ల ప్రాధాన్యత కూడా అదేనని శివకుమార్ విద్యార్ధులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా పలువురు అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## తిరుపతి సత్యాన్ని పరామర్శించిన కత్తెర సురేష్‌కుమార్

**తెనాలి, మార్చి 1, ప్రభాత వార్త :** తాడికొండ నియోజకవర్గ పరిధిలో ఫిరంగిపురంకు చెందిన సీనియర్ వైఎస్ఆర్‌సిపి నాయకులు తిరుపతి సత్యం తమ అనారోగ్య సమస్యలకు శస్త్ర చికిత్స చేయించుకున్న నేపధ్యంలో నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ బుధవారం సత్యం నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసి పరామర్శించారు. అడ్డంకులు తొలగిపోతాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు.



## కొర్రపాటి రవికిషోర్‌కు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, మార్చి 1, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెమ్మసాని ధియేటర్‌లో బుధవారం ఎన్టీఆర్ నటించిన కోడలు దిద్దిన కాపురం ఉచిత 200వ చిత్రంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ పౌరాణిక, సాంఘీక నాటక కళాకారుడు కొర్రపాటి రవికిషోర్‌కు ఎన్టీఆర్ పురస్కారాన్ని ధియేటర్ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. పార్టీ నాయకులు ఆర్.శివాజీ, జి.కిరణ్, ఎం.పణి, కె.బసవయ్య, కుదరవల్లి శ్రీనివాస్ ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేయగా కార్యక్రమంలో సోమవరపు నాగేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, ఈదర వెంకట పూర్ణచంద్, శ్రీనివాస్, దేవరపల్లి భవాని, కాట్రగడ్డ ఆంజనేయులు, ఎన్టీఆర్ జగన్, గుమ్మడి ప్రసాద్, కాకుమాను ఉపేంద్ర, నరేంద్ర, జెట్టి శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## సుపరిపాలన అందించడంలో వైకాపా ప్రభుత్వం విఫలం

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, మార్చి 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తిగా విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ధ్వజమెత్తారు. పట్టణంలోని 30వ వార్డులో ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ స్ధానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైకాపా నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రితో సహా దోచుకో దాచుకో అనే నినాదంతో పనిచేస్తున్నారన్నారు.



రాష్ట్రంలో పాలన పూర్తిగా అదుపు తప్పిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేవారిపై కేసులు నమోదు చేయడం, పోలీసుల చేత ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఈ మూడున్నరేళ్ళలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఏ వార్డులో, ఏ గ్రామంలో చూసినా టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప మరొకటి లేదన్నారు. ఈసారి ఎన్నికల్లో తనకు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. తొలుత నరేంద్రకుమార్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో, పూల మాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యరసాని శ్రీరామమూర్తి, కత్తుల రవికిరణ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, లక్ష్మీనారాయణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మేలు జాతి పశువుల అభివృద్ధే సంగం ధ్యేయం

**- సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, మార్చి 1,ప్రభాతవార్త:** మేలు జాతి పశువులను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా సంగం డెయిరీ పనిచేస్తోందని సంగం ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి సంగం డెయిరీ పెయ్య దూడల ఉత్పత్తి పథకము లింగ నిర్ధారణ వీర్యం ద్వారా మొదటి దశ ఎంపిక చేసిన 36సెంటర్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు వంద గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నరేంద్రకుమార్ ప్రారంభించారు.




మేలు జాతిపెయ్యలను ఎక్కువగా ఉత్పత్తి చేసి తద్వారా జాతి అభివృద్ధి, పాల దిగుబడి పెంపొందించి పాడి రైతుల తలసరి ఆదాయాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. ఈ పథకము ద్వారా లింగ నిర్ధారణ వీర్యాన్ని సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు 50శాతం సబ్సిడీతో అందించడం జరుగుతుందన్నారు.

## దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చే బాధ్యత విద్యార్థులదే

**పొన్నూరు, మార్చి 1,ప్రభాతవార్త:** భారతదేశాన్ని సూపర్ పవర్‌గా మార్చే బాధ్యత విద్యార్ధులదేనని హైదరాబాద్‌లోని ఏఆర్‌సిఐ(ఇంటర్నేషనల్ అడ్వాన్డ్స్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్) సైంటిస్ట్ ఎఫ్ డాక్టర్ బులుసు వెంకట శారద అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జిరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులందరూ ఏదైనా అంశాన్ని లోతుగా పరిశోధిస్తేనే అత్యున్నత స్థాయి ఫలితాలను పొందగలమన్నారు. ఎప్పుడూ కూడా ఇతరులను అనుసరించే బదులు...ఇతరులకు మీరే



క్రియేటర్స్‌గా మారాలన్నారు. ఇప్పుడు కష్టపడి చదివితేనే మీరు భవిష్యత్ ఉజ్వలంగా ఎదగగలరన్నారు. నేషనల్ సైన్స్ డే వేడుకలను పురస్కరించుకొని ఆమె మాట్లాడారు. ఈ సంవత్సరం నేషనల్ సైన్స్ డే ఉత్సవాలను గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ అనే ఇతివృత్తంతో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందన్నారు. విద్యార్థులందరూ నానోటెక్నాలజీలో పట్టు సాధిస్తే మెడిసన్, హెల్త్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్, బయోటెక్నాలజీ, అడ్వాన్స్ మెటీరియల్స్ అండ్ టెక్స్‌టైల్స్, మెకానికల్ ఇంజనీరింగ్ అండ్ రోబోటిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి రంగాలలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసి పి.నాగభూషణ్, డిపార్టుమెంట్ డీన్లు, విభాగాధితపలు, అధ్యాపకసిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వ చర్యలను ఖండిస్తున్నాం

**పొన్నూరు, మార్చి 1,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి బటన్ నొక్కి కిసాన్ సమ్మాన్ నిది. పథకం ద్వారా రైతన్నల ఖాతాల్లో జమ చేస్తున్నారని, అయితే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అది అంతా తమ ఘనతేనని చెప్పుకోవడం సిగ్గుచేటని బిజెపి నాయకులు అన్నారు. స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకానికి సంబంధించిన నగదును జగన్మోహనరెడ్డి తెనాలిలో బటన్



నొక్కి విడుదల చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం సరైన విధానం కాదన్నారు. రైతు ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు కేంద్ర ప్రభుత్వం 70శాతం వాటా నిధులు ఇస్తుండగా మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందని జగన్మోహనరెడ్డి చెప్పడంహాస్యాస్పదమన్నారు. ఇనైనా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు, నాయకులు గోవాడ వెంకటకృష్ణారావు, తోట జనార్ధనరావు, గుడివాడ పవన్, టి.శివరామకృష్ణ, మొగిలిపువ్వు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి పీహెచ్‌డీ

**పొన్నూరు, మార్చి 1,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అశ్విని వల్లూరికి తమ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో బుధవారం పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వీసి, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లో పవర్ ఏరియా ఎఫిసియంట్ అండ్ రిలియబల్ సీఎన్‌టీఎఫ్‌ఈటీ(కార్బన్ నానో ట్యూబ్ ఫీల్డ్ ఎఫెక్ట్ ట్రాన్సిస్టర్) బేస్డ్ ఎస్ఆర్ఏఎమ్(స్టాటిక్ రాండమ్ యాక్సిస్ మెమోరీ) డిజైన్ ఫర్ ఏ పేస్‌మేకర్ డివైస్ అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈసీఈ డిపార్టుమెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శారద గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈమె తన పరిశోధనలో భాగంగా మొత్తం 2ఎస్‌సీఐ, 2స్కూపస్ జర్నల్ పబ్లికేషన్, 4కాన్ఫరెన్స్ పేపర్లు పబ్లిక్ చేశారని తెలియజేశారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అశ్విని వల్లూరిని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



## మంచినీటి పంపిణీలో లోటుపాట్లను సరిదిద్దాలి

**తెనాలి, మార్చి 1, ప్రభాత వార్త :** తాడికొండ నియోజకవర్గంలోని లాం గ్రామానికి పేరేచర్ల గ్రామం నుండి గుంటూరు స్వర్ణభారతి నగర్ మీదుగా తమ గ్రామానికి వచ్చే మంచినీరు పంపిణీలో కలుషిత నీరు చేరుతున్నాయని సమస్యను పరిష్కరించాలని లాం గ్రామ ప్రజలు తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్‌కు వివరించారు. బుధవారం నియోజకవర్గంలోని లాం సచివాలయాన్ని కత్తెర సురేష్‌కుమార్ సందర్శించి ఆ ప్రాంత సమస్యలపై ఆరాతీశారు. ఈ క్రమంలో లాం గ్రామానికి వస్తున్న రక్షిత



మంచినీటిలో మురుగునీరు కలుస్తున్నాయని తమసమస్యను సురేష్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్ళారు. అయితే గోరంట్ల కొండమీద నిర్మాణం జరుగుతున్న వాటర్ ట్యాంకు ద్వారా లాంకు నీరు సరఫరా అయితే మంచినీరు కలుషితమయ్యే అవకాశం ఉండదని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎస్టిమేట్‌లు తయారు చేస్తే అధికారులతో మాట్లాడి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు సురేష్‌కుమార్ హామీ ఇచ్చారు. వీటితో పాటుగా అనేక సమస్యల పరిష్కారానికి సురేష్‌కుమార్ తమ వంతుగా తోడ్పాటు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రావూరి దివ్య, సీనియర్ వైసిపి నాయకులు షేక్ మీరావలి, షేక్ సాదిక్, డిసిఎంఎస్ డైరెక్టర్ దాసరి రాజు, జె.సి.ఎస్.కన్వీనర్లు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## 5న గుంటూరులో జరిగే భారత్ బచావో సభను జయప్రదం చేయండి

**తెనాలి, మార్చి 1, ప్రభాత వార్త :** గుంటూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఈనెల 5న ఆదివారం ఉదయం నిర్వహించే బారత్ బచావో జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ప్రజా ఉద్యమాల పరిశోధన ప్రతినిధి రావూరి శివకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం తెనాలి కొత్తపేటలోని ప్రజా ఉద్యమాల పరిశోధన కార్యాలయంలో నంద శివకృష్ణ ఆధ్వర్యంలో భారత్ బచావో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రావూరి శివకృష్ణ మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్,



భజరంగ్‌దళ్, సంఘ్ పరివార్ శక్తులు ప్రశాంతంగా ఉన్న ప్రజల మధ్య మతోన్మాధాన్ని పెంచి వైషమ్యాలు సృష్టిస్తున్నాయన్నారు. బాబాసాహేబ్, అంబేద్కర్, లౌకిక వాదంతో వ్రాయబడ్డ రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం కొత్త పోకడలకు అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మను ధర్మశాస్త్రంతో కూడిన రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ విధానాన్ని తిప్పికొట్టే విధంగా ఆదివారం గుంటూరు సిపిఐ కార్యాలయంలో నిర్వహించే భారత్ బచావో జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఇఆర్‌టిఎస్ నాయకులు డాక్టర్ అందేశ్యామ్, దాసరి వెంకటేశ్వరరావు, వినోద్, సాయి, శ్రీనివాస్, రాజేష్, సురేష్, క్రాంతి మహేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద గిరిజనులకు నూతన వస్త్రాలు పంపిణీ


**తెనాలి, మార్చి 1, ప్రభాత వార్త :** స్ధానిక యడ్ల లింగయ్య కాలనీలో నిరుపేద గిరిజన కుటుంబాల్లోని మహిళలకు ట్రైబల్స్ చారిటబుల్ ట్రస్టు అధినేత అంజలిరావూరి ఆధ్వర్యంలో బుధవారం నూతన వస్త్రాలు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజలి రావూరి మాట్లాడుతూ తాము ముందుగా నిర్వహించిన సర్వే ప్రకారం సంచార తెగలకు, గిరిజనులకు సహాయం అందిస్తున్నట్లుగా తెలిపారు. ఆయా వర్గాల్లోని



అనారోగ్య బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించే కార్యచరణకు ఆధార్‌కార్డు తప్పని సరిగా అవసరమవుతుందని ఆమె తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులను స్వయంగా కలసి నిరాశ్రయులైన గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేయించే విధంగా కృషి చేస్తామన్నారు. గ్రామ శివార్లలో కాల్వగట్లపైన నివాసముంటున్న నిరుపేద గిరిజనులకు వసతి సౌకర్యాలను తమదైన కార్యచరణ ప్రకారం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రావూరి సురేష్‌బాబు, ట్రస్టు సభ్యులు బొంతా కృపమ్మ, అద్దంకి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుడు మృతి

**రేపల్లె, మార్చి 1,ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు కృష్ణానదిలో పడి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అడవిపాలెం గ్రామంలో చోటు చేసుకొంది. చోడాయపాలెం ఎస్సై శివప్రసాద్ కథనం మేరకు అడవిపాలెం గ్రామానికి చెందిన కొప్పటి దుర్గారావు(37) మంగళవారం కృష్ణానదిలో చేపల వేటకు వెళ్ళాడన్నారు. వేట చేసే సమయంలో పిట్స్ వచ్చి వల మెడకు చుట్టుకొని నదిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. తమకు అందిన సమాచారంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబానికి గంగడిపాలెం సర్పంచి శివాజిరాజు, కాలువ సర్పంచి తలసిల శ్రీనివాసరావు సానుభూతిని తెలియజేశారు.



## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.6లక్షల వరకు రుణమాఫీ

**పొన్నూరు, మార్చి 1,ప్రభాతవార్త:** హాథ్‌సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు పటట్ణంలోని 19వ వార్డు యానాది కాలనీలో బుధవారం పర్యటించారు. ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధికాలరంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.6లక్షల వరకు




రుణమాఫీ చేస్తుందని చెప్పారు. అందుకు రాయపూర్ ప్లీనరీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. మధ్యతరగతి ప్రజల శ్రేయస్సుకు కాంగ్రెస్ నిత్యం ప్రయాసపడుతుందన్నారు. అలాగే వంట గ్యాస్‌ను రూ.5వందలకే ఇవ్వాలని తీర్మానం చేసినట్లు చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తుందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి సాంబశివరావు, చలికొండ రవిబాబు, కూరపాటి సతీష్, గౌస్, ఫణి, రేవంత్, బాషా, కాశీ తదితరులున్నారు.

## వైకాపా ద్వారానే అభివృద్ధి

**- మాజీ కౌన్సిలర్ షేక్ నయింబాషా**

**పొన్నూరు, మార్చి 1,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ద్వారానే పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మాజీ కౌన్సిలర్ షేక్ నయింబాషా అన్నారు. ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 20,21వార్డుల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని వార్డు ప్రజలు ఎమ్మెల్యే కిలారి దృష్టికి తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రోడ్లును మంజూరు చేయించారు. సుమారు రూ.50లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి అయినట్లు నయింబాషా చెప్పారు. ఎమ్మెల్యే కిలారి చొరవతో నిర్మాణం చేసిన రోడ్లు నాణ్యతతో ఉన్నాయన్నారు. తాము రోడ్లను పరిశీలించినట్లు చెప్పారు. నయింబాషా వెంట సచివాలయ కన్వీనర్ షేక్ కరీముల్లా తదితరులున్నారు.



# అక్రమ మైనింగ్‌ను ఉపేక్షించే ప్రశక్తేలేదు

**దాచేపల్లి, మార్చి 1, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించే ప్రశక్తేలేదని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి స్పష్టం చేసారు. నడికూడి మార్కెట్‌యార్డులో విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ సూర్యుడు తూర్పున కాక పడమర ఉదయించినా అసాంఘిక కార్యక్రమాలు, అక్రమ మైనింగ్‌ను ప్రోత్సహించే ప్రశక్తే లేదని అన్నారు. మొన్న ఒక ప్రముఖ పత్రికలో మాచవరం మండలంలోని అటవీ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరిగిందంటూ వార్త రావడంతో వెంటనే మైనింగ్ అధికారులను పంపి రిపోర్టుతో



రావాలని ఆదేశించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ 2014 నుండి 2019 వరకు జరిగిన మైనింగ్‌లకు నడికూడి, కోనంకిలో కేవలం 5 మైనింగ్‌లకే అనుమతులు వున్నాయని సంవత్సరానికి సుమారు 60వేల టన్నులకు గాను వారు రాయల్టీ చెల్లించినది కేవలం 75లక్షలేనని మరి వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు 45 మైనింగ్‌లకు పూర్తి అనుమతులు వున్నాయని ఇక అక్రమంగా మైనింగ్ చెయ్యాల్సిన అవసరం మాకు లేదని తెలుగుదేశం వాళ్ళు మాపై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నారని ముమ్మాటికి చెప్తున్నా నియోజకవర్గంలో ఎక్కడైనా మైనింగ్ లీజు లేకుండా రాయల్టీ కట్టకుండా, పోల్యూషన్ వారి అనుమతుల లేకుండా అక్రమ మైనింగ్ చేసినట్లు నిరూపిస్తే అట్టి అ క్రమ మైనింగ్‌పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ 45మైనింగుల వల్ల సంవత్సరానికి 5.40 కోట్లు రాయల్టీ చెల్లించడం జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం వాళ్ళు 2014నుండి 2019 వరకు అక్రమాల చిట్ట పయటపడుతుందని అన్నారు. పల్నాడు ప్రాంతంలో వ్యవసాయమే కాకుండా ఫ్యాక్టరీలు రావాలి, అలాగే పుట్టి ఫ్యాక్టరీలు రావాలని, సున్నపు గనులు ఉండటం చాలా అదృష్టమని ఇక్కడే పెయింట్స్ ఫ్యాక్టరీలు నిర్మాణాల కోసం నా వంతు ప్రోత్సహం ఉంటుందని అన్నారు. ఈ కార్యాక్రమంలో మారెకెట్‌యార్డు ఛైర్మన్ కలకండ ఆంద్రయ్య, దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య, వైకాపా మండల అధ్యక్షులు కోట కృష్ణ, ఎంపిపి కటకం జయశ్రీ, నగరపంచాయితీ వైస్ ఛైర్మన షేక్ ఖాసీంబిచాంద్‌బాషా, తదితర వైకాపా నేతలు కార్యాకర్తలు పాల్గోన్నారు.

# కాణిపాకం రోడ్డు ప్రమాదంలో శ్రీనగర్‌వాసి మృతి

**దాచేపల్లి, మార్చి 1, ప్రభాతవార్త:** కాణిపాకం వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో దాచేపల్లి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన ఆళ్ళ రాజశేఖర్‌రెడ్డి(40)మృతి చెందడం జరిగింది. శ్రీనగర్‌కు చెందిన మరికొంత మందికి తీవ్రమైన గాయలు అయ్యాయని సమాచారం. ఆళ్ళ రాజశేఖర్‌రెడ్డి నడికూడి టర్నింగ్ వద్ద ఆర్‌కే రెస్టారెంట్‌లో పార్టనర్‌గా వున్నారు. అతని మరణవార్తతో స్నేహితులు శ్రీనగర్‌గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పిల్లల బరువులు, ఎత్తులపై అవగాహన



**నకరికల్లు, మార్చి 1 ప్రభాతవార్త :** నరసరావుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలంలోని కుంకలగుంట గ్రామంలో బుధవారం చిన్నారుల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అధికారులు మాట్లాడుతూ వయస్సుకు తగిన విధంగా చిన్నారులు బరువు, ఎత్తు ఉండాలన్నారు. రూట్ చార్ట్‌ను వివరించారు. బాలామృతం, గుడ్డు, పాలు, సంపూర్ణ పోషణ ఉండాలన్నారు. చిన్నారులకు ఎన్ని గ్రాముల ఆహారం ఇవ్వాలో తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి, కళావతి, భారతీ, విజయలక్ష్మి, తిరుపతిలక్ష్మి, నారాయణమ్మ, అనిత పాల్గొన్నారు.

# ఎన్‌సిసి క్యాడెట్ కిషోర్‌కు చీరాల కమాండింగ్ ఆఫీసర్ అభినందన

**నరసరావుపేట టౌన్, మార్చి 1 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్ కె.కిషోర్‌ను 23వ ఆంధ్రా బెటాలియన్ చీరాల కమాండింగ్ ఆఫీసర్ సునీల్‌గౌతమ్ అభినందించి సత్కరించారు. డైరెక్టరేట్ మెడల్‌ను ప్రధానం చేశారు. జనవరిలో ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొని రాష్ట్రపతి, ప్రధానికి గౌరవ వందనం సమర్పించిన కిషోర్‌కు మెడల్‌ను ప్రధానం చేశారని మేజర్ బిఎస్ఆర్‌కె రాజు తెలియజేశారు. ఎన్‌సిసి క్యాడెట్స్‌కు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం,



సైనిక్ క్యాంప్‌లలో పాల్గొనడం గర్వకారణమని మేజర్ బిఎస్ఆర్‌కె రాజు తెలియజేశారు. కార్యక్రమంలో కల్నల్ సుబేదార్ కిషన్‌కుమార్, లక్ష్మణ్‌సింగ్, హవల్దార్ వైకుంఠరావు, గాలయ్య, సలీం పాల్గొన్నారు. కిషోర్‌ను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు అభినందించారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని వైకాపా ఖూని చేస్తుంది

**నరసరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఖూని చేస్తుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కొట్టా కిరణ్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, ఆర్.జగ్గారావుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుంటే



రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందన్నారు. పోలీసులు కొందరు బాధ్యత మరిచి అధికారపార్టీకి కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ప్రశాంతమైన నరసరావుపేట నియోజకవర్గంలో గన్ కల్చర్ తెచ్చారన్నారు. కారంపూడి పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్ళి టిడిపి నాయకులు నాగేశ్వరరావుపై దాడి చేయడం చూస్తే శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో అర్ధం చేసుకోవచ్చన్నారు. బాలకోటిరెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. శాంతిభద్రతలు రోజు రోజుకు దిగజారుతున్నాయన్నారు. దాడులకు పాల్పడేవారిని వదిలిపెట్టబోమన్నారు. శావల్యాపురం మండలంలో ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయించారన్నారు. ప్రజల హృదయాలలో నుండి ఎన్టీఆర్‌ను తొలగించలేరన్నారు. అభివృద్ధి చేయడం చేతకాక విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని, 24 గంటల్లో నిందితులపై కేసు నమోదు చేయకుంటే ఆందోళన చేపడతామని పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు హెచ్చరించారు.

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సపై అవగాహన

**నరసరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త :** రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సపై అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శిబిరం విశేషాలను మాట్లాడుతూ నాగార్జునసాగర్ పవర్‌గ్రిడ్ ఉద్యోగస్తులకు వారి కుటుంబసభ్యులకు ప్రాథమిక చికిత్సపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వేద హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్‌గా పాల్గొని శిక్షణ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతికుమార్‌రెడ్డి



మాట్లాడారు. వయస్సుతో నిమిత్తం లేకుండా యుక్త వయస్సులో వస్తున్న కార్డియాక్ అరెస్ట్‌తో మరణాలు సంభవిస్తున్నాయన్నారు. చిన్న వయస్సులోనే హఠాత్తుగా వస్తున్న గుండె నొప్పితో చనిపోతున్నారని తెలిపారు. మరణాలు తగ్గించేందుకు వైద్యశాలకు తరలించే లోపు పిపిఆర్ చేయడం వలన మనిషి ప్రాణాన్ని కాపాడవచ్చన్నారు. పిపిఆర్ చేసే విధానం తెలిపారు. ప్రమాదాలలో గాయపడిన వారికి ముఖ్యంగా పాముకాటుకు సంబంధించి ప్రాథమిక చికిత్సను ఏ విధంగా చేయాలో తెలిపారు. అగ్ని ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాలు, వడదెబ్బలకు సంబంధించి ప్రాథమిక చికిత్సలను వివరంగా డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం సుబ్బారావు, రవికుమార్, రాము, బషీర్, వెంకటేశ్వరరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నట్లు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాలలో విజయం తధ్యం

## : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చిన విధంగానే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ విజయఢంకా మోగిస్తుందని, ఇందు కోసం గృహసారథులు, వార్డు కన్వీనర్లు, వాలంటీర్లు, ఇన్‌ఛార్జిలు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జమిందార్‌హాల్లో నిర్వహించిన గృహసారథులు, కన్వీనర్లకు సంబంధించి మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పట్టణంలోని 1 నుండి 17 వార్డులకు సంబంధించి శిక్షణా శిబిరం జరిగింది. అన్నివర్గాలకు మేలు చేస్తున్న సిఎం జగన్‌కు మరింత




బలాన్ని తెచ్చే విధంగా గృహసారథులు పని చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలను, ఆ ఇంటికి జరిగిన మంచిని, ఆర్థికంగా వారికి అందిన చేయూతను వివరించి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి వారి మద్దతును కోరాలని సూచించారు. గతంలో చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి ఎంత బడ్జెట్ ఉందో ఇప్పటికీ అదే బడ్జెట్ ఉందన్నారు. అయితే ఇన్ని సంక్షేమ పథకాలు ఇప్పుడు ఉన్న ఆర్థిక చేయూత గత ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఏవైనా పథకాలు ఉంటే అవి జన్మభూమి కమిటీలు టిడిపి నాయకుల జేబుల్లోకి వెళ్ళాయని ఎమ్మెల్యే గోపిరెడ్డి విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ 90 శాతానికి పైగా హామీలను అమలు చేశారని తెలిపారు. ప్రభుత్వం చేసిన మంచి పనిని వివరించాలని, ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. గడపగడపకు వెళ్ళిన సమయంలో ప్రభుత్వం పట్ల ప్రజలలో ఉన్న ప్రేమ, మద్దతు స్పష్టంగా తెలుస్తుందన్నారు. జగనన్న సైన్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చే ఏడాది కాలంలో చేసే కార్యక్రమాలు ప్రజలకు స్పష్టంగా వివరించాలన్నారు. పొత్తులు లేకుండా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సైతం ప్రతిపక్షాలు భయపడే పరిస్థితి ఉందన్నారు. ఒంటరిగా 175 నియోజకవర్గాలలో పోటీల చేసే దమ్ము ధైర్యం ప్రజలకు మంచి చేశామనే ధీమా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి మాత్రమే ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, ఆతుకూరి ఆంజనేయులు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, షేక్.ఖాజావలి, హనీఫ్, మద్దిరెడ్డి నరసింహారెడ్డి, మాడిశెట్టి మోహన్, ఎన్.కె.ఆంజనేయులు, కందుల ఎజ్రా, సుజాతపాల్ పాల్గొన్నారు.

# ఏషియన్ హాస్పటల్‌లో అధునాతన ఆర్థోపెడిక్ విభాగం

**నరసరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త :** వినుకొండరోడ్డులోని ఏషియన్ హాస్పటల్‌లో ఆర్థోపెడిక్ విభాగానికి సంబంధించి అధునాతన వైద్యసేవలను అందిస్తున్నట్లు ఛైర్మన్ డాక్టర్ పి.వంశీనాథ్‌రెడ్డి బుధవారం తెలిపారు. స్థానిక వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ వైద్యశాలలో అందుతున్న సేవలకు సంబంధించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా కీళ్ళ మార్పిడి, వెన్నునొప్పి, యాక్సిడెంట్, విరిగిన కేసులు, కండరాళ్ళ నొప్పులు, ఆటలకు సంబంధించిన గాయాలు, కీళ్ళవాతం తదితర వ్యాధులకు చికిత్స అందిస్తున్నామన్నారు. మణిపాల్ వైద్యశాలలో ప్రత్యేక సేవలను అందించడం జరిగిందన్నారు. అదే విధంగా జాయింట్ రీప్లేస్‌మెంట్‌లోనూ అనుభవం ఉందని ఆయన తెలియజేశారు. మోకాళ్ళ చిప్పల మార్పిడికి సంబంధించి ఫారెన్ ఇన్‌ప్లాంట్ సౌకర్యం ఉందన్నారు. అదే విధంగా ఎటువంటి ఫిజియోథెరపి లేకుండా శస్త్ర



చికిత్స జరిగిన రోజు నుండే రోగులు నడిచే అవకాశం ఉంటుందన్నారు. మెడ, భుజం నొప్పులకు, వెన్నెముక సమస్యలకు, కీళ్ల వాతానికి ఏషియన్ హాస్పటల్‌లో వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏషియన్ హాస్పటల్స్ ఛైర్మన్ డాక్టర్ పి.వంశీనాథ్‌రెడ్డి పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కృష్ణవేణిలో బికాం విద్యార్థులకు వర్క్‌షాప్

**నరసరావుపేట టౌన్, మార్చి 1 ప్రభాతవార్త :**

కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో బికాం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. బుధవారం వివరాలను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. కళాశాలలో గత మూడు నెలల నుండి డిజిటల్ మార్కెటింగ్, క్యాపిటల్ మార్కెటింగ్‌పై శివశివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ వారిచే ఆన్‌లైన్ క్లాసులు జరుగుతున్నాయన్నారు. అధ్యాపక బృందం పార్థసారధి, తిరుమలరెడ్డి డిజిటల్ మార్కెటింగ్, క్యాపిటల్ మార్కెటింగ్ ఎలా నిర్వహించాలో తెలియజేశారు. ఉద్యోగ అవకాశాలను తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సర్దార్, షరీఫ్, ఖాశిం, రామారావు పాల్గొన్నారు.

# రొంపిచర్లలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**రొంపిచర్ల, మార్చి 1 ప్రభాతవార్త :** టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు రొంపిచర్ల మండలంలోని అలవాల గ్రామంలో పర్యటించారు. వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబసభ్యులను ఈ సందర్భంగా పరామర్శించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



అధికారపార్టీ నాయకుల చేతిలోనే బాలకోటిరెడ్డి హత్యకు గురయ్యారని ఆరోపించారు. ఆయన పార్టీకి ఎంతో నిబద్ధతతో సేవలందించారని పేర్కొన్నారు. నాలుగేళ్ల వైకాపా పాలనలో అంతా అవినీతి, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. అధికారపార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. పల్నాడు జిల్లాలో వరుసగా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విమర్శించారు.

**బుచ్చిపాపన్నపాలెంలో పర్యటన...**మండలంలోని బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ, రొంపిచర్ల మండలంలోనూ జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రానికి ఉపాధి అవకాశాలను కల్పించే పరిశ్రమలు తీసుకురాకపోగా అధికారపార్టీ నాయకుల వైఖరికి భయపడి ఉన్న పరిశ్రమలు పోతున్నాయని డాక్టర్ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు వెంట పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, జగ్గయ్య, పులిమి రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ పెయిర్‌లో మహేష్‌కుమార్‌కు ఉత్తమ ద్వితీయ స్థానం

**నరసరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి సైన్స్ పెయిర్‌లో పల్నాడు జిల్లా జెట్టిపాలెం ఏపి మోడల్ స్కూల్ విద్యార్థి మహేష్‌కుమార్‌కు ఉత్తమ ద్వితీయ స్థానం లభించింది. సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్ అంశాలలో మహేష్‌కు బహుమతి లభించినట్లు జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ తెలిపారు. నగర మేయర్ భాగ్యలక్ష్మి, కలెక్టర్ అజయ్‌కుమార్, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, ఆర్‌జెడి




నాగమణి, డిఈఓ రేణుక సర్టిఫికెట్లను, మెడల్స్‌ను అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుండి 260 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతి సాధించిన విద్యార్థిని జిల్లా అధికారి వెంకటప్పయ్య, గైడ్ టీచర్ జ్యోతిరెడ్డిలు అభినందించారు.

# చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**శావల్యాపురం, మార్చి1, ప్రభాతవార్త:** మండలంలోని కారుమంచి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చైతన్య గోదావరి గ్రామీణ బా ్యంకు శాఖను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ బ్యాంకు సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఛైర్మన్



కామేశ్వరరావు మాట్లాడుతూ అధిక వడ్డీ అందిస్తున్న బ్యాంకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అని సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ మారుతీరామ్, జనరల్ సెక్రటరీ బోడా శ్రీనివాసరావు, శావల్యాపురం శాఖాధికారి విశ్వనాధ్, వినుకొండ, కొచ్చర్ల, ఈపూరు, కారుమంచి శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీపీఐ ఆధ్వర్యంలో మహాధర్నా

**వినుకొండ, మార్చి1, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ పని చేస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్ర



ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఈ నెల 2వ తేది విజయవాడ ధర్నాచౌక్ వద్ద చేపట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా, నియోజకవర్గ సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యుత్వ నమోదు ఈ నెల 3 వరకు పొడిగింపు

**వినుకొండ, మార్చి1, ప్రభాతవార్త:** జనసేన క్రియాశీలక సభ్యుత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 3వ తేది వరకు పొడిగించడం జరిగిందని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు తెలిపారు. ఈ




మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంకేతికపరమైన ఇబ్బందుల రీత్యా గడువు పొడిగించారని తెలిపారు. సభ్యుత్వ నమోదు వినుకొండ జిల్లాలో ప్రథమ స్థానం ఉందన్నారు. ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నరసింహారావు, నిశ్శంకరావు అంకారావు, వెంకటేశ్వర్లు, రామ ఆంజనేయులు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెల్లటూరులో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**వినుకొండ, మార్చి1, ప్రభాతవార్త:**

రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. నంద్యాల శాంతిరామ్ మెడికల్ కాలేజి అండ్ జనరల్ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు మందులు అందించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**శావల్యాపురం, మార్చి1, ప్రభాతవార్త:** మండలంలోని గంటావారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని తగిన శిక్ష విధించాలని గుంటూరు-అనంతరం హైవేపై మండల తెదేపా నాయకులు ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల తెదేపా అధ్యక్షులు గుంటూరు



సాంబశివరావు, జెడ్పిటిసి పారా హైమావతి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి బత్తుల వెంకటేశ్వర్లు తదితర సీనియర్ నాయకులు మాట్లాడుతూ వైకాపా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రోద్భలంతోనే ఇటువంటి ఆకృత్యాలు, విధ్వంస చర్యలు నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గడిపూడి విశ్వనాథం, గోరంట్ల హనుమంతరావు, గద్దె వీర మస్తాన్‌రావు, బొల్లా పేరయ్య, సాదినేని కృష్ణ, రావి మురళీకృష్ణ, రామాంజి, గోనుగుంట్ల వెంకటరావు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సొమ్ము రైతుల ఖాతాల్లో జమ

**వినుకొండ, మార్చి1, ప్రభాతవార్త:** మండలంలోని పెదకంచర్ల క్లస్టర్ పరిధిలో 2022-23 ఖరీఫ్ సీజన్‌కు గాను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు 211 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని పెదకంచర్ల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్ నాయక్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సొమ్ము రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగినట్లు పేర్కొన్నారు. ధాన్యం డబ్బుతోపాటు హమాలీల



ఖర్చు, రవాణా ఖర్చు కూడా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు.

# సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**నూజెండ్ల, మార్చి1, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామ సచివాలయాన్ని నర్సరావుపేట డిఎల్‌డివో ఎం. వెంకటరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన ప్రభుత్వం అందిస్తున్న




సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడివో జిలానీబాషా, కార్యదర్శి రమేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# గంటావారిపాలెంలో గడప-గడపకు మన ప్రభుత్వం

**శావల్యాపురం, మార్చి1, ప్రభాతవార్త:**

మండలంలోని గంటావారిపాలెం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. వైకాపాపై టీడీపీ చేస్తున్న విష ప్రచారాన్ని విశ్వసించవద్దన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## తహాశీల్దార్ నగేష్‌పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి



**సత్తెనపల్లి, మార్చి 1 ప్రభాతవార్త :** తహాశీల్దార్ నగేష్‌పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని విఆర్‌ఏల సంఘం నాయకులు పి.మహేష్ డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు బందగిసాహెబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆలస్యంగా వచ్చినందుకు ఫోన్ తీసుకురానందుకు తహాశీల్దార్ నగేష్ దాడి చేయడం దుర్మార్గమన్నారు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తిపై దాడి చేయడం అహంకారానికి నిదర్శనమన్నారు. గతంలోనూ అనేక మండలాల్లో నగేష్‌పై ఆరోపణలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ఉద్యమం చేస్తామని మహేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో హరిపోతురాజు, కె. సంజీవరావు, సుబ్బారావు, రవి, దినేష్ పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు నియామకపత్రాలు అందజేత



**రాజుపాలెం, మార్చి 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెం, బలిజేపల్లి, అంచులవారిపాలెం గ్రామాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆశా కార్యకర్తలకు బుధవారం వైద్యాధికారి డాక్టర్ కె.వెంకటకృష్ణ కుమార్ నియామకపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని గర్భిణీలు, బాలింతలకు సేవలు అందించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు బాధ్యతతో సమయపాలన పాటించి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా నోడల్ ఆఫీసర్ ఉదయలక్ష్మి, హెల్త్ పర్యవేక్షకులు జీవనరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగమ్మ కుటుంబసభ్యులకు కొమ్మాలపాటి పరామర్శ

**క్రోసూరు, మార్చి 1 ప్రభాతవార్త :** మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త కె.అమరయ్య భార్య మంగమ్మ బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మంగమ్మ కుటుంబసభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా మంగమ్మ మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వైభవంగా సత్తెమ్మతల్లి కళ్యాణ మహోత్సవం



**అచ్చంపేట, మార్చి 1 ప్రభాతవార్త :** అచ్చంపేట మండలం మాదిపాడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సత్తెమ్మతల్లి కళ్యాణ మహోత్సవంలో బుధవారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మ దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు, వైకాపా నాయకులు ఉన్నారు.

## కరాటే పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థులకు బహుమతులు



**సత్తెనపల్లి, మార్చి 1 ప్రభాతవార్త :** ఒంగోలు పట్టణంలో ఈ నెల 23,26 తేదీల్లో జరిగిన ఇంటర్ స్టేట్ లెవల్ కరాటే పోటీల్లో సత్తెనపల్లి శ్రీ చైతన్య బ్రాంచ్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బిట్రా తేజశ్విని ఓవరాల్ ఛాంపియన్‌షిప్, రెండు గోల్డ్ మెడల్ సాధించింది. బిట్రా వైష్ణవి ఒక గోల్డ్ మెడల్ సాధించింది. విజేతలను ఏజీఎం అంజయ్య, ప్రిన్సిపాల్ సురేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, పిఈటి క్రాంతికుమార్‌లు అభినందించారు.

## సీజనల్ హాస్టల్ పేద విద్యార్థులకు వరం లాంటిది



**రాజుపాలెం, మార్చి 1 ప్రభాతవార్త :** రాజుపాలెం సీజనల్ హాస్టల్ విద్యార్థులకు ఉపయోగకరమని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని రాజుపాలెం మండల విద్యాశాఖ అధికారి బి.మల్లికార్జున శర్మ అన్నారు. బుధవారం వీరమ్మ కాలనీలో సమగ్ర శిక్ష ఉత్తర్వుల మేరకు దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహణలో సీజనల్ హాస్టల్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బి.మల్లికార్జునశర్మ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వలస వెళ్తున్న తల్లిదండ్రులు పిల్లలను ఈ సీజన్ హాస్టల్లో చేర్పించాలన్నారు. ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, దీనమ్మ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్ గరికపాటి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడు అప్పిరెడ్డికి ఎమ్మెల్యే నివాళి

**క్రోసూరు, మార్చి 1 ప్రభాతవార్త :** మండలంలోని పీసపాడు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, మాజీ సర్పంచ్ పొట్లపల్లి అప్పిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం ఆయన పెద్దకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరరావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సీనియర్ తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ మృతి



**బెల్లంకొండ, మార్చి 1 ప్రభాతవార్త :** సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయిన తిరుమల బుధవారం మృతిచెందినట్లు వారి కుటుంబసభ్యులు తెలియజేశారు. తిరుమల అంకాలు మండలంలో వివిధ స్థాయి పదవులు నిర్వహించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అరుమల అంకాలు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే గుంటూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెన్నా సాంబిరెడ్డి అంకాలు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మస్తాన్‌షరీఫ్, వెన్న వెంకటరెడ్డి, గుడిసె కొండయ్యతో పాటు గంగారాం తదితరులు ఉన్నారు.

## వైకాపాలో పలువురు చేరిక

**అచ్చంపేట, మార్చి 1 ప్రభాతవార్త :** వైకాపాలో వరుస చేరికలు జోష్ పెంచుతున్నాయి. అచ్చంపేట మండల తెలుగుయువత వైస్ ప్రెసిడెంట్ ఏపూరి కిరణ్ బుధవారం వైకాపాలో చేరారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే శంకరరావు స్వయంగా పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చడంతో ఎంతో మంది టిడిపి నుంచి తమ పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో వైకాపాని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.

## భరోసాకు చిరునామా జగనన్న పాలన

**- అనుపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు**

**రాజుపాలెం, మార్చి 1 ప్రభాతవార్త :** ఆత్మీయతకు, జీవన భరోసాకు చిరునామా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం అనుపాలెం గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబటితో పాటు సర్పంచ్ సానికొమ్ము వెంకట సుబ్బమ్మ ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో 644 మందికి పింఛన్లు ప్రతి నెల అందిస్తున్నామన్నారు. ఇంత భారీ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం పింఛన్లను 1వతేదీన నేరుగా చేతికి అందించలేదన్నారు. వాలంటీర్ల సైన్యంతో ప్రతి గడపకు సూర్యదయాన్నే పింఛన్ అందుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు సామాజిక పింఛన్ ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. 1వతేదీన పింఛన్ చేతికందటంతో వారి ముఖాల్లో సంతోషం, ఆప్యాయత పట్ల చాలా సంతృప్తికరంగా ఉందని వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, బాసు లింగారెడ్డి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, సర్పంచ్ సానికొమ్ము వెంకటసుబ్బమ్మ, శ్రీనివాసరెడ్డి, బండి కోటినాగిరెడ్డి, అంచుల రామాంజనేయులు, పులిబండ్ల అశోక్, పశ్యవుల కోటేశ్వరరావు, తోట లక్ష్మీనారాయణ, పాలవాయి ఆదినారాయణ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభం



**అచ్చంపేట, మార్చి 1 ప్రభాతవార్త :** ప్రజల మంచినీటి దాహార్తిని తీర్చేందుకు మదీనా ఫర్నీచర్, వైకాపా మండల ముస్లిం నాయకులు షేక్.జానీబాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని బుధవారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. అదే విధంగా వైకాపా నాయకులు షేక్.జానీ ఏర్పాటు చేసిన ఫర్నీచర్ షాపును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాన్ని ప్రజల దాహార్తిని తీరుస్తాయన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే శంకరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడెల శివరామ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్న క్యాంటీన్



**సత్తెనపల్లి, మార్చి 1 ప్రభాతవార్త :** ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టాలని తమ అభిమాన నాయకుడు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాలను నిర్విఘ్నంగా తనయుడు యువనేత డాక్టర్ కోడెల శివరామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ సంయుక్తంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ వద్ద అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ తెలుగుయువత కార్యకర్తలు, ఆయా గ్రామాల నుండి వచ్చిన నిరుపేదలు, రైతు కూలీలు, వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. తండ్రి లాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులను విమర్శించే స్థాయి నీకు లేదు



**క్రోసూరు, మార్చి 1 ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులను విమర్శించే స్థాయి నీకు లేదని క్రోసూరు మండల టిడిపి నాయకులు నూతలపాటి వెంకట శివరావును హెచ్చరించారు. మార్కెట్‌యార్డులో మంగళవారం రాత్రి జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూతలపాటి వెంకట శివరావు తన స్థాయికి మించి మాజీ ఎమ్మెల్యేలు కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఆంజనేయులను విమర్శించడం సరికాదన్నారు. గత ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన ఇసుక ద్వారా శ్రీధర్ లక్షల కోట్లు వెనకేశారని, పాసు పుస్తకాలపై అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న నీవు ప్రస్తుత ప్రభుత్వంలో ఎమ్మెల్యే శంకరరావు ఇసుకను అమ్ముకుంటూ కోట్లు సంపాదించడం కనిపించలేదా అని విమర్శించారు. ఎమ్మెల్యే శంకరరావుకు నీవు కోవర్ట్‌గా వ్యవహరించడం వల్లే నిన్ను తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేశారన్నారు. టిడిపి నాయకులను, పార్టీని విమర్శిస్తే తగిన బుద్ధి చెప్తామని, పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.కాశయ్య, ఎన్.సదాశివరావు, షేక్.బాషా, ఎ.నాగేశ్వరరావు, టి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



**బెల్లంకొండ, మార్చి 1 ప్రభాతవార్త :** మండల ఓసి అంగన్‌వాడీ కేంద్రం నందు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, వడదెబ్బ నివారణ గురించి అవగాహన కల్పించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగినన్ని నీరు, మజ్జిగ, నిమ్మరసం, చెరుకురసం, సీజన్లో లభించే పళ్ళు, తాటిముంజలు, కొబ్బరిబొండా నీరు తీసుకోవాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టికాహారం గురించి, ఆహార పదార్థాలు సమాన పాళ్ళలో తగిన మోతాదులో తీసుకోవడం బలకరమైన, బలవర్ధకమైన, పోషక విలువలు గల ఆహారం సమ పాళ్ళలో తీసుకోవాలన్నారు. మన ఆరోగ్యం గృహ వైద్యం గురించి నిమ్మరసం ఒక చిటికెడు ఉప్పు ఒక స్పూను చక్కెన కలిపి త్రాగాలన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయుష్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అంగన్‌వాడీ టీచర్ ఆయేషా పారి, కోటేశ్వరమ్మ, హనుమంతరావు నాయక్, యోగా టీచర్లు పాల్గొన్నారు.

## వివేకా హత్యలో హంతకులను వెంటనే శిక్షించాలి

**ఎ కొండూరు, మార్చి 1, ప్రభాతవార్త :** వివేకానందరెడ్డి క్రూర హత్యతో రాష్ట్ర ప్రజలకు వైసిపి ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందని సిబిఐ విచారణలో వెల్లడవుతున్న నిజాల వల్ల రాష్ట్ర ప్రజలు ఈ దారుణ హత్యతో బిక్కుమంటూ భయం గుప్పెట్లో కాలం వెళ్లదీస్తున్నారని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగనాసుర రక్తచరిత్ర బహిరంగ ప్రతులను విడుదల చేస్తూ బుధవారం ప్రెస్‌మీట్‌లో ప్రదర్శించారు. వివేకా దారుణ హత్యలో సూత్రధారులు ఎంత పెద్ద రాజకీయ స్థాయిలో ఉన్నా వారికి శిక్ష పడకపోతే నరహంతకులు రాష్ట్రంలో విచ్చలవిడిగా రెచ్చిపోయి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ధన, మాన, ప్రాణాలకు రక్షణ ఉండాలంటే వివేకా హత్య కేసులో నిందితులు, నేరస్తులకు వెంటనే శిక్ష విధించాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సిబిఐ నిష్పక్ష విచారణ పట్ల కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, జిల్లా ఎస్సీ సెల్ కార్య నిర్వాహణ కార్యదర్శి ఎం ఏలియా బాబు, మండల టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు, ఎం.హరిబాబు, ఎస్సీ సెల్ ఉపాధ్యఓఉడు టి.గణేష్, మాధవరం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి.సుబ్బారావు, కార్యదర్శి కృష్ణ, చంటి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మెడికల్ కళాశాలలలో ఎలాంటి ర్యాగింగ్ వేధింపులు ఉండటానికి వీలులేదు

**: వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని**

**చిలకలూరిపేట, మార్చి1, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో మెడికల్ కళాశాలలలో ఎలాంటి ర్యాగింగ్ వేధింపులు ఉండటానికి వీలులేదు అని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో మెడికో ఆత్మహత్య ఘటన నేపద్యంలో మంత్రి విడదల రజిని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంగళగిరి వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ విషయంలో అన్ని మెడికల్ కళాశాలలు కఠినంగా ఉండాలని స్పష్టం చేశారు. మెడికోలపై ఎక్కడా, ఎలాంటి వేదింపులు ఉండటానికి వీలులేదని మంత్రి పేర్కొన్నారు. ర్యాగింగ్ సమస్య పరిష్కారానికి ఆయా కళాశాలలు తీసుకోవలసిన చర్యల గురించి మంత్రి రజిని వివరించారు. ఈ సమావేశంలో డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వినోద్‌కుమార్, వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటి విసి బాబ్జి, రిజిష్టార్ రాధికారెడ్డి, మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.



### పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

## పుచ్చ కాయలకు పెరుగుతున్న గిరాకీ..

**యడ్లపాడు, మార్చి 1, ప్రభాతవార్త :**

గత కొన్ని రోజుల నుండి ఎండలు తీవ్రతరమవటంతో శీతల పానియాల వైపు ప్రజలు దృష్టి సారిస్తున్నారు. మార్చి మాసం అరంభంలోనే ఎండలు మండుతున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలో పుచ్చకాయల వ్యాపారం జోరందుకుంది. ప్రధాన కూడలిలలో ఇప్పటికే పుచ్చకాయల వ్యాపారులు అధిక సంఖ్యలో దిగుమతి చేసుకున్నారు. గత సంవత్సరం 5రూపాయలు అమ్మిన పుచ్చకాయ ముక్క ప్రస్తుతం 10రూపాయలు ధర పలకటం విశేషం. కాయ సుమారు 70 నుండి 150రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. టన్ను పుచ్చకాయలు 13వేల నుండి 15వేల వరకు ధర పలుకుతున్నట్లు పలువురు వ్యాపారస్తులు చెబుతున్నారు. ఒక లారీ లోడుకు సుమారు 12 నుండి 14 టన్నుల పుచ్చకాయలు దిగుమతి అవుతాయని, వాటిలో సైజుల వారీగా ఎంపిక చేసుకొని విక్రయాలు జరుపుతామని వ్యాపారస్థులు చెబుతున్నారు. గత సంవత్సరం కన్నా ఎండలు ముందుగా రావటంతో ఈ సంవత్సరం పుచ్చకాయ వ్యాపారం లాభాలు కురిపిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఒక్కొక్కసారి కాయలు పైకి బాగానే ఉన్నా లోపల పండ కుండా పాడయిపోతాయని, ఆ సమయంలో రిటైలర్లు డబ్బులు ఎగ్గొడతారని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. ఏదిఏమైనా పుచ్చకాయ ప్రేమికులు ఈ ఏడాది అధిక ధరలు వెచ్చించాల్సిన పరిస్థితి కనబడుతుంది. కాయలు తినాలనుకునేవారు ముక్కలతో సరిపెట్టుకోవాల్సిందేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మండలంలో రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు బెంబేలెత్తిస్తున్నాయి. ఇప్పుడే ఇట్లా ఉంటే రానున్న ఏప్రియల్, మే మాసాలలో పరిస్తితి ఎలావుంటుదో నున్న భయంగా వుందని పలువురు ప్రజానీకం అంటున్నారు.



## చికిత్స పొందుతున్న మహిళకు ఫించన్ అందజేత



**పొన్నూరు, మార్చి 1, ప్రభాతవార్త:**

చుండూరు మండలం, మోదుకూరు గ్రామానికి చెందిన తంగెళ్ళ భారతమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతుంది. ప్రభుత్వం ప్రతి నెలా అందజేసే సామాజిక ఫించన్‌ను పంచాయితీ కార్యదర్శి హేమలత, వెల్ఫేర్ అసిస్టెంట్ దేవగీత సహకారంతో వాలంటీర్ కాకర్లమూడి వెంకటేశ్వరమ్మ గుంటూరు వైద్యశాలకు వెళ్ళి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న భారతమ్మకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా భారతమ్మ బంధువులు వాలంటీర్‌కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వాలంటీర్లు ఉండడం వల్ల సకాలంలో ఫించన్‌దారు వద్దకు వచ్చి నగదును అందజేస్తున్నారని, ఇది శుభపరిణామమని, ప్రభుత్వం యొక్క చర్యకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శాంతి భద్రతలపై అప్రమతంగా ఉండండి

**జిల్లా ఎస్.పి.రాహుల్‌దేవ్‌శర్మ**



**చాట్రాయి, మార్చి1, ప్రభాతవార్త**

శాంతి భద్రతలపై పోలీసులు అప్రమతంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్.పి. రాహుల్‌దేవ్‌శర్మ చెప్పారు. బుధవారం ఆయన చాట్రాయి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని విధి నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యంగా గ్రామ సచివాలయాలలో గ్రామీణ మహిళా సంరక్షణ కార్యదర్శిలు సక్రమంగా పనిచేసి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులను ముందుగానే గుర్తించి వారి నివేదిక ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఉంచాలని సూచించారు. రాత్రి సమయంలో దొంగతనాల నివారణకు బీట్ సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. గతంలో నేరచరిత్ర కల్గిన రౌడీ షీటర్లు కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉండాలని అప్పుడే నేరాలు అదుపులో ఉంటాయని చెప్పారు. మారుతున్న చట్టాలకు అనుగుణంగా సిబ్బంది పనితీరు ఉండాలని అప్పుడే విధినిర్వహణలో మంచి పేరు సంపాయించుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు. కోడిపందాలు, పేకాటలపై పూర్తిస్థాయిలో నిఘా ఉండాలని ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యటనలు చేసి సమాచారం రాబట్టుకునేవిధంగా ఎస్.ఐ. ఫోన్ నెంబరు ప్రతి గ్రామంలో ఉండాలని చెప్పారు. రికార్డులు పరిశీలించి ఎప్పటికప్పుడు చార్జిషీట్లు ఫైల్ చేయాల్సిన భాద్యత సంబందిత ఎస్.ఐ.పై ఉందని చెప్పారు. గంజాయి, గుట్కా, కాపుసారా అక్రమ వ్యాపారాలపై కూడా పోలీసుల నిఘా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సర్కిల్ ఇనస్పెక్టరు అంకబాబు, చాట్రాయి ఎస్.ఐ. ప్రతాప్‌రెడ్డి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌వలీ బాబా ఉర్సు-గంధ మహోత్సవానికి భక్తులతో నిజాంబ




**వేమూరు, మార్చి 1, ప్రభాతవార్త :** విజయనగరం బాబా మెట్టలో వేంచేసి వున్న హజరత్ సయ్యద్ బాబా ఖాదర్ వలీ (ర.అ) ఎ కొండూరు మండలం చీమలపాడు నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా గురువు ఆశీస్సులతో వేమూరు మండలం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ నుండి బాబా వారి భక్తులతో దర్బార్ నిర్వాహకులు అతామొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ గురు, శుక్ర శనివారాలు నిర్వహించే ఉర్సు గంధ మహోత్సవానికి గందం, చాదర్‌లతో భక్తులతో బయలుదేరి బస్సుల్లో కార్లల్లో బుధవారం బయలుదేరి వెళ్లారు. ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది ఈ ఉర్స్ - గంద మహోత్సవంలో కులమతాల కతీతంగా బాబా వారి భక్తులు పాల్గొని పునీతులై తమ కోర్కెలు, మొక్కుబడులు తీర్చుకుంటారని, భారతదేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు లంగర్ షరీఫ్ ఏర్పాట్లు చేయనున్నట్లు జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్ అతామొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ తెలిపారు.

# కిమ్ రాజ్యంలో మరో అరాచకం విదేశీ సినిమాలు చూస్తే అయిదేళ్ల జైలుశిక్ష!


**ప్యాంగాంగ్, మార్చి 1:** ఉత్తరకొరియా అధినేత పైత్యం రోజురోజుకు ముదిరిపోతోంది. విచిత్రమైన ఆంక్షలు, వింత నిర్ణయాలతో ప్రజలను బందీలుగా చేస్తూ వారి స్వేచ్ఛను హరిస్తున్నారు.



బయట ప్రపంచంతో దాదాపు సంబంధాలు తెగిపోయి అక్కడి ప్రజలు జైలు పక్షుల్లుగా బతుకుతున్నారు. నియంత కిమ్ జోంగ్ ఉన్ విపరీత పోకడలతో జనం విసుగెత్తిపోతున్నారు. తాజాగా, కిమ్ దృష్టి హాలీవుడ్ సినిమాలపై పడింది. ఈ సినిమాల ప్రభావంతో ఎవరైనా తనపై తిరుగుబాటు చేస్తే పరిస్థితి చేజారుతుందనే అనుమానంతో ఏకంగా నిషేధం విధించారు. ఈ విషయంలో ఎవరైనా ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ పిల్లలు హాలీవుడ్ లేదా విదేశీ సినిమాలను చూస్తూ దొరికితే తల్లిదండ్రులను జైలుకు పంపుతామని ప్రకటించారు. మొదటి తప్పుగా తల్లిదండ్రులను కార్మిక శిబిరాలకు తరలించి, ఆరు నెలలపాటు అక్కడే ఉంచుతారు. పిల్లలకు సైతం అయిదేళ్ల శిక్ష విధించి శిబిరాలకు పంపుతామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఉత్తరకొరియా విశిష్టత గురించి తెలియజేయాలని, అలాకాకుంటే వారు కిమ్ అనుసరించే సామ్యవాద వ్యతిరేకులుగా మారే ప్రమాదం ఉందని అధికారులు వ్యాఖ్యానించారు. అయితే ఇంతకుముందు ఇటువంటి నేరాల్లో దోషులుగా తేలిన తల్లిదండ్రులు కఠినమైన హెచ్చరికతో సరిపెట్టుకునేవారు. గతంలో దక్షిణ కొరియా సినిమాల క్యాసెట్లతోదొరికిన ఇద్దరు బాలలకు మరణశిక్ష విధించినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఎవరైనా అశ్లీల వీడియోలు, పోర్న్ సినిమాలు చూస్తున్నట్లు సమాచారం వస్తే కాల్చి చంపాలని గత నెలలో ఆదేశాలు వెలువడ్డాయి. ఈ ఆంక్షలు కేవలం విదేశీ సినిమాలకే పరిమితం కాదు. డ్యాన్సులు చేయడం, పాటలు పాడటం కూడా నేరమే. దక్షిణ కొరియా వంటి దేశాలకు చెందిన డ్యాన్సులు చేస్తే ఆరునెలల జైల్లో వేస్తారు. కిమ్ సరికొత్త ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు తమకు ఇష్టమైన విదేశీ సినిమాలు చూడలేకపోతున్నామన్నారు.

# ఐక్యరాజ్యసమితిలో నిత్యానంద దేశం

## భారత్‌పై పలు ఆరోపణలు



**న్యూయార్క్, మార్చి 1:** తనను తాను ఆధ్యాత్మిక గురువుగా ప్రకటించుకున్న వివాదాస్పద నిత్యానంద మరోసారి వార్తల్లోకి వచ్చారు. భారత్ నుంచి పరారైన ఆయన నాలుగేళ్ల కిందట కైలాస్ పేరుతో ఏకంగా ప్రత్యేక దేశాన్ని సృష్టించుకున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ దేశం కోసం ప్రత్యేకంగా కరెన్సీని కూడా నిర్ణయించడం గమనార్హం. తాజాగా, తనదేశం తరఫున ఇద్దరు ప్రతినిధులను ఐక్యరాజ్యసమితి సమావేశాలకు నిత్యానంద పంపారు. కైలాస దేశ ప్రతినిధిగా హాజరైన ఓ మహిళ నిత్యానందను భారత ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించడం గమనార్హం. ఫిబ్రవరి జెనీవాలో జరిగిన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆమె తనను తాను విజయప్రియ నిత్యానందగా పరిచయం చేసుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువుల కోసం తొలి సార్వ భౌమ దేశం కైలాస ఏర్పాటు చేసిన నిత్యానంద హిందూ సంప్రదాయాలను, నాగరికతను పునరుద్ధరిస్తున్నారు. ఆది శైవ దేశీయ వ్యవసాయ తెగలతో సహా హిందూమతంలో 10,000 సంప్రదాయాలు ఉన్నాయి. కైలాస తరఫున తాను ఐక్యరాజ్య సమితిలో శాశ్వత ప్రతినిధిగా నియమితులైనట్లు విజయప్రియ చెప్పడం గమనార్హం. కైలాస దేశంలో పద్ధతులు పురాతన హిందూ సంప్రదాయాలు, పరిష్కారాలతో పాటు ప్రస్తుత హిందూ సూత్రాలకు అనుగుణంగా ఉంటాయి. ఇది స్థిరమైన అభివృద్ధితో చాలా విజయవంతమైనది. హిందూ మతం సంప్రదాయాలు, జీవనశైలిని పునరుద్ధరించినందుకు కైలాస అత్యున్నత పీఠాధిపతి వేధింపులను ఎదుర్కొంటున్నారు. మానవహక్కుల ఉల్లంఘనకు గురయ్యారు. అతను బోధనలపై నిషేధం కొనసాగుతోంది. మాతృదేశం నుంచి బహిష్కరింపబడ్డారు అని విజయప్రియ అన్నారు. కైలాసానికి చెందిన రెండు మిలియన్ల హిందువులపై జరుగుతోన్న హింసను నిరోధించడానికి జాతీయంగా, అంతర్జాతీయంగా అమలవుతున్న చర్యలను తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిని కోరారు. అనంతరం కైలాస నుంచే వచ్చిన మరో ప్రతినిధి ఇఎన్‌కుమార్ సైతం మాట్లాడారు. తనను తాను చిన్న రైతుగా పరిచయం చేసుకున్నాడు. ఈ సందర్భంగా భారత్‌లోని చట్టాలు దేశీయ వ్యవసాయ పద్ధతులపై చాలా పరిమితులను ఎదుర్కొంటున్నాయని ధ్వజమెత్తారు. అయితే ఈ దేశాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిందా? లేదా? అనేది ఇంకా స్పష్టత లేదు. అత్యాచారం, అపహరణ వంటి పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిత్యానందపై భారత్‌లో నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ అయింది. 2019లో దేశం నుంచి పారిపోయిన నిత్యానంద 2020లో ఈక్వెడార్ తీరానికి దగ్గరలోని ఓ ద్వీపాన్ని తీసుకుని దానిని కైలాస దేశంగా ప్రకటించారు.

# జిఎస్టీ ఫిబ్రవరి రాబడులు 1.49 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, మార్చి 1:** వస్తుసేవలపన్ను రాబడులు ఫిబ్రవరి నెలలో 1.49 లక్షలకోట్లుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదేనెలలో వచ్చిన 1.33 లక్షలకోట్లకంటే 12శాతంపెరిగినట్లు కేంద్ర పరోక్షపన్నులబోర్డువివరించింది. దీనితో జిఎస్‌టి నెలవారీ రాబడులు వరుసగా 12 నెలలనుంచి 1.4 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. అయితే ఈ ఏడాదిజనవరి నెలలో వచ్చిన వసూళ్లకంటే ఫిబ్రవరి నెల జిఎస్టీ వసూళ్లు తక్కువగా ఉన్నాయి. జనవరిలో 1.56 లక్షలకోట్లుగా నమోదయింది. ఒకదశలో 1.68 లక్షలకోట్లు కదూఆ నమోదయింది. మొత్తం రాబడుల్లో సిజిఎస్‌టి 27,662 కోట్లుకాగా రాష్ట్రాల జిఎస్‌టి 34,915 కోట్లుగా ఉంది. ఐజిఎస్‌టి 75,609 కోట్లుగా ఉంది. ఆ మొత్తంలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తులపై వసూలుచేసిన మొత్తం 35,689 కోట్లు కూడా ఉంది. ఇక సుంకాలపరంగాచూస్తే 11,931 కోట్లువరకూ వసూలయింది. వీటిలో దిగుమతి ఉత్పత్తులపైనే 792 కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈనెలలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తుల రాబడులు దేశీయ లావాదేవీలకంటే ఆరుశాతం ఎక్కువ ఉన్నాయి. దేశీయ లావాదేవీలు 15శాతంవరకూ ఉన్నాయి. ఈనెలలోనే అత్యంత భారీ మొత్తం 11,931 కోట్లు సుంకం రూపంలో వసూలయినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

# భార్య వేధింపులు తాళలేక విడాకులు భరణం కోసం కిడ్నీ అమ్మకానికి పెట్టిన బాధితుడు

**పాట్నా, మార్చి1:** భార్య వేధింపులతో విసిగి వేసారిపోయిన ఓ యువకుడు ఆమెకు విడాకులు ఇవ్వాలని నిశ్చయించుకున్నాడు. విడాకులు ఇవ్వాలంటే తనకు రూ.10లక్షలు భరణం ఇవ్వాలని సదరు భార్య డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో పోలీసులు, అధికారులను కలిసి తనకు సాయం చేయాలని వారిని వేడుకున్నాడు. అయినా సమస్యకు పరిష్కారం లభించలేదు. దీంతో చివరకు తన కిడ్నీని అమ్మేసి అయినా ఆమెను వదిలించుకోవాలని నిర్ణయానికి వచ్చాడు. ఈ నేపథ్యంలో కిడ్నీ అమ్ముతానంటూ బ్యానర్ పట్టుకుని పక్క రాష్ట్రంలో తిరుగుతున్నాడు. ఈ ఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటుచేసుకుంది. బాధితుడు బీహార్‌కు చెందిన వ్యక్తి. కిడ్నీ అమ్మకానికి సిద్ధంగా ఉంది. మార్చి 21న ఆత్మాహుతి కార్యక్రమం అంటూ బ్యానర్ రాసిపెట్టడం గమనార్హం. వివరాల్లోకి వెళితే బీహార్ రాజధాని పాట్నాకు చెందిన సంజీవ్




ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తుంటాడు. అతడికి ఆరేళ్ల కిందట వివాహం జరిగింది. పెళ్లయిన తర్వాత కొదినద రోజుల్లోనే సంజీవ్‌కు కష్టాలు మొదలయ్యాయి. భార్య తరచూ గొడవకు దిగుతూ సూటిపోటి మాటలతో వేధించేది. అంతేకాదు అతడిపైనే వరకట్న వేధింపులు కేసు పెట్టడంతో పోలీసులు అరెస్టు చేశారు. బెయిల్‌పై బయటకొచ్చిన అతడికి భార్య, బావమరిది, అత్తమామల నుంచి వేధింపులు రోజురోజుకు పెరిగిపోయాయి. సంజీవ్ మాట్లాడుతూ ఆరేళ్లకిందట నాకు వివాహం జరిగింది. పెళ్లయిన నాలుగు నెలల తర్వాత గర్భం దాల్చిన నా భార్యకు అత్తమామలు అబార్షన్ చేయించారు. దీనిపై నిలదీయడంతో గొడవపడ్డారు. అప్పట నుంచి నానా రకాలుగా వేధిస్తున్నారు. వరకట్న వేధింపుల కేసు కూడా పెట్టారు. ప్రస్తుతం బెయిల్ మీద ఉన్నారు. విడాకులు ఇవ్వాలంటే రూ.10 లక్షలు ఇవ్వాలని నా భార్య డిమాండ్ చేస్తోంది. సాయం కోసం పోలీసులు, అధికారులను అనేకమార్లు సంప్రదించినా ఫలితం లేకపోయింది. తర్వాతే విసిగిపోయి ఇలా బ్యానర్‌తో తిరుగుతున్నాను అని చెప్పాడు. మార్చి 21లోగా కిడ్నీ విక్రయిస్తే ఆ డబ్బులు ఆమెకు ఇచ్చేస్తానని, ఒకవేళ అలా జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటానని సంజీవ్ వాపోయాడు. తనకు విడాకులు తీసుకోవడం ఇష్టంలేకపోయినా నా భార్య ఒప్పుకోవడంలేదని ఆమె కోరినంత డబ్బు లేకపోవడంతో కిడ్నీ అమ్మాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. ఈ మేరకు మార్చి 21న పాట్నాలో తన ఆత్మాహుతి కార్యక్రమం ఉంటుందని పేర్కొంటూ బ్యానర్ ప్రదర్శిస్తున్నాడు. అంతేకాదు, ఆ కార్యక్రమానికి హాజరు కావాలంటూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ల పేర్లను సైతం దానిపై ఒకవైపు ముద్రించాడు. రెండోవైపు భార్య, బావమరిది, ఇతర బంధువుల ఫొటోలను సైతం వేయించాడు.

# 68 కోట్లకు చేరిన కరోనా బాధితులు 60 లక్షలకు పెరిగిన వైరస్ మృతులు

**జెనీవా, మార్చి 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈపెరుగుదల మరింత ఆందోలన కలిగిస్తోంది. బుధవారం నాటికి ప్రపంచ దేశాల్లో 68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 60 లక్షలమంది చనిపోయారు. చమరో 40,464 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో కరోనా కేసులు 24.63 కోట్లకుపైగా నమోదుకాగా 20.17 లక్షలమంది చనిపోయారు. మరో 6469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.37 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.46 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.11 లక్షలు మరణాలు సంభవించాయి. మరో 7699 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.56 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.43 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.36 లక్షలమంది చనిపోయారు. మరో 15,492 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లకేసులు ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నాయి. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.80 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు. మరో 10,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6,23కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,84,952 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,582 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,454 మంది పరిస్థితి విషమించింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,116 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,621 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.



# స్మార్ట్‌బాయ్‌గా రాహుల్ అప్పియరెన్స్

**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 4వేల కిలోమీటర్లకుపైగా సాగిన భారత్‌జోడో యాత్రలో గడ్డం మీసాలు భారీగా పెంచేసిన రాహుల్‌గాంధీ తాజాగా స్మార్ట్‌బాయ్‌గా దర్శనమిచ్చారు. హెయిర్‌కటింగ్, గడ్డం ట్రిమ్‌చేయించుకని తొలిసారి స్టైలిష్ లుక్‌లో ఉన్న ఆయన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తాను విద్యనభ్యసించిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రసంగించేందుకువెళ్లిన రాహుల్ అక్కడ సూట్‌తో స్మార్ట్‌బాయ్‌లుక్‌లో కనిపించారు. మూడురోజులపాటు రాయ్‌పూర్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరి ముగిసిన తర్వాత రాహుల్ నేరుగా యుకెకు బయలుదేరి వెళ్లారు. వారం రోజులపాటు లండన్‌లోపర్యటించనున్నారు. 52 ఏళ్ల రాహుల్ కేంబ్రిడ్జి వర్సిటీలో లెర్నింగ్ టు లిజన్ ఇన్ ద ట్వంటీ ఫస్ట్‌సెంచరీ అనే అంశంపై ప్రసంగించేందుకువెళ్లారు. రాహుల్‌ఖు ఆహ్వానిస్తూ కేంద్రబిడ్జ్ జెబిఎస్ ఈమేరకు ట్వీట్‌చేసింది. మా కేంబ్రిడ్జి ఎంబిఎ ప్రోగ్రామ్ కాంగ్రెస్ ఎంపి విపక్షనేత రాహుల్‌గాంధీని సాదరంగా స్వాగతిస్తోందని, ఆయన ఈరోజు విజిటింగ్‌ఫెలో ఆఫ్ కేంబ్రిడ్జి జెబిఎస్‌గా హాజరయి ప్రత్యేక అంవంపై ప్రసంగిస్తారని ట్వీట్‌చేసింది. మరోవైపు భారత సంతతికిచెందిన ఫెలో యూనివర్సిటీకి చెందిన కార్పస్ క్రిస్టీకళాశాల డైరెక్టర్, ట్యూటర్ గ్లోబల్ హ్యుమనిటీస్ ఇనిషియేటివ్ కో డైరెక్టర్ అయిన శృతి కపిలతో రాహుల్‌గాంధీ బిగ్‌డేటా అండ్ డెమొక్రసీ భారత్‌చైనా సంబంధాలు అనే అంశంపై ప్రత్యేక సెషన్లలో పాల్గొంటారు. బిజెపి పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని సమైక్యపరచాలన్న నినాదంతో కాంగ్రెస్ పార్టీచేపట్టిన భారత్‌ఝోడో యాత్రను గత ఏడాది సెప్టెంబరులోప్రారంభించిన రాహుల్ జనవరి 30న ముగించారు. ఈ యాత్రలోభాగంగా రాహుల్ 12 రాష్ట్రాలమీదుగా నాలుగువేల కిలోమీటర్లకుపైగా పాదయాత్రచేసాఉ. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ఇటీవల ఛత్తీస్‌ఘడ్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరీలోకూడా ప్రసంగించారు.

# ముంబై ఎయిర్‌పోర్టులో డ్రగ్స్ సబ్బుల్లో 25 కోట్ల విలువైన కొకైన్

**ముంబై, మార్చి 1:** భారతదేశంలో డ్రగ్స్ అక్రమ రవాణాపై డిఆర్ఐ, నార్కోటిక్స్ అధికారులు, ఎయిర్ పోర్టులలో కస్టమ్స్ అధికారులు ఎక్కడికక్కడ ఉక్కుపాదం మోపుతున్నా డ్రగ్స్ దందా చాపకింద నీరులాగా సాగుతూనే ఉంది. తాజాగా ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ముంబై జోనల్



యూనిట్ అధికారులు ఒక ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న 2.58 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 25 కోట్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. భారతదేశంలోని ముంబైకి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతుందని ఇంటెలిజెన్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు, ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇథియోపియో అడిస్ అబాబా నుంచి వచ్చిన వ్యక్తి ట్రాలీ బ్యాగ్‌లో 12 సబ్బులను అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేసిన డిఆర్ఐ అధికారులు అందులో డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. 25 కోట్ల విలువ చేసే కొకైన్ సోప్ బార్ల ద్వారా అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించి, ఆ వ్యక్తితో పాటు అతనికి సహాయకుడిగా ఉన్నమరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు. అయితే అతను ఎక్కడి నుంచి డ్రగ్స్‌ను ఎక్కడికి తీసుకువెళుతున్నాడు? ఎవరికి ఆ డ్రగ్స్‌ను చేరవేయబోతున్నాడు? అన్నది డిఆర్ఐ అధికారులు క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి నెల ప్రారంభంలో కూడా అడిస్ అబాబా నుంచి ముంబైకి వచ్చిన ఒక భారతీయ వ్యక్తి 3,360 గ్రాముల కొకైన్‌ను అక్రమ రవాణా చేసే ప్రయత్నంచేశారు. అప్పుడు కూడా డిఆర్ఐ అధికారులు ముంబై విమానాశ్రయంలో డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేశారు. అప్పుడు కూడా ఇదే తరహాలో 33 కోట్ల 60 లక్షల విలువైన కొనఐన్‌ను గుర్తించారు. అధికారుల కళ్లు కప్పి, ఎవరికి పట్టు పడకుండా ముంబై కేంద్రంగా డ్రగ్స్ మాఫియా డ్రగ్స్ తరలిస్తున్నట్లుగా ఇటీవల పట్టుపడుతున్న అనేక కేసులను బట్టి తెలుస్తోంది.




# గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం

## 36 మంది మృతి, 85మందికిపైగా గాయాలు

**తెంపీ, మార్చి 1:** గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో 36 మంది మరణించారు. 85 మంది గాయపడ్డారు. గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఏథెన్స్‌కు ఉత్తరాన 380కిలోమీటర్ల దూరంలో ఉన్న లారిస్సా నగరానికి సమీపంలో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. అత్యంత వేగంతో రైళ్లు ఢీకొనడంతో బోగీలు పట్టాలు తప్పాయి. ముందున్న మూడు బోగీల్లో మంటలు చెలరేగాయి. మరిన్ని బోగీలు పట్టాలు తప్పి పక్కకు పడిపోయాయి. దీంతో 36 మంది సజీవదహనమయ్యారు. ప్రమాదం జరిగినప్పునడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానిక నివాసి వాసిలిస్ పోలిజోస్ చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో అతను ట్రాన్ పక్కన నడుచుకుంటూ వెళ్తున్నాడు. 85 మంది తీవ్రంగా గాయపడినట్లు సమీపంలోని లారిస్సాలోని ఆసుపత్రి అధికారులు తెలిపారు. మంగళవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రైలు ఏథెన్స్ నుంచి బయలుదేరినట్లు స్థానికంగా తెలిసింది. గూడ్స్ రైలు థెస్సలోని నుంచి లారిస్సాకు వెళుతోంది. 1972లో లారిస్సా వెలుపల రెండు రైళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో 19 మంది చనిపోయారు. అయితే గ్రీస్ ఉన్న పురాతన రైల్వే వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై రావడంతో ఈ ప్రమాదం జరిగింది. సిగ్నలింగ్ తప్పిదంతోనే ఇది జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. 'ఇప్పుడు మా ప్రాధాన్యత గాయపడిన వారికి చికిత్స చేయడం, శిథిలాలలో తప్పి పోయిన వ్యక్తులను కనుగొనడం' అని ప్రభుత్వ ప్రతినిధి జియానిస్ ఒయికోనోమో చెప్పారు. మొత్తం 350 మందిలో 200 మంది ప్రయాణికులను బస్సుల్లో థెస్సలోనికి తరలించారు.

# భారత్ నిరుద్యోగం 7.45%కి పెరుగుదల

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్‌లో నిరుద్యోగం ఫిబ్రవరిలో 7.45శాతానికిపెరిగిందని కేంద్రం ప్రకటించింది. అంతకుముందునెల జనవరిలో 7.14 శాతంగా ఉందని భారత ఆర్థికవ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం (సిఎంఐఇ) వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు 7.93శాతంగా ఉంది. అంతకుముందునెలలో 8.55శాతంనుంచి తగ్గింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 6.48 శాతంనుంచి 7.23 శాతానికి పెరిగినట్లు సిఎంఐఇ వెల్లడించింది. తయారీ రంగం, ఉత్పత్తిరంగాలతోపాటు సేవల రంగంలో ఉన్న నియామకాలు మందిగించిందని తెలిసిందే. ఐటి కంపెనీల్లో భారీ ఎత్తున లేఆఫ్‌లు కొనసాగాయి. ట్విట్టర్, గూగుల్; మైక్రోసాఫ్ట్, ఇలా చెప్పుకుంటూ పోతే ఇంచుమించు అన్ని ఐటి సంస్థల్లోను వేలాదిగా లేఆఫ్‌లు ప్రకటించడంతో వారు మరొక కంపెనీలో చేరేందుకు అభ్యర్థులు ఎంతో కష్టపడాల్సి వచ్చింది.



# ఆప్ కొత్త మంత్రులు!

**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇద్దరు కీలక మంత్రులు జైలుకెళ్లడం, రాజీనామా చేయడం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంకు పెద్ద సవాలే. ఈ క్రమంలో కొత్త మంత్రులకు ఆప్ బాధ్యతలు అప్పగించింది. ఇద్దరు ఎమ్మెల్యేలు ఆతిషీ, సౌరభ్ భరద్వాజ. ఢిల్లీ కేబినెట్‌లో మంత్రి పదవులు చేపడతారని బుధవారం ప్రకటించింది. దీనికి సంబంధించిన పత్రాలను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉపముఖ్యమంత్రిగా వ్యవహరించిన మనీశ్ సిసోడియా 18 శాఖల బాధ్యతలను చూసుకునేవారు. మరోపక్క సత్యేందర్ ఆరోగ్య మంత్రిగా పనిచేశారు. ఆయన కొద్ది నెలలుగా జైల్లోనే ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం వారిద్దరు రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ జైళ్లకు వెళ్లిన వ్యక్తులు మంత్రులుగా ఉండడం ఏంటని విపక్షాలు విరుచుకుపడుతున్న నేపథ్యంలో ఈ రాజీనామాలు చోటుచేసుకోవడం విశేషం. ఇవి పరిపానాపరమైన నిర్ణయాలే తప్ప నేరాన్ని అంగీకరించినట్లు కానేకాదని ఆప్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఆప్ నేతల రాజీనామాలను లెఫ్టినెంట్ గవర్నర్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. ఈ పరిణామాల మధ్య ఢిల్లీలోని ఆప్ కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

# ఆస్ట్రేలియా పోలీసు కాల్పుల్లో భారతీయుడు మృతి

**ఆస్ట్రేలియా, మార్చి 1:** ఆస్ట్రేలియాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆ దేశ పోలీసులు జరిపిన కాల్పుల్లో భారతీయ యువకుడు మృతి చెందాడు. కాగా మృతుడిని తమిళనాడుకు చెందిన మహ్మద్ రెహ్మాత్తుల్లా సయ్యద్ అహ్మద్‌గా గుర్తించారు. ఇక ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం కూడా స్పందించింది. వివరాల ప్రకారం సయ్యద్ అహ్మద్ (32) బ్రిడ్జింగ్ వీసాపై ఆస్ట్రేలియాలో నివసిస్తున్నాడు. అయితే సయ్యద్, సిడ్నీ రైల్వే స్టేషన్‌లో ఓ క్లీనర్‌ను కత్తితో పొడవడమే కాకుండా అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై అటాక్ చేయబోయాడు. దీంతో పోలీసులు అహ్మద్‌పై మూడు రౌండ్లఓ కాల్పులు జరిపారు. ఈ క్రమంలో రెండు బుల్లెట్స్ అతడి ఛాతిలోకి దూసుకెళ్లాయి. అనంతరం పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించగా, సయ్యద్ అహ్మద్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడ్నీ ఎసిపి స్మిత్ మీడియాతో మాట్లాడుతూ, సయ్యద్ అహ్మద్‌పై ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదన్నారు. దీన్ని తీవ్రవాద దాడిగా తాము పరిగణించడంలేదని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు సయ్యద్ మృతిపై ఆస్ట్రేలియాలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఇది చాలా దురదృష్టకరమైన విషయమని ఆవేదక వ్యక్తపరిచింది. అలాగే విదేశీ వ్యవహారాలు, వాణిజ్య విభాగంతోపాటు పోలీసుల అధికారుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తామని పేర్కొంది.

# మాస్కోకు సమీపంలో విధ్వంసం డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరి

**కీవ్, మార్చి 1:** డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరైంది. ఎడతెరిపిలేకుండా జరిగిన దాడుల్లో దేశంలో పలుచోట్ల మౌలిక సదుపాయాలకు స్వల్ప నష్టం వాటిల్లింది. ఇంతకాలం ఉక్రెయిన్ సరిహద్దుల సమీపానికే పరిమితమైన దాడులు ఏకంగా రాజధాని మాస్కో సమీపం దాకా చొచ్చుకొచ్చాయి. ఒక డ్రోన్ మాస్కోకు 100 కిలోమీటర్ల దూరంలో విధ్వంసం సృష్టించింది. పలుడ్రోన్లను రష్యా పేల్చేసింది. మరోవైపు హాకింగ్ దెబ్బకు, రష్యా టివి, రేడియో ప్రసారాలు చాలా సేపు అంతరాయం కలిగింది. డ్రోన్ల కలకలంతో సెయింట్ పీటర్స్‌బర్గ్ విమానాశ్రయాన్ని గంటలపాటు మూసేయాల్సి వచ్చింది. ఈ దాడులన్నీ ఉక్రెయిన్ పనేనంటూ రష్యా మండిపడింది. తమపై రష్యా పూర్తిస్థాయి యుద్ధానికి దిగిన నేపథ్యంలో ఎలాంటి దాడులకైనా పాల్పడే హక్కు తమకుందంటూ ఉక్రెయిన్ నర్మగర్భ వ్యాఖ్యలతో సరిపెట్టింది.



రష్యా మిత్రదేశమైన బెలారస్‌లో ఓ వైమానిక స్థావరంపై జరిగిన డ్రోన్ దాడుల్లో రూ.2,737 కోట్ల విలువైన రష్యా నిఘా విమానంతో పాటు మరో సైనిక రవాణా విమానం, పలు వాహనాలు దెబ్బతిన్నట్లు చెబుతున్నారు. ఇది స్థానిక ఉక్రెయిన్ మద్దతుదారుల పనేనని అనుమానిస్తున్నారు.



# ముఖేష్ అంబానీ కుటుంబానికి జెడ్ ప్లస్ భద్రత

**ముంబై, మార్చి 1:** రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, అతని కుటుంబసభ్యులకు జెడ్ ప్లస్ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. ముఖేష్ అంబానీ, అతని కుటుంబం దేశంలోనే ఉన్న సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రత కల్పిస్తుందని తెలిపింది. విదేశాలకు వెళ్లినప్పుడు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రతా ఏర్పాట్లు చేయాలని కోర్టు చెప్పింది. కోర్టు ఆదేశాలతో ముఖేష్ అంబానీ కుటుంబానికి భారత్‌తో పాటు ఇతర దేశాల్లో కూడా జెడ్ ప్లస్ సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహించే కమాండోలు వారికి రక్షణగా నిలవనున్నారు. అయితే అత్యంత ఖరీదైన జెడ్ ప్లస్ కేటగిరీకి అయ్యే ఖర్చు ముఖేష్ అంబానీయే భరించాలని సుప్రీంకోర్టు మురారి, జసిస్టస్ అహ్సనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల కాలంలో ముఖేష్ అంబానీ ఫ్యామిలీకి బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. దీంతో భద్రత దృష్ట్యా కేంద్రం అంబానీలకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించింది. అయితే వీరికి భద్రత కల్పించడంపై దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ హైకోర్టుల్లో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి భద్రతకు ముప్పు పొంచి ఉన్నప్పునడు, ఆయనకు కల్పించే భద్రతను ప్రాంతానికి లేదా నగరానికి పరిమితం చేయకూడదని సుప్రీంకోర్టు తెలిపింది. ముఖేష్ అంబానీకి, ఆయన కుటుంబసభ్యులకు మన దేశంలోనూ, విదేశాల్లోనూ జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీని కోసం అయ్యే ఖర్చులను అంబానీలే భరించాలని స్పష్టం చేసింది.ఇదిలా ఉంటే గుర్తుతెలియనకు వ్యక్తి ఒకరు నాగ్‌పూర్‌లోని పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఫోన్‌చేసి ముంబయిలో ఉన్న ముకేష్ అంబాని, మెగాస్టార్లు అమితాబ్‌బచ్చన్; ధర్మేంద్రల బంగ్లాలను పేల్చివేస్తామని హెచ్చరిచడంతో నాగ్‌పూర్‌పోలీసులు అప్రమత్తం అయ్యారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 240, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,86,611

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**
**హైదరాబాద్,మార్చ్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 240 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,611కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,504 మంది కోలుకోగా 2335మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,630కి చేరగా,79,89,016 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,759కి చేరింది. అందులో 67,57,849మంది కోలుకున్నారు. 71,587మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,834కి చేరింది. అందులో 40,33,245 మంది కోలుకున్నారు. 40,311మంది మరణించారు.
తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,887కి చేరింది. అందులో 35,56,742 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి వద్ద ఆర్టీసీ బస్సు మోటారు సైకిల్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు



మృతి చెందగా, మరొకరికి గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. ఆర్టీసీ బస్సు ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వస్తుండగా, జంగారెడ్డిగూడెం నుంచి కామవరపుకోట వెళ్తున్న మోటారు సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చింతలపూడికి చెందిన ఆవుల వెంకన్నను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. గాయపడిన మరో వ్యక్తి చింతల కొండలరావును జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యువకుడు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహంలో ఆందోళన చేపట్టారు. దీంతో జంగారెడ్డిగూడెం రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది.

జంగారెడ్డిగూడెం ఇన్‌ఛార్జ్ డీఎస్పీ కేవీ.సత్యనారాయణ ఏలూరు నుంచి వచ్చి సీఐ బాలసురేష్‌బాబుతో కలిసి మృతుని కుటుంబ సభ్యులతో చర్చలు జరిపారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదంటూ రోడ్డుపై మృతుని కుటుంబ సభ్యులు బైఠాయించారు. ఎట్టకేలకు మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి సాయంత్రం 6.30 గంటల సమయంలో ట్రాఫిక్ క్లియర్ చేశారు.

ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ లక్కవరం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడని సమాచారం. కాగా, మృతుడు ఏలూరులో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు తెలిసింది.

# కొత్త పిఆర్సీ విధానం వల్ల ఉపాధ్యాయుల ఉపయోగం శూన్యం

## అల్లూరి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు వై.విల్సన్‌బాబు



రాజవొమ్మంగి సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వై.విల్సన్‌బాబు

**రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త** ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న పిఆర్సీ వలన ఉపాధ్యాయులకు ఉపయోగం శూన్యమని అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు వై.విల్సన్‌బాబు అన్నారు. బుధవారం సాయంత్రం రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద యుటిఎఫ్ మండల నూతన కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి. అనంతరం జరిగిన సమావేశంలో విల్సన్‌బాబు మాట్లాడుతూ ఇటీవల పాఠశాలల ప్రిన్సిపాల్ సెక్రటరీ వారు విద్యాప్రమాణాలు, సౌకర్యాలు, నెలవారీ సిలబస్‌పై తనిఖీల్లో ప్రధానంగా చూస్తున్నారని, ఈవిషయాన్ని యుటిఎఫ్ స్వాగతిస్తుందన్నారు. కాని సెప్టెంబరు వరకూ పాఠ్యపుస్తకాలు సరఫరా చేస్తూ, బోధనేతర పనులను ఉపాధ్యాయులు చేయడం వలన బోధన లక్ష్యం ఎలా పూర్తి అవుతుందన్నారు. ప్రతీ పనిని ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతోనే సమయం సరిపోతుందన్నారు. విద్యార్థులకు ఇచ్చిన బ్యాగ్‌లు కూడా నాణ్యత లేవన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సొర్లం రాజబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్షా 45 వేల మంది సభ్యులుతో ఉన్న అతిపెద్ద సంఘం యుటిఎఫ్ అని అన్నారు. జిల్లా కార్యదర్శి ఉదయ్ మాట్లాడుతూ ఉద్యమాలు పోరాటాలతోనే విద్యారంగాన్ని కాపాడుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మండల యుటిఎఫ్ అధ్యక్షులుగా దాసరి పైడిమల్లు, ఉపాధ్యక్షులుగా పి.వి.సుబ్బారావు, తాడే లక్ష్మీప్రసన్న, జిల్లా కౌన్సిలర్లు, మండల సెక్రటరీలు ఎన్నికలు జరిగాయి. ఈకార్యక్రమంలో దాసరి పైడిమల్లు, పివి సుబ్బారావు, కె.కృష్ణ, పొట్టబోయిన రమణ, కానెం శ్రీను, మిరియాల రమేష్‌బాబు, పొట్టబోయిన మంగరాజు, చోడి సుబ్బయ్యమ్మ, బూడి శ్రీనుబాబు, రెడ్డి లక్ష్మి, గోము అప్పారావు, కోడూరి లోవరాజు, సత్యనారాయణమ్మ, బి.వెంకటలక్ష్మి, కె.శాంతిపాప, మండలంలో అందరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విషజ్వరంతో విద్యార్థిని మృతి

**చేజర్ల,మార్చి 1 ప్రభాతవార్త:** మండలంలోని ఆదూరుపల్లి ఉన్నతపాఠశాలలో 3వ తరగతి చదువుతున్న ముత్యాల ఇషిత(8) విషజ్వరంతో మృతిచెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. ఆత్మకూరు మండలం వాసిలికి చెందిన ముత్యాల నారాయణ-సుజాతలకు ఇద్దరు కుమార్తెలు . అయితే నారాయణ జీవనాధారం కోసం తమ బావ గ్రామమైన చిత్తలూరుకు వచ్చి ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. ఈక్రమంలో ప్రతిరోజూ ఇద్దరు కుమార్తెలను పాఠశాలలో వదిలి ఆటో తోలేవాడు. వారం రోజుల క్రితం పాఠశాలలోని ప్రేయర్ జరుగుతున్న సమయంలో ఇషిత కళ్ళు తిరిగి పడిపోవడంతో ఉపాధ్యాయులు మాత్రలు మింగించి కుటుంబ సభ్యులకు ఫోన్‌ద్వారా సమాచారం తెలిపారు. కుటుంబ సభ్యులు వచ్చి ఇషితను స్థానికంగా ఉన్న ఓ వైద్యునివద్ద చూపించారు. 10రోజుల క్రితం జ్వరంగా ఉండడంతో రక్తపరిక్ష చేయించగా టైఫాయిడ్ వచ్చిందని అందుకు సంబంధించిన మందులను డాక్టర్ ఇచ్చారు. రెండురోజులు వాటిని వాడగా ఇషితకు మొహం వాయడంతో జాండీస్ అయి ఉండవచ్చని లివర్ పరిక్ష చేయించమని డాక్టర్ సూచించడంతో ఇషితను సోమవారం చెన్నైకి తీసుకెళ్ళారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున ఇషిత మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయిని చిలుకోటి లక్ష్మి రాజ్యం , ఉపాధ్యాయులు ఉప్పు శ్రీరాములు , చెంచి వేణుగోపాల్ లతా మహేశ్వరి, తెలగలేని విజయలలితలు ఇషిత మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు . పాఠశాలలోని విద్యార్థులతో కలిసి మెలసి ఆడుతుండడం , విద్యలో ప్రతిభ చూపుతున్న ఇషిత మృతి పట్ల తోటి విద్యార్థులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.

# రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో విజయదుందుభి మోగించిన ఉమ్మడి కృష్ణాజట్టు

## - విజేతలకు బహుమతి ప్రధానం చేసిన మంత్రి ఆర్‌కె రోజా, ప్రభుత్వవిప్ ఉదయభాను



**జగ్గయ్యపేట, మార్చి 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, ఆయన సోదరుడు ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్ నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు మూడు రోజులపాటు హోరాహోరీగా కొనసాగి బుధవారం రాత్రి పొద్దుపోయాక ముగిశాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో కృష్ణా, వైజాక్ జట్లు తలపడగా కృష్ణా జట్టు విన్నర్స్ స్థానాన్ని కైవశం చేసుకుంది. ప్రథమ బహుమతి రూ.1 లక్షను కృష్ణాజట్టు, ద్వితీయ బహుమతిని వైజాక్ జట్టు రూ.75 వేలు, తృతీయ బహుమతిని విజయనగరం జట్టు రూ.50 వేలను, చతుర్థ బహుమతిని తూర్పుగోదావరి జిల్లా జట్టు రూ.25 వేలను గెలుచుకున్నారు. ఉదయభాను దివంగత సోదరుడు సామినేని వెంకట మల్లిఖార్జునప్రసాదు (ఎస్‌విఎం ప్రసాదు) మెమోరియల్ టోర్నమెంట్స్ పేరుతో నిర్వహించిన ఈపోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి 13 మహిళా కబడ్డీజట్లు పాల్గొన్నాయి. బుధవారం సాయంత్రం మంత్రి రోజా సమక్షంలో ఫైనల్స్ పోరు జరిగింది. తొలుత క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ మంత్రి రోజా, విమలాభాను, జెడ్‌పి చైర్‌పర్సన్ కొద్దిసేపు ఫైనల్ ్సకు వచ్చిన జట్లతో కబడ్డీ ఆడి అలరించారు. మహిళలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని, మహిళలకు రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించటం గొప్ప విషయమని ప్రభుత్వవిప్ ఉదయభాను, ఆయన సోదరుడు సామినేని రవిచంద్‌లను మంత్రి అభినందించారు. కాగా ఈసందర్భంగా తోపుడు రిక్షా కార్మికుల పోటీలు నిర్వహించి విజేతలకు యువనేత వెంకటకృష్ణప్రసాదు బహుమతి ప్రధానంచేసి ప్రభుత్వ వైద్యశాలలోని బాలింతలు, రోగులకు పండు, రొట్టెలు, పాలు పంచిపెట్టారు. కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను-విమల దంపతులు, వారి కుమార్దు నియోజకవర్గ యువజన నేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెడ్‌పి చైర్‌పర్సన్, మున్సిపల్ వైస్-చైర్మన్స్ తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా ఫిరోజ్, యార్డు ఉపాధ్యక్షులు మానేపల్లి నాగబ్రహ్మం, పలువురు వైసిపి మహిళా కౌన్సిలర్లు, కోచ్ గంటా వెంకటేశ్వర్లు, పిడి మన్నె స్వామి, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆకుల బాజి, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర, కొలగాని రాము, కఠారి ఆర్యా, ఏ భవానీప్రసాదు, చారుగుండ్ల కొండ, వేల్పుల పద్మకుమారి రవికుమార్, వైస్‌చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి, పట్టణ ఎస్‌ఐ బి వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.




వీఐటీ వైబ్రన్స్ 23 పోటీల నమూనాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# విఐటిలో నేటి నుంచి జాతీయస్థాయి సాంస్కృతిక క్రీడోత్సవాలు

**చెన్నై, మార్చి 1 ప్రభాతవార్త :** వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) క్యాంపస్‌లో ఈనెల 2 నుంచి 4వ తేదీ వరకు జాతీయస్థాయి సాంస్కృతిక, క్రీడోత్సవాలు' వైబ్రన్స్ 23' పేరిట జరుగనున్నాయి. తమిళనాడు నుంచి మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, కేరళ, పశ్చిమబెంగాల్‌తో పాటు పలు రాష్ట్రాలకు చెందిన కళాశాల, విశ్వవిదా ్యలయాల విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా చెన్నైలో బుధవారం జరిగిన సమావేశంలో వీఐటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వీఎస్ కాంచనా భాస్కరన్, అడిషనల్ రిజిస్ట్రార్ డాక్టర్ పీకే మనోహరన్ తదితరుల పాల్గొని' వైబ్రన్స్ 23' వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వీఐటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శేఖర్ విశ్వనాథన్ మాట్లాడుతూ..విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికి తీసే దిశగా' వైబ్రన్స్ 23' పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అన్నా యూనివర్శిటీ, తిరుపతి ఐఐటీ, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం సహా దేశం నలుమూలల నుంచి నుంచి 15 వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. 150 రకాల సాంస్కృతిక పోటీలు, క్రికెట్, హాకీ లాంటి 40కి పైగా క్రీడలు కూడా ఉన్నాయన్నారు. మొత్తం రూ.10 లక్షల బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. తొలిరోజు వీఐటీ వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ అధ్యక్షతన జరిగే ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా భారత్ క్రికెటర్ శివమ్ దూబే పాల్గొంటారని, గాయకుడు బెన్నిదయాల్ పాల్గొంటారని, అలాగే రెండో రోజు ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ సంగీత విభావరి ఉంటుందన్నారు.

# భార్యను 11 ఏళ్లు బంధించిన న్యాయవాది

**విజయనగరం ( ప్రభాత వార్త) :** పవిత్రమైన న్యాయవాది వృత్తిలో ఉన్న ఓ న్యాయవాది ఆ వృత్తికే కళంకం తెచ్చాడు. తన తల్లి, సోదరుడు మాటలు విని ఏకంగా 11 సంవత్సరాల పాటు తాళి కట్టిన భార్యను ఇంట్లో బంధించి బయట ప్రపంచానికి దూరం చేశాడు. చీకటి గదిలో బక్క చిక్కిన శరీరంతో 11 ఏళ్ల పాటు కఠినాతి కఠినమైన జీవితాన్ని ఆమె అనుభవించింది. తన న్యాయవాద వత్తిని అడ్డం పెట్టుకొని బయట ప్రపంచానికి, తల్లిదండ్రులకు దూరం చేసిన ప్రబుద్ధుడు గోదావరి మధుసూదన్. వన్‌టౌన్ సిఐ బి. వెంకట్రావు తెలిపిన వివరాలు ప్రకారం.. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాకు చెందిన సాయి సుప్రియను విజయనగరంలోని కంటోన్మెంట్ బాలాజీ మార్కెట్ సమీపంలో ఉంటున్న గోదావరి మధుసూదన్ 2008లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం కలిగిన అనంతరం న్యాయవాది మధుసూదన్ తన తల్లి గోదావరి ఉమామహేశ్వరితో పాటు తన తమ్ముడు మాటలు విని కట్టుకున్న భార్యను వేధించాడు. బయట ప్రపంచానికి దూరం చేస్తూ చీకటి గదిలో 11 సంవత్సరాలు పాటు బంధించాడు. బాధితురాలు కుటుంబ సభ్యులు ఎన్ని మార్లు అడిగినప్పటికీ న్యాయవాది తన వృత్తిని అడ్డం పెట్టుకొని బాధితురాలు కుటుంబ సభ్యులను బెదిరించేవాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో తమ కుమార్తె ఏమైందో తెలియక వారు నరకయాతన అనుభవించారు. సహనం కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులు ఇటీవల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఒకటవ పట్టణ పోలీసులు గతనెల 28 మధుసూదన్ ఇంటికి వెళ్లి పరిశీలించారు. తమ ఇంటిని తనిఖీ చేసే అధికారం మీకు లేదని, తనిఖీ చేసేందుకు కోర్టు ఆదేశాలు ఏమైనా ఉన్నాయా అంటూ మధుసూదన్ పోలీసులను ప్రశ్నించడంతో పోలీసులు, బాధితురాలి తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి సెర్చ్ వారెంట్ తీసుకువచ్చారు. దీంతో బుధవారం పోలీసులు న్యాయవాది మధుసూదన్ ఇంటిని తనిఖీ చేయగా సాయి ప్రియ బక్క చిక్కిన శరీరంతో చీకటి గదిలో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తూ ఓ మూలన కనిపించింది.

# శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం

## - రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



**అనంత పురం, మార్చి 1 ప్రభాతవార్త బ్యూరో:** కడప - అనంత పురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గ శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు తెలిపారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, బందోబస్తు, శిక్షణ, ఓటర్‌స్లిప్ పంపిణీ, తదితరేర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులతో రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా సమీక్షించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. కడప-అనంతపురం-కర్నూలు జిల్లాలలో పట్టభద్రుల నియోజకవర్గంలో పోటీ పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నందున బ్యాలెట్ పేపర్ సైజు విషయమై కేంద్ర ఎన్నికల సంఘం అనుమతికి పంపడం జరిగిందని, వారి నుంచి బుధవారం క ఆనీ లేదా రేపటి రోజుకు అనుమతి వస్తుందన్నారు. బ్యాలెట్ పేపర్లకు అనుగుణంగా బ్యాలెట్‌బాక్సులను కూడా సిద్ధం చేసుకోవాలని, అదనంగా కూడా ఏ ర్పాటు చేసుకోవాలని ఆర్ఓకు సూచించారు. ఈ సందర్భంగా న్యూస్ పేపర్‌తో ఒక డమ్మీ బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగించి అవి బ్యాలెట్‌బాక్సులో ఎన్ని బ్యాలెట్ పేపర్లు పడుతుందో అంచనా వేస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కలెక్టర్ వివరించారు. బ్యాలెట్ పేపర్ల ఫోల్డింగ్‌పై కూడా పోలింగ్, సమాయ పోలింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిందిగా ఆయన జిల్లా కలెక్టర్‌కు సూచించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ.. ఓటర్స్ స్లిప్పులను ముద్రించి మండలాలకు కూడా పంపిణీ చేస్తున్నామని ఈ ప్రక్రియను ఈ నెల 8వ తేదిలోపు పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే పోలింగ్, సహాయ పోలింగ్ అధికాఉలకు ఒక దశ శిక్షణ పూర్త చేశామని, మైక్రో అబ్జర్వర్లకు ఈ నెల9వ తారీఖున మరల పిఓలకు అసిస్టెట్ పిఓలకు పదో తారీఖున మరొక మారు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాలు 117 ఉన్నాయని అందులో 45 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. కౌన్సిలింగ్ సిబ్బందికి ఈ నెల 11వ తేది శిక్షణ ఇస్తున్నామని, ఇందు కోసం కౌంటింగ్ శిక్షణలో నిష్ణాతులైన ఒక డిటి, 5 మంది తహాశీల్దార్లను నియమిచామన్నారు. విజయవాడ కలెక్టరేట్ నుంచి పాల్గొన్న కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్ మాట్లాడుతూ.. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అనంతపురంలో తాము ఉన్నామని, అక్కడి నోడల్ అధికారులతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎస్పీతో బందోబస్తు ప్రణాళికపై కూడా చర్చించడం జరిగిందన్నారు. ఇక్కడ అన్ని కార్యక్రమాలు సజావుగా జరుగుతోందన్నారు. రానున్న వారంలో తాను మరొక ఎన్నికల పరిశీలకులు హరిజవహర్‌లాల్‌తో కలసి ఇతర జిల్లాలో పర్యటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రిదేవి, అసిస్టెట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, వివిధ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో జరిగిన 41వ వార్షికోత్సవం


# విద్యాలయాలు సరస్వతీ నిలయాలు

## - డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, మార్చి 1 ప్రభాతవార్త** కటిక చీకటిలో ఉషాకిరణాలతో విద్యార్థుల జీవితాల్లో వెలుగు నిచ్చేది విద్యను బోధించే సరస్వతి నిలయాలు మాత్రమే అని ముఖ్య అతిథి డిఆర్ఎం కె.వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల 41వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణంలో బుధవారం సాయంకాలం సంధ్యా సమయాన ఆహ్లాదభరిత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు, అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, తదితరులు మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో విద్య పాత్ర అత్యంత కీలకమైందన్నారు. విద్యలేని ప్రపంచం వెలుతురులేని చీకటి కోట లాంటిదని అభివర్ణించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల్లోని ప్రతిభ, సామర్థ్యాలను గుర్తించి వారి నుంచి నైపుణ్యాన్ని వెలికి తీసి, వారి అభిరుచి మేరకు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులు లేని ఒకానొక దశలో రైల్వే ఉన్నత పాఠశాలను మూసివేసేందుకు రంగం సిద్ధమైన సమయంలో ప్రిన్సిపాల్ మధుసూధనరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, నాటి రైల్వే బోర్డు చైర్మన్ అశ్వినిలోహానీ, రైల్వే జిఎం వినోద్‌కుమార్‌యాదవ్, నాఇ డిఆర్ఎం విపి సింగ్‌ల దృష్టికి పాఠశాల విశిష్టతలను వివరించి రైల్వే ఉన్నత పాఠశాల మూసివేసి ప్రమాదం నుంచి రక్షించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు పాఠశాల వార్షిక నివేదికను సభకు వివరించారు. కార్యక్రమంలో రైల్వే శాఖకు సంబంధించిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, రైల్వే మహిళా సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ప్రజా ప్రతినిధులు పాలిస్తున్నారా? పోలీసులా?

## ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు



ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ఫిర్యాదు అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు.

**జగ్గయ్యపేట, మార్చి 1, ప్రభాతవార్త :** చట్టాన్ని అమలుపర్చాల్సిన, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులే దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు బదులు పోలీసులే పరిపాలన చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, పోలీసులు తమపై దౌర్జన్యానికి పాల్పడ్డారని బుధవారం పార్టీ నాయకులు -ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ఫిర్యాదు అందజేశారు. జగ్గయ్యపేట పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసం నుండి ర్యాలీగా బయలుదేరి నిరసన వ్యక్తంచేస్తూ ఆనందసాయి మందిరం వద్దగల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలుకావటం లేదని, రాజారెడ్డి రాజ్యాంగమే నడుస్తుందనటానికి జగ్గయ్యపేట మున్సిపాల్టీలో జరిగిన సంఘటనే నిదర్శనమని అన్నారు. పోలీసులు కౌన్సిల్ హాలులోకి ప్రవేశించి కౌన్సిలర్లను అరెస్ట్‌చేసే, బయటకు నెట్టివేసే రైట్స్ లేవని అన్నారు. మార్షల్‌సతో కౌన్సిలర్లను బయటకు తీసుకురావాలేతప్ప చైర్మన్ లిఃతపూర్వకంగా కాకుండా ఫోన్‌లో సమాచారం ఇచ్చారని కౌన్సిల్ హాలులోకి పోలీసులు ప్రవేశించటం, ఎస్ఐ దౌర్జన్యంగా కౌన్సిలర్లను బలప్రయోగంతో బయటకు నెట్టివేసి జీపు ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించటం బాధాకరమన్నారు. మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తానంటూ గొప్పలు చెప్పుకునే సిఎం ప్రజాప్రతినిధులకే గౌరవం ఇవ్వలేని పరిపాలన చేస్తుండటం సిగ్గుచేటన్నారు. తమపౌ దౌర్జన్యానికి పాల్పడిన, దాడికి ప్రయత్నించిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. టిడిపి కౌన్సిలర్లు, నాయకులు శ్రీరాం ధనుంజయ (చినబాబు), ఆచంట సునీత, నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, షేక్ సత్తార్, ఖాసిం, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాదు, కళ్యాణం సోదరులు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, కంచేటి గీతారాణి, గొట్టె నాగరాజు, సామినేని మనోహర్, వేదులాపురి సైదా, కర్ల జోజి, గల్లా వైకుంఠేశ్వరరావు, అన్వర్, ఆవుల రామారావు, అట్లూరి వెంకటేశ్వరరావు, బాలాజీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులను పరిరక్షిస్తూ సమానత్వాన్ని పెంపొందించటమే లక్ష్యం

## ఎన్ఎన్‌హెచ్ఆర్ఎఫ్ జాతీయ మీడియాకు ఎన్నికైన గద్దల రాజా, గద్దల నవనూతన్



**పామిడి, మార్చి 01 ప్రభాతవార్త** మానవ హక్కులను పరిరక్షిస్తూ సమానత్వాన్ని పెంపొందించటమే మా లక్ష్యమని నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్‌పౌండేషన్ (ఎన్ఎన్‌హెచ్ఆర్ఎఫ్) జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గద్దల రాజేంద్రకుమార్ (రాజా), గద్దల నవనూతన్ పేర్కొన్నారు. ఎన్ఎన్‌హెచ్ఆర్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గద్దల రాజేంద్రకుమార్ (రాజా), గద్దల నవనూతన్‌లను జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు పదోన్నతి కల్పిస్తూ ఆసంస్థ డిజిసిఓఓ ప్రవీణ్‌కుమార్, డిజీసీఈఓ విజయ్‌మోహన్‌రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి జాన్ కాంతారావులు అందించిన నియామక ఉత్తర్వులను బుధవారం వారు మీడియా ప్రతినిధులకు విడుదల చేశారు. ఈమేరకు గద్దల రాజేంద్రకుమార్, గద్దల నవనూతన్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ దేశ వ్యాప్తింగా రాష్ట్రాలు, జిల్లాల వారిగా ఎన్ఎన్‌హెచ్ఆర్ఎఫ్ కమిటీలను రూపొందిస్తూ ఎన్నికైన ప్రతినిధులకు గుర్తింపు కార్డులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించి మానవ హక్కులను కాపాడుతూ స్వేచ్ఛాయుత సమాజాన్ని నెలకొల్పటానికి ఎన్ఎన్‌హెచ్ఆర్ఎఫ్ కృషి చేస్తుందన్నారు. ఎన్ఎన్‌హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న మమ్మల్ని జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు పదోన్నతి కల్పించటం సంతోషించదగ్గ విషయం అని మాకు అప్పిగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని తెలిపారు. ప్రజాప్రయోజనాలే ఎన్ఎన్‌హెచ్ఆర్ఎఫ్ లక్ష్యమని ఈనేపద్యంలో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్తూ మానవతా విలువలను పెంపొందించి సమాజాభివృద్ధికి పాటుపడుతామన్నారు. మమ్మల్ని ఎన్ఎన్‌హెచ్ఆర్ఎఫ్ జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు పదోన్నతి కల్పించిన డిజిసిఓఓ ప్రవీణ్‌కుమార్, డిజీసీఈఓ విజయ్‌మోహన్‌రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి జాన్ కాంతారావులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఎన్ఎన్‌హెచ్ఆర్ఎఫ్ జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌కు ఎన్నికైన గద్దల రాజ, గద్దల నవనూతన్‌లకు రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల మల్లికార్జున అభినందనలు తెలియజేస్తూ వారు జాతీయ మీడియా డిపార్ట్‌మెంట్‌ను ఉన్నతంగా తీర్చిదిద్ది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నేటి నుండి 6వరకు శతచండీ సహిత మహారుద్ర యాగం

**ఇంద్రకీలాద్రి, మార్చి 1, ప్రభాతవార్త** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఘాట్‌రోడ్డు వైపున కొండపై కొలువైయున్న లక్ష్మీగణపతి ఆలయం గోశాల మధ్య భాగములో లోక కళ్యాణార్థం శతచండీ మహారుద్ర హోమం నిర్వహించుటకు హోమశాల ఏర్పాటు చేయడమైనది. గురువారం ఉదయం 10 గంటలకు గణపతి పూజతో ప్రారంభమై సోమవారం (6) వరకు పాంచాహ్నిక దీక్షా పూర్వకముగా ఆలయ వైదిక కమిటీ సూచనల మేరకు హోమం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడమైనది. ఆలయ ఇంజనీరింగ్ విభాగముతో పాటు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఏర్పాట్లను పరిశీలించారు. ఆ క్రమంలోనే కొండపైన పొంగలి షెడ్డు, భక్తుల సౌకర్యాల పరిశీలన అనంతరం పౌర్ణమి సందర్భంగా నిర్వహించు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమ ఏర్పాట్లు ఆలయ వైదిక కమిటీతో సమీక్షించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీకృష్ణ, బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, చింతా సింహాచలం, స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది ఎక్ అఫిషియో మెంబర్ ఆర్.శ్రీనివాస శాస్త్రి, ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, ఏఈవో ఎన్ రమేష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రఖ్యాతిగాంచిన సంస్థలో 30 మంది తిరుమల విద్యార్థులకు ఉద్యోగాలు

**నరసరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త :** చెన్నైలో ప్రఖ్యాతిగాంచిన సంస్థలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఈ నెల 25న సంస్థ ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 125 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రకటించిన ఫలితాలలో 30 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు సంస్థ ప్రతినిధి రోషన్ తెలిపారు. వారికి వార్షిక వేతనం రూ.2.10 లక్షలు ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ మాట్లాడుతూ 30 మంది విద్యార్థులు ఒకే సంస్థలో ఉద్యోగాలు సాధించడం విశేషమన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో తమ కళాశాల అత్యధికంగా ఉద్యోగాలను సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీకాంత్, సాంబశివరావు పాల్గొన్నారు. విద్యార్థులను ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు అభినందించారు.



# ఎన్ఇసి కళాశాలలో మాక్ పార్లమెంట్

**నరసరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం, ఎడ్యుకేషన్ ది సొసైటీ సహకారంతో జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్‌ను బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వర రావు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, యువకేంద్రం ప్రతినిధులు కిరణ్మయి, స్టెప్ సిఈఓ ఎస్.పల్లవి, ప్రిన్సిపాల్ శ్రీనివాసకుమార్, పి.హరికృష్ణ, జె.ఎస్.సురేష్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రపంచ దేశాలలో భారతదేశం బలం యువతేనని వారు తెలిపారు. యువతకు గ్లోబలైజేషన్ కారణంగా విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. జి-20 సదస్సు లక్ష్యం ఒక భూమి, ఒక ఫ్యామిలీ, ఒక భవిష్యత్తు అని తెలిపారు. మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులను వారు అభినందించారు. చదువుతో పాటు ఇటువంటి కార్యక్రమాలలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని వారు సూచించారు.



# వరసిద్ధి వినాయక ప్రతిష్ఠ మహోత్సవం

**నరసరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త :** పట్టణంలోని రెడ్డినగర్‌లో నూతనంగా నిర్మించిన వరసిద్ధి వినాయకస్వామి మహా ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికారు. ధ్వజస్తంభం, నవగ్రహాల పూజ తదితర ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరసిద్ధి వినాయకస్వామి దేవాలయ నిర్మాణం ఎంతో శ్రద్ధతో నిర్మించారని తెలిపారు. పవిత్రమైన ఆలయ నిర్మాణంతో నియోజకవర్గ ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ఎంతో వ్యయంతో ఆలయం నిర్మించిన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డినగర్ పెద్దలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ప్యాకేజీలకు అలవాటు పడిన నువ్వా మమ్మల్ని ప్రశ్నించేది

### టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

**మాచర్ల, మార్చి 1 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ప్రతి పనికి ప్యాకేజీకి అలవాటు పడిన నువ్వా మమ్మల్ని ప్రశ్నించేది అంటూ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మండిపడ్డారు. బుధవారం దుర్గి మండలం ఓబులేశునిపల్లె వద్ద ఆయ విలేకరులతో మాట్లాడారు. ప్రజలను మోసం చేసి అప్పనంగా ఆస్థులు కూడబెట్టుకున్న చరిత్ర నీది.. ప్రజల కోసం ఆస్థులు అమ్ముకున్న చరిత్ర తమదని అన్నారు. బెదిరించి, హత్యలు చేస్తే బెదిరిపోయే వాళ్లం మేం కాదంటూ హెచ్చరించారు. విగ్రహాల దొంగతనంలో నువ్వు నిందితుడివి కాదా అని ప్రశ్నించారు. గతంలో నా మద్దతు కోసం నువ్వు వెంపర్లాడలేదా అని పశ్నించారు. రాహువు, కేతువు మాదిరిగా దుష్ట గ్రహాలుగా నువ్వు, నీ తమ్ము మారారన్నారు. డబ్బే ధ్యేయంగా పనిచేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో అసలు అభివృద్ధి ఎక్కడ ఉందన్నారు. వెన్నుపోటు చరిత్ర నీదంటూ మండిపడ్డారు. 2009కు ముందు నీ ఆస్థి ఎంత.. ఇప్పుడెంతో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన వెంట కుర్రి శివారెడ్డి, బుజ్జి, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పుల్లయ్య తదితరులు ఉన్నారు.



# టీడీపీ నేతలు బరితెగిస్తున్నారు

### చికిత్స పొందుతున్న వైసీపీ నేత శ్రీకాంత్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, మార్చి 1 ప్రబాతవార్త:** తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గంలో బరితెగిస్తున్నారని వైసీపీ కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన చిరుమామిళ్ల శ్రీకాంత్ టీడీపీ నేతలు దాడి చేసి గాయపరిచారు. తీవ్ర గాయాలతో నరసరావుపేటలోని జీవీఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శ్రీకాంత్‌ను ఆయన పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని శ్రీకాంత్‌కు బరోసానిచ్చారు. దాడి చేసిన వారిని వెంటే అరెస్ట్ చేయాలని కోరారు. వైసీపీ కార్యకర్తలను టార్గెట్ చేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగడాలు చేస్తూ దాడులకు పాల్పడడం సరికాదన్నారు. శ్రీకాంత్ వైద్య వివరాలను వైద్యుడు సుధీర్ భార్గవ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పీఆర్కే వెంట మాజీ ఎంపీపీ పంగులూరి వెంకటనరసయ్య, ఓగూరి రామయ్య, రామిదేని ఆంజేయులు, వాల్మీకి నరేంద్ర, కరీం తదితరులు ఉన్నారు.



# రైతులకు అందుబాటులో లేని వ్యవసాయ శాఖ అధికారులు

**కారంపూడి, మార్చి 1 ప్రభాతవార్త:** ప్రతి రోజూ వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాల్సి ఉండగా, కార్యాలయం వైపు కూడా కన్నెత్తి చూడని పరిస్థితి కారంపూడిలో చోటుచేసుకుంది. గత పదిరోజులుగా వ్యవసాయ సిబ్బంది కార్యాలయానికి రాకపోవడంతో రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ ప్రదిక్షణలు చేస్తున్నారు. రబీ సీజన్ ప్రారంభమై రైతులు రెండో పంట వరిని సాగు చేస్తూ మరో వైపు మిర్చి పంటకు బొబ్బర తెగులు వస్తుందంటూ రైతులు తెలుపుతున్నారు. సలహాల కోసం కార్యాలయానికి వస్తే అధికారులు అందుబాటులో ఉండడం లేదని తెలుపుతున్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల పరిస్థితి దారుణంగా మారింది. కేందాలకు రావాల్సిన సిబ్బంది కూడా సక్రమంగా రావడం లేదని, పర్యవేక్షించాల్సిన అధికారులు కార్యాలయానికి రాకుండా రైతు భరోసా కేంద్రాలు ఎలా చూస్తారని గ్రామాల్లో విమర్శలు వస్తున్నాయి. వ్యవసాయశాఖాధికారులు ఇప్పటికైనా కార్యాలయంలో అందుబాటులో ఉండి రైతులకు సూచనలు, సలహాలు అందించాలని కోరుతున్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**గురజాల, మార్చి 1 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గురజాల ఎమ్మెల్యే కాసు మహేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 8వ వార్డులో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ ఛైర్మన్ బడేజాని, మన్యం ప్రసాద్, వైసీపీ మండల కన్వీనర్ గాంధీ, అన్నారావు, కర్ర చిన కోటేశ్వరరావు, నాగుల్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# టైలర్స్‌కు ఘన సన్మానం

**మాచర్ల, మార్చి 1 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు ఆధ్వర్యాన బుధవారం మాచర్ల పట్టణంలో జాతీయ టైలర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్లు గఫూర్, సుజాతలను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, ఒరుగంటి చెన్నకేశవరావు, ఏడుకొండలు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు

**మాచర్ల, మార్చి 1 ప్రభాతవార్త: త**మ బంధువు చనిపోతే గ్రామంలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని వెల్దుర్తి మండలం గుండ్లపాడు టీడీపీ నేతలు అన్నారు. బుధవారం మాచర్ల పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడారు. గుండ్లపాడులో తోట చంద్రయ్య అనే మా బంధువు మరణించారని, అతన్ని కడసారి చూసేందుకు తామంతా గ్రామానికి బయలుదేరగా మార్గ మధ్యంలో పోలీసులు అడ్డగించారని చెప్పారు. తమలో ఒకరిద్దరిని మాత్రమే పంపుతామన్నారన్నారు. అయితే ఒకరిద్దరిమే వెళ్తే తమపై దాడి చేస్తారని, అందరినీ పంపాలని కోరగా, పోలీసులు ఒప్పుకోలేదని అన్నారు. పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో జవిశెట్టి వెంకటేశ్వర్లు, తోట డిల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

**యడ్లపాడు, మార్చి 1, ప్రభాతవార్త : మం**డల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశము ఈ నెల 9వ తేది ఉదయం 11గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు పిడతల ఝాన్సీ సాగర్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించటం జరుగుతుందని మండల అభివృద్ది అధికారి వై హనుమారెడ్డి తెలిపారు. కావున సదరు సమావేశమునకు మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులందరూ తప్పక హాజరు కావలసినదిగాను, మరియు మండలములోని వివిధ శాఖల అధికారులందరూ వారి వారి శాఖల యొక్క పూర్తి సమాచారముతో సమావేశానికి విధిగా హాజరు కావలసినదిగా కోరడమైనదన్నారు.

# అత్యాచారానికి గుర్రై మృతిచెందిన మైనర్ బాలిక కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత

**తాడేపల్లి, మార్చి 1,ప్రభాతవార్త : తా**డేపల్లి ఎన్టీఆర్ కరకట్టకు చెందిన మైనర్ బాలిక ఎస్తేరు రాణి ఈనెల 12వ తేదిన కామాంధుడి చేతిలో అత్యాచారానికి గుర్రై మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఎస్తేరురాణి కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిన రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను బుధవారం తాడేపల్లి తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ మైనర్ బాలిక ఎస్తేరురాణి పై జరిగిన ఘటన ఎంతో బాధాకరమని సభ్య సమాజం తలదించుకునేలా అత్యాచారం జరిగిందన్నార. ఆమె తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో పూర్తిస్థాయిలో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారని, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ చేతుల మీదుగా మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో అద్దెఇంట్లో నివశిస్తున్న నేపథ్యంలో ఇంటి స్థలాన్ని కూడా మంజూరు చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. తాడేపల్లి తహసీల్ధార్ నాగిరెడ్డి, వైసీపీ నాయకులు ఈదులమూడి డేవిడ్‌రాజు, బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జగనన్నతోనే సంక్షేమ విప్లవం

### : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అచ్చంపేట, మార్చి 1 ప్రభాతవార్త :** పేదల క్షేమం కోసం కష్టపడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ విప్లవం సాధ్యమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండలం కోనూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి తమ ప్రభుత్వ హయాంలో మూడేళ్ళలో అందిన సంక్షేమం, చేసిన అభివృద్ధి గురించి వివరించారు. సంక్షేమ వివరాలతో కూడిన కరపత్రాలు అందించారు. గ్రామంలో ఏవైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్దానికులు సూచించిన సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ మూడేళ్ళలో అన్ని వర్గాలకు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. తాము చేసిన దాంట్లో కనీసం పది శాతమైనా గత ప్రభుత్వంలో చేరా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వ పాలనలో అందిన సంక్షేమం, జరిగిన అభివృద్ధి ప్రజలు గమనించాలని కోరారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు విరబూస్తున్నాయన్నారు. పేదల కోసం కష్టపడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.



**కోనూరులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ శంఖుస్థాపన, అంగన్‌వాడీ భవనం ప్రారంభం**
**: నంబూరు శంకరరావు**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట మండలం కోనూరులో పర్యటించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఇటీవల మరణించిన వైకాపా ముఖ్య నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యేను సన్మానించుకోవాలన్న కల తీరకుండానే పసుపులేటి శ్రీనివాసరావు మరణించారు. ఆ కలను ఆయన సోదరుడు పసుపులేటి జాలయ్య తీర్చారు. ఎమ్మెల్యేని వెండి కిరీటంతో సన్మానించి ఖడ్గాన్ని అందించారు.

# మర్రి రాజశేఖర్‌కు ఘనసత్కారం

**చిలకలూరిపేట, మార్చి1, ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యులుగా మర్రి రాజశేఖర్‌కు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించిన నేపథ్యంలో గుంటూరు రీజినల్ కో ఆర్డినేటర్ కార్యాలయంలో బుధవారం పర్చూరు నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి రావి రామనాథం, నియోజకవర్గ వైసిపి నాయకులు రాజశేఖర్‌ను కలిసి సత్కరించి అభినందనలు తెలియచేశారు.



# అక్రమ మైనింగ్ తవ్వకాలుచేస్తే వాటిపై కఠిన చర్యలు తీసుకుంటాం

### : మైనింగ్ అధికారి సత్యనారాయణ

**చిలకలూరిపేట, మార్చి1, ప్రభాతవార్త: బొ**ప్పూడి గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 324పార్ట్513లో మైనింగ్ అక్రమ తవ్వకాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ అధికారి ఎస్‌కెవి సత్యనారాయణ బుధవారం తెలిపారు. అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని నార్నె హనుమంతురావు పల్నాడు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయగా ఆ పిర్యాదును అనుసరించి బుధవారం బొప్పూడి గ్రామ పరిధిలోని క్వారీలలో జిల్లా మైనింగ్ అధికారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మైనింగ్ అధికారితో మాట్లాడుతూ ఈ తవ్వకాలవలన బొప్పూడి కొండపై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి ముప్పు వాటిల్లుతుందని పిర్యాదు చేశారు. గ్రామ పరిధిలో 3 క్వారీలు ఉన్నాయని అధికారి తెలిపారు. గ్రామ ప్రజల అభ్యంతరాల వలన క్వారీలను నిలిపివేయడం జరిగిందన్నారు. కాగా రెండు క్వారీలకు తిరిగి అనుమతులు తెచ్చుకున్నారని, 3వ క్వారీ అనుమతి రద్దుఅయిందని ఆయన వివరించారు. అక్రమ తవ్వకాలపై పూర్తి స్దాయిలో విచారణ చేస్తామని, ఎవరైనా అక్రమ తవ్వకాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని మైనింగ్ అధికారి సత్యనారాయణ తెలిపారు.



# టైలర్ల కుటుంబాలకు ఆర్ధిక సహకారం

**చిలకలూరిపేట, మార్చి1, ప్రభాతవార్త:** సమాజంలో టైలర్ల పాత్ర కీలకమైనదని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. ప్రపంచ టైలర్స్ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని ఎస్ఎంఎస్ కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో జాన్‌సైదా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టైలర్ల కుటుంబాలలో ప్రతిభకలిగిన విద్యార్థులు ఉంటే వారి ఉన్నత చదువులకు తమ ఫౌండేషన్ అండగా ఉండి ఆర్ధిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుచున్న 7గురు టైలర్లకు ఒక్కొక్కరికి రూ2వేల వంతున రూ14వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మాజీ ఎంపిపి కంజుల వీరారెడ్డి, వైసిపి నాయకులు చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, నాయుడు వాసు, షేక్ అబ్దుల్ రవూఫ్, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, బివి రెడ్డి, కె విజయభాస్కరరెడ్డి, షేక్ కరిముల్లా, జె ఆదిబాబు, ఎం శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సమద్‌ఖాన్ పుట్టినరోజు వేడుకలు

**చిలకలూరిపేట, మార్చి1, ప్రభాతవార్త:** పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్ పుట్టినరోజు వేడుకలను బుధవారం ప్రత్తిపాటి గెస్ట్‌హౌస్‌నందు పార్టీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేసి పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియచేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ సమద్‌ఖాన్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా భాద్యతలు స్వీకరించిన నాటినుండి పార్టీకి విస్తృతమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం అంకితభావంతో శ్రమించే సమద్‌ఖాన్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అభిలషించారు. అనంతరం పట్టణ మైనారిటి సెల్ అధ్యక్షుడు షేక్ అల్లాభక్షు, స్వాతి డిజిటల్ కార్యాలయం నుండి కూడా సమద్‌ఖాన్‌చే కేక్ కట్‌చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, షేక్ అల్లాభక్షు, మద్దిబోయిన శివ, అన్ని వార్డుల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు.



# ఒంగోలు సుబ్బారావు గుప్తాపై తప్పుడు గంజాయికేసు పెట్టటం దారుణం

### : నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం

**చిలకలూరిపేట, మార్చి1, ప్రభాతవార్త:** ఒంగోలు పట్టణ మాజీ వైసిపి నాయకులు సోమిశెట్టి సుబ్బారావు గుప్తాపై ప్రభుత్వం తప్పుడు గంజాయి కేసు పెట్టటాన్ని నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం బుధవారం ఖండించారు. ఆయనను పోలీసులు ఆదుపులోకి తీసుకోటాన్ని ప్రభుత్వ వేదింపులకు పరాకాష్ట అన్నారు. గతంలో ఒక సమావేశంలో ప్రభుత్వం తమ తప్పులు సరిచేసుకోవాలని తన అభిప్రాయం చెప్పినందుకు మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అనుచరులు దాడి చేశారని ఈ సందర్భంగా వివరించారు. మున్సిపల్ చైర్మన్ సుబ్బారావుపై తప్పుడు ఎస్‌సికేసు పెట్టారని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇది ఆర్యవైశ్య కులస్దులకు భయం కలిగించే చర్య అని సుబ్రహ్మణ్యం అన్నారు. సుబ్బారావు గుప్తాపై వేదింపులు ఆపాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించాలిసిన పరిస్దితి వస్తుందని ఆయన అన్నారు. వెంటనే ఆయనపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్‌చేశారు.



# బుక్కాపురం పొలాలలో సర్వేరాళ్లు వేయించిన తహసిల్దార్ ఎవి రమణ

**నాదెండ్ల, మార్చి1, ప్రభాతవార్త:** మండలంలోని చందవరం పంచాయితి పరిధిలోని బుక్కాపురం గ్రామ పొలాలలో బుధవారం మండల తహసిల్దార్ ఎవి రమణ రీసర్వే అనంతరం సర్వేరాళ్లను తన సిబ్బందిచే వేయించారు. అనంతరం గొరిజవోలు సచివాలయాన్ని తనిఖీ నిర్వహించారు. సచివాలయంలో రికార్డులన్నింటిని పరిశీలించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బందిని అదేశించారు. ఈ కార్యక్రమాలలో మండల సర్వేయర్లు, వీఆర్ఒలు, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణంలో మాదిగ సంగ్రామ పాదయాత్ర

**చిలకలూరిపేటటౌన్, మార్చి1, ప్రభాతవార్త:** ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణకు చట్టభద్రత కల్పించడంలో నిర్లక్ష్యంచేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై మాదిగజాతి యుద్దానికి సిద్దపడాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ అద్దంకి బాబుమాదిగా పిలుపునిచ్చారు. బుధవారం మాదిగల సంగ్రామ మహ పాదయాత్ర చిలకలూరిపేట నియోజకవర్గానికి చేరుకున్న సందర్భంగా స్దానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్ఆర్‌టి సెంటర్‌వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహనికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అద్దంకి బాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసంచేసిందన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో, కేంద్రంలో వర్గీకరణకు సహకరించని పార్టీలకు తగినరీతిలో బుద్ధి చెపుతామని అన్నారు. ఈ పాదయాత్ర 14వ తేదీవరకు జిల్లాలో అన్ని పట్టణాలలో నిర్వహించి 15వ తేదిన రాజధాని ముట్టడి కార్యక్రమంలో పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎఫ్ నాయకులు కె మల్లిక, కె క్రాంతి, పి కోటి, కె కిషోర్, కె చంటి, బి కిరణ్‌కుమార్, టి ఆనీల్, ఎం అనసూర్యమ్మ, జి పిచ్చియ్య పాల్గొన్నారు.



# 109 పరుగులకే టీమిండియా ఆలౌట్



## తొలిరోజు ముగిసిన మూడో టెస్ట్‌మ్యాచ్

ఇండోర్: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మూడో టెస్టు మ్యాచ్ ఇండోర్‌లో పోటాపోటీగా దిగిన ఆస్ట్రేలియా, భారత్ జట్లు మొదటిరోజు ఆటముగించాయి. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా పేలవమైన రీతిలో 33.2 ఓవర్లలోనే 109 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్ స్టార్ట్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ ఈరోజు ఆటముగిసేసమయానికి 156/4తో నిలిచింది. క్రీజులో పీటర్ హ్యాండ్స్‌కబ్ ఏడు పరుగులుచేసాడు. కామెరూన్‌గ్రీన్ పది బంతుల్లో ఆరు పరుగులుచేస్తే ఆస్ట్రేఇయా ప్రస్తుతం 47 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత్ జట్టు 109 పరుగులకే ఆలౌట్ అయిన పిచ్‌పై ఆస్ట్రేలియా జట్టు నిలకడగా ఆడింది.జట్టు ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 147 బంతుల్లో 60 పరుగులుచేసాడు. నాలుగు బౌండరీలు కూడా సాధించాడు. ట్రావిస్ హెడ్ ఆరుబంతుల్లో తొమ్మిదిపరుగులుచేస్తే మార్కస్ లబుషేన్ 91 బంతుల్లో 31 పరుగులుచేసాడు. కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 38 బంతుల్లో నాలుగు ఫోర్లతోకలిసి 26 పరుగులుచేసాడు. తక్కువ స్కోరుకే ఔట్ అయ్యాడు. కానీ క్రీజులో నిలిచారు. నలుగురినీ రవీంద్ర జడేజా ఔట్‌చేసాడు. సెటిలైన్ బ్యాటర్ ఎవ్వరూ క్రీజులో లేకపోవడంమాత్రమే టీమిండియాకు కలిసొచ్చింది. అశ్విన్ 16 ఓవర్లువేసినా కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతకుముందు భారత బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కి క్యూకట్టారు. తొలి సెషన్ ఆరంభంనుంచే రోహిత్‌శర్మ 12, శుభమన్‌గిల్ 21, పుజారా ఒకటి, విరాట్‌కోహ్లీ 22, రవీంద్రజడేజా నాలుగు,శ్రేయస్ అయ్యర్ నిల్, కెఎస్‌భరత్ 17, అశ్విన్ మూడు పరుగులు, ఉమేష్‌యాదవ్ 17 పరుగులుచేసారు. ఆస్ట్రేలియా స్పిన్నర్లముందు నిలవలేకపోయారు. చివరిలో సిరాజ్‌రనౌట్ అయ్యాడు. అక్షర్‌పటేల్ 12పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆసీస్ బౌలర్లలన కునెమన్ ఐదు వికెట్లుతీస్తే లయన్‌మూడు, మర్ఫీ ఒకటి వికెట్లు తీసారు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ రవిచంద్రన్ అశ్విన్

ఇండోర్: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మళ్లీ నంబర్‌వన్ స్థానంలోనిలిచాడు. ఐసిసి విడుదలచేసిన టెస్టు ర్యాంకింగ్ సజాబితాలో ఇంగ్లండ్ సీనియర్ పేసర్ జేమ్స్ ఆండర్సన్‌ను వెనక్కి నెట్టిన అశ్విన్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానం సాధించాడు. ఆసీస్‌తో ఢిల్లీ వేదికగా ఇటీవల జరిగిన రెండో టెస్టులో ఆరువికెట్లు తీయడంద్వారా అశ్విన్ టాప్‌లోకి వచ్చేసాడు. మరోవైపు న్యూజిలాండ్‌చేతిలో అనూహ్యంగా ఇంగ్లండ్ టీమ్ ఓడిపోగా జేమ్స్ ఆండర్సన్ రోజుల వ్యవధిలోనే తన అగ్రస్థానాన్ని చేజార్చుకున్నాడు. 2015లో నంబర్‌వన్ బౌలర్‌గా నిలిచిన అశ్విన్ ఆ తర్వాతకూడా కొన్ని సందర్భాల్లో టాప్‌లో నిలిచాడు. బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఆసీస్ ప్లేయర్ మార్కస్ లబుషేన్ 912 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు.

భారత క్రికెటర్లలో రిషబ్‌పంత్ 781 పాయింట్లు, రోహిత్‌శర్మ 7877 పాయింట్లతో వరుసగా 8,9స్థానాల్లో ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అశ్విన్ 864 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలో ఉంటే జస్‌ప్రీత్‌బుమ్రా 795పాయింట్లతోనాలుగోస్థానం రవీంద్రజడేజా 763 పాయింట్లతో ఎనిమిదోస్థానంలో ఉన్నారు.

ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 460 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. ఇక అశ్విన్ 376 పాయింట్లతో రెండోస్థానం దక్కించుకోగా మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ 283 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా మూడు కేటగిరీల్లో టాప్‌పదిలోనిలిచిన భారత క్రికెటర్లు వీరే. ఇండోర్‌వేదికగా మూడో టెస్టు జరుగుతోంది. మార్చి 9నుంచి అహ్మదాబాద్ వేదికగా నాలుగో టెస్టుమ్యాచ్‌జరగనుంది. ఈరెండు టెస్టుల్లో సత్తా చాటితే అశ్విన్; జడేజా ఆయా కేటగిరీల్లో టాప్‌లో కొన్నిరోజులుపాటు కొనసాగే అవకాశం ఉంది.





## ఇండోర్‌పిచ్‌పై కోహ్లీ స్టెప్పులు

ఇండోర్: భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మైదానంలో ఎంత సీరియస్‌గా ఉంటాడో అంతే సరదాగా అప్పుడప్పుడూ కనిపిస్తాడు. కెప్టెన్‌గా ఉన్న సమయంలో ఎక్కువ ఎమోషన్ అవుతూ కనిపించిన కోహ్లీఇపుడు రిలాక్స్‌గా గ్రౌండ్‌లో కనిపిస్తున్నాడు. ప్రేక్షకుల్ని బ్యాట్‌తోనే కాకుండా తన డ్యాన్స్‌తోను అలరిస్తున్నాడు. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులో షారూఖ్‌ఖాన్ నటించిన పఠాన్ మూవీలోని సాంగ్‌కి డ్యాన్స్‌చేసిన కోహ్లీ ఇండోర్వ్వేదికగా మూడో టెస్టులోను స్టెప్పులు వేస్తూ కనిపించాడు.టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకే ఆలౌట్ అయింది. అదికూడా కేవలం 33.2 ఓవర్లలోనే టీమిండియా కుప్పకూలింది. 52 బంతులాడిని కోహ్లీ రెండుఫోర్లతో 22పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆడిన ఆసీస్‌జట్టు 12పరుగులవద్దే ట్రావిస్ హెడ్ వికెట్‌నష్టపోయింది. తర్వాత 108వరకూ రెండో వికెట్ ఇవ్వలేదు. దాదాపు 32 ఓవర్లు వికెట్‌పడకపోవడంతో కెప్టెన్ రోహిత్ బౌలర్లను పదేపదే మారుస్తూ ఫీల్డింగ్‌లోనూ మార్పులుచేసాడు. కానీ ఫలితం రాకపోవడంతో అసహనంతో ఉన్నాడు. అదేసమయంలో స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న కోహ్లీ సరదాగా డ్యాన్స్‌చేస్తూ కనిపించాడు. అదికూడా పాటపాడుకుంటూ స్టెప్‌లు వేసాడు.



## మహిళాప్రీమియర్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్

ముంబయి: మహిళా ప్రీమియర్‌లీగ్‌ప్రారంభం సీజన్ నేపథ్యంలోముంబయి ఇండియన్స్ తమ కెప్టెన్‌పేరును ప్రకటించింది. టీమిండియా సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు తెలిపింది. హర్మన్‌ప్రీత్ భారత మహిళాక్రికెట్‌జట్టులో కీలక సభ్యురాలిగా ఉండి మిథాలీరాజ్ తర్వాత కెప్టెన్సీ పగ్గాలు అందుకుంది. ఇటీవల ముగిసిన ఐసిసి మహిళా టి20 టోర్నీలో జట్టును సెమీస్‌వరకూ చేర్చింది. అదేవిధంగా అంతర్జాతీయ క్రికెట్‌లో 150 టి20లు ఆడిన తొలి మహిళాక్రికెటర్ కౌర్‌కావడం గమనార్హం. 20ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన హర్మన్‌ప్రీత్ సుమారు దశాబ్దకాలంగా అన్ని ఫార్మాట్లలోనూ జట్టుకు వెన్నెముకగా నిలిచింది. ఆమె అందించినసేవలకు గాను అర్జున అవార్డు లభించింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీలో అడుగుపెట్టిన హర్మన్ ప్రపంచ మహిళా లీగ్‌లో కెప్టెన్‌గా కొత్త ఇన్నింగ్స్‌లోకి వచ్చింది. ముంబయి ఇండియన్స్ వమిళా జట్టు హెడ్‌కోచ్‌గా ఉన్న చార్లెట్ ఎడ్వర్డ్‌తోపలు మ్యాచ్‌ల్లో తలపడిన హర్మన్ మెంటార్ ఝులన్‌గోస్వామి ఉన్న జట్టుకు సారథ్యం వహించడం విశేషం. ఇక ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జైత్రయాత్రగురించి ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. రోహిత్‌కెప్టెన్సీలో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ మహిలా కోచ్‌గా చార్లెట్ ఎడ్వర్డ్ అయితే బౌలింగ్‌కోచ్ మెంటార్‌గా ఝులన్‌గోస్వామి, బ్యాటింగ్‌కోచ్ దేవికా పల్షికార్, ఫీల్డింగ్‌కోచ్ లిడియా గ్రీన్‌వేలు ఉన్నారు. ముంబయి ఇండియన్స్ జట్టులో హర్మన్‌ప్రీత్‌తోపాటు నాట్ సీవర్‌బ్రంట్, అమేలియా కెర్,పూజావస్త్రాకర్, యాస్తికా భాటియా, హీథర్‌గ్రామం, ఇసాబెల్లె వాంగ్, ఆమంజోత్‌కౌర్ ధారా గుజ్జర్ సైకా ఇషాక్ హేలీ మాథ్యూస్, క్లోట్రయాన్, హుమైరా కాజీ, ప్రియాంక బాలా, సోనమ్ యాదవ్, నీలం బిస్త్, జింటిమణి కలితలున్నారు.

## మూడో టెస్టులో రాహుల్ ఔట్!

ఇండోర్: అందరూ ఊహించినట్లే జరిగింది. ఫామ్ లేమితో ఇబ్బందులు పడుతున్న టీమిండియా వైస్‌కెప్టెన్ రాహుల్‌ను మూడో టెస్ట్‌కు తప్పించారు. ఆతని స్థానంలో ఓపెనర్‌గా శుభ్‌మన్‌గిల్‌కు చోటిచ్చారు. దీనితోనెట్టింట మీమ్స్ సందడిపోరిగింది. హమ్మయ్య వెంకటేశ్‌ప్రసాద్ ఇక హ్యాపీ అంటూ నెటిజన్లు వ్యాఖ్యలుపోస్టుచేస్తున్నారు. ఆస్ట్రేలియాతో తొలి రెండు టెస్టులు ఆడిన రాహుల్ మూడు ఇన్నింగ్స్‌లో కేవలం 27,17,ఒక్కటి చొప్పున పరుగులుచేసాడు. దీనితో తుదిజట్టునుంచి తప్పించాలన్న డిమాండ్లు బలవంగా వచ్చాయి. ముఖ్యంగా మాజీ పేసర్ వెంకటేశ్ జట్టు యాజమాన్యంపై తీవ్రస్థాయిలోనే విమర్శలు చేసాడు. ఎందరో ఆటగాళ్లు జట్టులోస్తానంకోసం ఎదురుచూస్తుంటే కెఎల్‌రాహుల్‌కు పదేపదే అవకాశాలు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. గణాంకాలను సైతం బయటపెట్టారు. ఆకాశ్‌చోప్రా వంటి మాజీ ఆటగాళ్లు మాత్రం రాహుల్‌కు అండగానిలిచారు. కెఎల్‌రాహుల్‌ఋ తప్పించారని తెలియగానే నెట్టింట మీమ్స్ వెల్లువెత్తాయి.




# వాణిజ్యం

## యాక్సిస్ బ్యాంకులో సిటీ బ్యాంకు విలీనం

ముంబై, మార్చి 1: భారత్‌లో ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజం సిటీ గ్రూప్ సేవలకు గుడ్‌బై చెప్పింది. తన బ్యాంకును యాక్సిస్ బ్యాంకులో విలీనం చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో 120 యేళ్లుగా బ్యాంకింగ్ సేవలందిస్తున్న సిటీ బ్యాంకు ఇక పాత జ్ఞాపకంగా మిగిలిపోనుంది. తాజాగా నెలకొన్న ప్రపంచ పరిస్థితులతో పాటు ఇతర కారణాల వల్ల బ్యాంకు సేవల్ని నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో సిటీ బ్యాంకు అకౌంట్ల కార్యకలాపాలు యాక్సిస్‌బ్యాంకులో కొనసాగనున్నాయి. భారత్‌లో నమ్మకం నుంచే మొదలయ్యే బ్యాంకింగ్ బిజినెస్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అనేక దేశ, విదేశీ బ్యాంకులు పోటీపడ్డాయి. వాటిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం సిటీగ్రూప్‌కు చెందిన సిటీబ్యాంకు ఒకటి.సిటీబ్యాంకు సేవల్నిఅందించేందుకు 1902లో కోల్‌కతాలోని కనక్ బిల్డింగ్ ఆఫీస్‌లో తన మొదటి బ్యాంకును ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి నిర్విరామంగా కార్యకలాపాలు కొనసాగిస్తూనేఉంది. అలా 120యేళ్లుగా సేవలందిస్తున్న సిటీ బ్యాంకు గత యేడాది భారత్‌లోని బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ సేవల నుంచి వైదొలగినట్లు అధికారిక ప్రకటన చేసింది. సిటీబ్యాంకును యాక్సిస్‌బ్యాంకుకు అమ్ముతున్నట్లు తెలిపింది. బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులు, అవసరమైన భారీ పెట్టుబడుల విషయంలో విలీనానికి సిద్ధపడినట్లు సమాచారం. తాజాగా యాక్సిస్‌బ్యాంకులో కుదిరిన ఒప్పందంలో భాగంగా భారత్‌లో తన కార్యకలాపాలను సిటీ బ్యాంకు పూర్తిగా ఆపేసింది. ఒక నివేదిక ప్రకారం రూ.11,603 కోట్లకు యాక్సిస్ బ్యాంకు కొనుగోలు చేసింది. మార్చి 1 నుంచి ఇండియాలో బ్యాంకు సేవల నుంచి తప్పు కుంది. సిటీబ్యాంకు అకౌంట్ నంబర్లు, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు నంబర్లు, చెక్ బుక్‌లు, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్‌లలో ఎలాంటి మార్పూ ఉండదు. ఎప్పటిలాగే కొనసాగుతాయి. సిటీ బ్యాంకు మొబైల్ యాప్, సిటీ బ్యాంకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు ఎప్పటిలాగే పనిచేస్తాయి. క్రెడిట్, డెబిట్ కార్డు రివార్డు పాయింట్లు కూడా ఎప్పటిలానే ఉంటాయి. సిటీ ఇండియా ద్వారా ఎవరైనా ఇన్సూరెన్స్‌పాలసీ తీసుకుని ఉంటే ఆ సేవలను ఇకపై యాక్సిస్ అందిస్తుంది. సిటీ బ్యాంకు వినియోగదారులు ఇకపై యాక్సిస్ బ్యాంకు ఎటిఎంలను వినియోగించుకోవచ్చు. సిటీబ్యాంకు ఏటిఎంల్లో ఉన్న ఉచితలావాదేవీ పరిమితులు యాక్సిస్ బ్యాంకు ఎటిఎంల్లోనూ కొనసాగుతాయి. సిటీ బ్యాంకు ఎన్నారై డిపాజిట్లపై పాత వడ్డీ రేట్లే వర్తిసాయి. కొత్త డిపాజిట్లకు మాత్రం యాక్సిస్ బ్యాంకు వడ్డీ రేట్లు వర్తిస్తాయి.

## అదానీ షేర్ల ర్యాలీ

ముంబై, మార్చి 1: షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అతలాకుతలమైన అదానీ గ్రూపునకు భారీ ఊరట లభించింది. బుధవారం నాటి మార్కెట్‌లో అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్ షేర్లు భారీగా పెరిగాయి. దీంతో అదానీ గ్రూప్ టర్నోవర్ ఏకంగా రూ.39వేల కోట్లు మేర పెరిగింది. అదానీకి చెందిన రెండో విలువైన స్టాక్ అదానీ పోర్ట్స్ అండ్ సెజ్. ఇప్పటి వరకు మార్కెట్ కేపిటలైజేషన్‌లో రూ.4,277 కోట్లు జోడించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు 10శాతం పెరిగి రూ.1,500 స్థాయికి చేరుకున్నాయి. వీటితోపాటు అదానీ గ్రీన్ ఎనర్జీ బుధవారం నాటి ట్రేడ్‌లో అదానీ గ్రూప్ మార్కెట్



విలువను రూ.39వేల కోట్ల నుంచి రూ.7.50 లక్షల కోట్ల మార్కుకు పెంచిన స్టాక్‌లలో ఉన్నాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్ సమయానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరులన 10శాతం పెరిగింది. గత రెండు రోజుల్లో ఈ షేరు 29 శాతం పెరిగింది. అదానీ పోర్ట్స్ రూ.4,277 కోట్లు, అదానీ గ్రీన్ ఎనర్జీ రూ.3,841 కోట్లు, అదానీ పవర్, అదానీ విల్మార్, అంబుజా సిమెంట్స్ రూ.2-3 వేల కోట్లను గ్రూప్ మార్కెట్ విలువకు జోడించడం విశేషం. కాగా కంపెనీ అనుబంధ సంస్థ ముంద్రా అల్యూమినియం, ఒడిశాలోని కుట్రుమాలి బాక్సైట్ బ్లాక్ తవ్వకాలకు ప్రాధాన్య బిడ్డర్‌గా నిలిచింది. ఒడిషాలోని కలహండి, రాయగడ జిల్లాల్లో ఉన్న ఈ బ్లాక్‌లో మొత్తం 128 మిలియన్ టన్నుల భౌగోళిక వనరులు ఉన్నాయి. దీనికి సంబంధించిన ఒడిశా ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్ పొందింది. మరోవైపు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచేందుకు అదానీ గ్రూప్ సింగపూర్, హాంకాంగ్‌లలో ఫిక్స్‌డ్ ఇన్‌కం రోడ్‌షోను నిర్వహిస్తోంది. దీనికి తోడు అదానీ గ్రీన్ ఎనర్జీకి సంబంధించి 800 మిలియన్ల డాలర్ల రుణ సదుపాయాన్ని పొందనుందన్న నివేదికలు పాజిటివ్‌గా మారాయి.

## మళ్లీ పసిడి పరుగులు

ముంబై, మార్చి 1: అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న కారణంగా మళ్లీ యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెరుగుతాయని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో గత రెండు వారాల్లో ఏకంగా 1400 రూపాయల మేర బంగారం ధర తగ్గింది. అయితే బుధవారం అంతర్జాతీయంగానూ, దేశీయంగానూ బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1825 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, దేశీయ మార్కెట్లో బంగారం విషయానికి వస్తే బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.100, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.100 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా నమోదైంది. అదేవిధంగా దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,600లుగా ఉండ గా, 24 క్యారెట్లు రూ.56,270గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విజయవాడలో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. బెంగళూరులో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,500లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాము లకు రూ.56,170గా ఉంది.



ఇక వెండి ధరలు కూడా కాస్త పెరిగాయి. బుధవారం వెండి ధర కిలోకి రూ.200 మేర పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.69,200లుగా ఉండగా, ఢిల్లీలో మాత్రం వెండి ధరల్లో ఎలాంటి మార్పు లేదు.


## ట్విట్టర్‌కు పోటీగా బ్లూ స్కై

వాషింగ్టన్, మార్చి 1: ట్విట్టర్ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే దానికి పోటీగా మరో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'బ్లూ స్కై'ని తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బ్లూ స్కై యాప్‌ను ఇప్పటికే ఆపిల్ ఐఓఎస్‌పై పరీక్షిస్తున్నారు. ఆపిల్ యాప్ స్టోర్‌లో బ్లూ స్కైని గుర్తించొచ్చు. గతేడాది ట్విట్టర్‌లో తన వాటాలను టెస్లా అధినేత ఎలాన్‌మస్క్‌కు విక్రయించేసిన జాక్ డోర్సే అప్పటి నుంచి బ్లూ స్కై అభివృద్ధిపై దృష్టిపెట్టారు. ట్విట్టర్ మాదిరే దీనికీ బ్లూ రంగు అద్దారు జాక్ డోర్సేజ. ఇది కూడా మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ కావడం గమనించాలి. యాప్ స్టోర్‌లో ఉన్నప్పటికీ, ఇన్విటేషన్ ఉన్నవారే దీన్ని ఇన్‌స్టాల్ చేసుకుని వాడుకోవడానికి వీలుంటుంది. బీటా టెస్ట్ తర్వాత బ్లూ స్కై త్వరలోనే అందరికీ అందుబాటులోకి రానుంది. డీసెంట్రలైజ్డ్ సోషల్ మీడియా ప్రోటోకాల్‌గా దీన్ని డిజైన్ చేశారు. ఫిబ్రవరి 17న యాప్ స్టోర్‌లోకి వచ్చిన బ్లూ స్కై యాప్‌ను 2వేల మంది ఇన్ స్టాల్ చేసుకుని పరీక్షిస్తున్నట్లు తెలిసింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


ముంబై, మార్చి 1: ఎనిమిది రోజుల వరుస నష్టాల నుంచి స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. టిసిఎస్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ వంటి దిగ్గజ షేర్ల సూచీల లాభాలకు దోహదం చేశాయి. బ్యాంకింగ్, మెటల్ రంగాల షేర్లలో వచ్చిన కొనుగోళ్ల మద్దతు కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 448.96 పాయింట్లు లాభపడి 59,411.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 146.95 పాయింట్లు పెరిగి 17,450.90 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాత్రమే నష్టపోయాయి. ఎస్‌బిఐ, యాక్సిస్‌బ్యాంకు, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టాటా స్టీల్, టాటా మోటార్స్, భారతీ ఎయిర్ టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, విప్రో వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. తమ కంపెనీలో ఏడు రోజుల పాటు కొనసాగిన ఆదాయపన్ను విభాగ సోదాల్లో అధికారులు ఎలాంటి అవకతవకల్ని గుర్తించలేకపోయారని ప్యాకేజింగ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ యుఫ్లెక్స్ ప్రకటించింది. దీంతో సంస్థషేర్లు బుధవారం 7.96శాతం పెరిగి రూ.408.80 వద్ద నిలిచింది. సిటీ బ్యాంకుతో కుదిరిన డీల్ ముగిసిన నేపథ్యంలో యాక్సిస్ బ్యాంకు షేరు 2.40శాతం పెరిగి రూ.864.40 వద్ద నిలిచింది.




## ఆర్‌బిఐ వడ్డీరేట్లు మరింత పెంపు

### ఇండియా రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ, మార్చి 1: ఇప్పటికే ఆర్‌బిఐ రెపోరేటును విపరీతంగా పెంచింది. దీంతో మార్కెట్లో లిక్విడిటీ తగ్గింది. అయితే ఇక రేట్ల తగ్గింపు చివరి అంకానికి చేరుకుంటుందని అందరూ అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ఆశలను అడియాశలు చేసే వార్త మార్కెట్లో చక్కర్లు కొడుతోంది. ఈ యేడాది ఫిబ్రవరిలో రికార్డు స్థాయికి వేడి చేరుకుంది. ఎండాకాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు, వేడి గాలులు భారీగా పెరగడం కారణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరిన్ని రేట్లపెంపుకు వెళ్ల వచ్చని తెలుస్తోంది. ఈ విషయంపై దేశీయ రేటింగ్ ఏజెన్సీ హెచ్చరికలు జారీచేసింది. గడచిన 122 సంవత్సరాల్లో ఈ వేసవి అత్యంత వేడిగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతలు గోధుమ ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. గోధుమ ధరల పెరుగుదల డిసెంబర్, జనవరిలలో రిటైల్ ద్రవ్యోల్బణంలో పదవ వంతుకుపైగా కారణంగా నిలిచింది. ద్రవ్యోల్బణం లెక్కించే బాస్కెట్లో ఈ ధరల భారం పెరగడం కారణంగా రెపో రేటును ఆర్‌బిఐ పెంచవచ్చని రేటింగ్ సంస్థ హెచ్చరించింది. 2023లో తొలి ఎంపిసి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు రేట్ల దూకుడు తగ్గించి కేవలం 0.25 శాతం రెపో రేటును పెంచింది. దీంతో రెపో రేటు 6.50 శాతానికి చేరుకుంది. ఇప్పుడు రేటింగ్ సంస్థ అందించిన వివరాలను చూస్తుంటే రానున్న సమావేశంలో పెంపు కొనసాగవచ్చని ఇండియా రేటింగ్ సంస్థ తెలిపింది. గోధుమలు, కూరగాయలు, పాల ధరలు పెరగడం ద్రవ్యోల్బణం పెరుగుదలకు దోహదపడనున్నట్లు అంచనా వేసింది.



## నాలుగు నెలల కనిష్టానికి ఉత్పత్తి రంగం

న్యూఢిల్లీ, మార్చి 1: భారత తయారీ రంగ కార్యకలాపాలు ఈ యేడాది ఫిబ్రవరిలో నాలుగు నెలల కనిష్టానికి పడిపోయాయి. ముఖ్యంగా పెరుగుతున్న రుణ వ్యయం, తయారీలో ఇన్‌పుట్ ఖర్చులు మరింత పెరగడం, విదేశాల నుంచి కొత్త ఆర్డర్‌లు ఓ మోస్తరుగా మాత్రమే పెరగడంతో గత నెలలో ఐహెచ్‌ఎస్ మార్కెట్ ఇండియా మ్యాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) స్వల్పంగా 55.3 పాయింట్లుగా నమోదైంది. అంతకుముందు జనవరిలో పిఎంఐ సూచీ 55.4 పాయింట్లుగా నమోదైంది. ఇది వరుసగా 20వ నెలలో 50 మార్కు కంటే ఎక్కువగా నమోదైంది. సాధారణంగా పిఎంఐ సూచీ 50 పాయింట్ల కంటే ఎగువన ఉంటే వృద్ధిగానూ, దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారు. అయితే అధిక ద్రవ్యోల్బణం, దేశీయ డిమాండ్ మద్దతుతో తయారీ రంగం ఇంకా పటిష్టంగానే ఉంది. అంతకుముందు రోజు మంగళవారం భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో జిడిపి వృద్ధి రేటు 4.4 శాతానికి పరిమితమైంది. సమీక్షించిన కాలానికి తయారీ రంగం ఎగుమతుల్లో బలహీనత కారణంగా 1.1 శాతం క్షీణించింది. కంపెనీలు డిమాండ్ పెరుగుదలపై సానుకూలంగా ఉన్నాయి. ముఖ్యంగా విదేశీ కొత్త ఆర్డర్లు పాక్షికంగా మాత్రమే పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ మార్కెట్ కొత్త వ్యాపార వృద్ధి కీలకం కానుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియన డి లిమా పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14